వారం - ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తిరుపతి fb.com/vaartha

PUBLISHED FROM TIRUPATHI, NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 69, పేజీలు : 10+4 వెల : 6.50


రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

సిఆర్‌పిఎఫ్ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో జరపాలి: స్టాలిన్

5లో



2లో

ఆదివారం కర్ణాటకలోని బాండిపూర్, ముదుమలై టైగర్‌రిజర్వులోని ఎలిఫెంట్ క్యాంపును సందర్శించిన ప్రధాని మోడీ. తాజాగా ఆస్కార్ పురస్కారం పొందిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రంలో నటించిన బొమ్మన్, బెల్లి దంపతులు ఈ సందర్భంగా ప్రధాని మోడీని కలుసుకున్న దృశ్యం

## టైగర్ రిజర్వులో ప్రధాని

### ఎలిఫెంట్ క్యాంపులో ప్రధానిని కలసిన 'విస్పరర్స్' విజేతలు

# సంక్షేమం, అభివృద్ధి కీలకం

### • కేలండర్ మేరకు పథకాల అమలు • క్షేత్రస్థాయినుంచి పకడ్బందీగా నిర్వహణ • వివిధ పథకాల కింద లక్షల కోట్లు పంపిణీ: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి తమ ప్రభుత్వానికి కీలకమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ముందుగానే సంక్షేమ క్యాలెండరు ప్రకటించిన నెలల్లోనే వేల్ఫేర్ స్కీములు అమలు చేస్తామన్నారు. గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు వీలు అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు మరింత మెరుగ్గాసహాకరించాలని కోరారు..రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహాకారం మరువలేనిదన్నారు.మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డిబిటి,నాన్ డిబిటి) రూ.2,96,148.09 కోట్లు అన్నారు. నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఈ నెలలో జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఇబిసి నేస్తం,మేనెలలో వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడుత), వైఎస్సాఆర్ కల్యాణమస్తు, షాదీతోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా, జూన్‌లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజనదారులకు లబ్ధి అందజేస్తారు. జూలైలో జగనన్న విదేశీ విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్ఎంఇ ప్రోత్సహకాలు, జగనన్న తోడు (మొదటి ≫2

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

### అవకతవకలపై విచారణ జరపండి

### పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రంతో చర్చిస్తా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణంలో పొరపాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు.గత రెండురోజులుగా సోము వీర్రాజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు.భారతీయ జనతాపార్టీ కీలక నేతలను కలుసుకుని రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపైన.జగన్ ప్రభుత్వ విధానాలపైన వివరిస్తున్నారు.నిన్న ఆయన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంట్లో ఆయనను కలుసుకున్నారు.పార్టీలో కొత్తగా చేరిన మాజీ సిఎం నల్లారి కిరణ కుమార్‌రెడ్డితో మంతనాలు జరిపారు. ఆదివారం ఆయన కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్‌ను కలుసుకున్నారు.రాష్ట్రంలో సిఎం జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.రాష్ట్రం కేంద్రం పథకాలను తన పథకాలుగా స్టిక్కర్‌లు వేసి మరి ప్రచారం చేసుకుంటుందన్నారు.

అర్బన్ ప్రాంతాల్లో గృహానిర్మాణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు.ఇళ్ల నిర్మాణ చాలా నత్తనడకన సాగుతుందన్నారు.పట్టణ ప్రాంతాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 32లక్షల ఇళ్లు కేటాయిస్తే, కేవలం 32వేల ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారన్నారు. మిగిలిన ఇళ్లు ఎందుకు కట్టడం లేదు. సంబంధిత నిధులు ఏమైయ్యాయి అనే విషయంలో ఎపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణంలో తప్పులు జరుగుతున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణ పథకాన్ని పిఎం ఆవాస్ యోజన పథకంగా ప్రచారం చేయడం లేద న్నారు. కేంద్రం వెంటనే ఈ ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయితీలకు నేరుగా వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం మరో ఖాతాకు మళ్లీస్తుందన్నారు.దీంతో పంచాయతీలకు తగిన నిధులు లేక అభివృద్ధి పనులు ≫2

# రాజ్యాధికారం లక్ష్యంగా బిసిల ఉద్యమం

### బిసి ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని

**చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఐక్యమై ఉద్యమించాలని జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని, జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగంలు పిలుపునిచ్చారు. చిత్తూరు అంబేద్కర్‌భవన్‌లో ఆదివారం బీసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సంచాల కులాల సంఘ అధ్యక్షుడు పూసల రవి అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటికీ కొన్ని కులాలు మాత్రమే తెలుగు రాష్ట్రాలను పాలిస్తున్నాయన్నారు. ఈ కులాలు మిగిలిన కులాలను రాజకీయంగా వాడుకొని వదలివేస్తున్నారన్నారు. 'బీసీ కులాలు రాజకీయ బానిసలు కాము... ఈ రాష్ట్రాన్ని పాలిస్తాం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ఈ నెల 11వ తేదీన విజయవాడలో ప్రారంభిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో అన్ని సీట్లకు పోటీ చేయడానికి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయన్నారు.


జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం మాట్లాడుతూ బీసీల హక్కులు, అధికారం సాధించడానికి బీసీలందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా బీసీలందరు ఐక్యమై రాజ్యాధికార సాధన దిశగా ఉద్యమించాలన్నారు. దేశ వ్యాప్తంగా బీసీ జనాభా లెక్కలను తీయాలని కేంద్ర ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. అలాగే బీసీ జనాభా ప్రకారం శాసనసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఒకొక్క బీసీ కార్పొరేషన్‌కు 2000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ప్రాతినిధ్యం లేని ≫2

# 14 నుంచి 'వలంటీర్లకు వందనం'

### గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లుకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం

### రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నగదు, పురస్కారం, ప్రశంసాపత్రం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్లనుసత్కరించి, నగదు పురస్కారాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి ఏటా మాదిరిగా వలంటీర్లుకు వందనం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతరంశాల్లో అవినీతి తావులేకుండా పారదర్శకంగా పనిచేసిన వాలంటీర్లుకు ప్రభుత్వం సత్కరిస్తుంది.వారికి రూ.10వేల నుంచి 30వేల వరకు నగదు పురస్కారంతో పాటుగా సేవామిత్ర,సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ఇస్తుంది.ఈ అవార్డు వాలంటీరు పనితీరును అనుసరించి కేటగిరి వారిగా అందజేస్తారు.ఉత్తమ పనితీరు కన్పర్చిన గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులకు క్షేత్ర (సచివాలయ)స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ప్రభుత్వం అందిస్తోంది.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించనున్నది, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వాలంటీర్లు వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 2.33లక్షల మందిని ఎంపిక చేసింది. వీరిలో 875 మందికి సేవావజ్ర, రూ.30వేల చొప్పున నగదు పురస్కారం అందిస్తారు.వారికి మెడల్‌తో పాటు బ్యాడ్జి, శాలువా,ప్రశంసాపత్రం అందజేసారు.నియోజకవర్గానికి అయిదుగురు చొప్పున వీరిని ఎంపిక చేస్తారు. 4,220 మందిని సేవారత్నకు ఎంపిక చేసారు.వీరికి 20వేలు నగదు పురస్కారం అందజేస్తారు.దాంతో పాటుగా మెడల్, బ్యాడ్జి, శాలువా, ప్రశంసా పత్రాన్నిఅందజేస్తారు.ఈ అవార్డుకు మండలం/మున్సిపాలిటీ పరిధిలో 10 చొప్పున వాలంటీర్లును ఎంపిక చేస్తారు. మరో 2,28,624 మందికి సేవామిత్ర అవార్డులు ఇస్తారు.వీరికి ఒక్కొక్కరికి రూ.10వేలు నగదును అందజేస్తారు.ప్రశంసా పత్రాన్ని ఇస్తారు.వాస్తవానికి ఈ ఏడాది ఉగాదికే ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా ఈ నెలలో నిర్వహిస్తుంది.వలంటీర్లు వందనం కార్యక్రమం ఈ నెల14 నుంచి మే నెల14 వరకు సాగుతుంది.ఈ నెలరోజుల్లో ఎక్కడిక్కడ సచివాలయాల ఆధారంగా వలంటీర్లుకు ఎంఎల్‌ఎలు అవార్డులను అందజేస్తారు.



## పెరుగుతున్న కరోనా కేసులు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్‌బీబీ1.16 (అర్క్టురస్) కోవిడ్ కేసులు నమోదవుతున్నట్లు వైద్య, ఆరోగ్య సంస్థ జారీచేసిన జాబితాలో ఈ వేరియంట్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. వైద్య ఆరోగ్య శాఖ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఈ నెల 6వ తేది ఉదయం నుంచి 7వ తేది ఉదయం వరకు 44 కేసులను, 7వ తేది ఉదయం నుంచి 8వ తేది ఉదయం వరకు 14 కొత్తగా కరోనా కేసులను గుర్తించారు.ఈ లెక్కలను అనుసరించి అంతకు ముందు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 144 యాక్టివ్ కేసులున్నాయి.10మంది వరకు బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ≫2

## 'ముఖ గుర్తింపు'తో దళారులకు చెక్

### వసతి కల్పనలో పెరిగిన టిటిడి ఆదాయం

### మరింత పారదర్శకతతో ఆక్యుపెన్సీ శాతం రెట్టింపు



పద్మనాభమ్ / తిరుమల

"ఏడుకొండలవాడ వేంకటేశ్వర...వడ్డీకాసుల వాడా గోవిందా..గోవింద"అంటూ తిరుమలకు చేరుకొంటున్న సామాన్యభక్తులకు మరింతమందికి సులభంగా వసతి కల్పించేందుకు వీలుగా టిటిడి నూతనంగా ప్రవేశపెట్టిన "ముఖ గుర్తింపు సాంకేతికతతో (ఫేస్‌రికగ్నేషన్ సిస్టమ్)"టిటిడి ఆదాయం పెరిగింది.మార్చి 1వతేదీ నుండి ప్రయోగాత్మకంగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో అవకతవకలు, మధ్యవర్తులు, దళారులను కట్టడిచేసి సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉంచే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ చక్కగా ఉపయోగపడుతోంది.వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్,భాస్కర్ పర్యవేక్షణతో మెరుగైన ఫలితాలు అందుతున్నాయి. తిరుమలకొండకు చేరుకున్న భక్తులు గదులు పొందే సమయంలో వారి ఫోటోను పొందుపరచుకుని, తిరిగి గదిని ఖాళీ చేసే సమయంలో ఆ ఫోటోను ≫2


నగల చరిత్రలో, దేశంలోనే తొలిసారి
గృహ నక్షత్ర డైమండ్ జ్యువెల్లర్స్ & జ్యోతిష్యం తరపున

రాశి రత్నాలు మరియు బంగారు తాపడం చేయబడిన అడ్జస్టబుల్ నవరత్న ఉంగరంపై కేవలం 3 రోజుల కోసం 90% మినహాయింపు ఆఫరు



పంచధాతువుల బంగారు తాపడపు ఉంగరంలో సహజ రత్నములైన పగడము ముత్యము పచ్చ పుష్యరాగము నీలము గోమేధికము మాణిక్యము వైఢూర్యము అమెరికన్ డైమండ్‌లు పొదగబడి ఉన్నవి

మహా బంపర్ డిస్కౌంట్ మీదట పంచధాతువుల బంగారపు తాపడం గల అడ్జస్టబుల్ నవరత్న ఉంగరపు ధర కేవలం 1490/-లుగా నిర్ణయించబడినది. గురుకుల ఆశ్రమ ధామం తరపున మీ పేరు మరియు ప్రదేశం ఆధారంగా నవరత్న ఉంగరపు సిద్ధి మరియు పూజలు పై ఎటువంటి రుసుము ఉండదు.

సమాజంలో ప్రతిష్ఠ | ధనంలో కొరత లేకపోవడం | ఇంటిలో సుఖం | వాస్తు దోష నివారణ

విదేశీ యానం | గృహ శాంతి | నిరంతర ప్రగతి | సఫలీకృత వృత్తి | ఉద్యోగంలో అభివృద్ధి | మానసిక శాంతి

వ్యాపారంలో వృద్ధి | వివాహ యోగం | సంతాన సుఖం | ధన సమృద్ధి | ఆరోగ్య రక్షణ | ఒత్తిడి నివారణ

ఉంగరాన్ని వేలికి ధరించిన మొదటి రోజు నుండే ప్రతీ సమస్యకు సమాధానం మరియు అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. మహిళలు పురుషులు చిన్న పెద్దలు ఎవరైనా ధరించవచ్చును అందరికీ లాభాలు చేకూరుతాయి. నవరత్న ఉంగర ధారణలో ఎవరేని విద్వాంసుణ్ణి లేదా పండితుడిని అడగాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఇందులో అన్ని నవగ్రహ నివారణలు కూడి ఉంటాయి. దీనిని ధరించడం అత్యంత శుభకరం మరియు లాభదాయకమని భావించబడుతోంది.

పంచధాతువులతో కూడిన బంగారు తాపడపు నవరత్న ఉంగరాన్ని విశ్వాసంతో ధరించడంతోనే అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. అయినప్పటికీ ఎవరేని వ్యక్తికి ప్రయోజనాలు తక్కువనిపించినట్లయితే జీవితకాలంలో ఎప్పుడైనా 70% సొమ్ము ఖచ్చితంగా వాపసు లభిస్తుంది.

నవరత్న ఉంగరాన్ని ఆర్డరు చేసేందుకు - దయచేసి వాట్సాప్‌నే ఉపయోగించగలరు.
లేదా SMS-Msg- ద్వారా చేయగలరు ఎందుకనగా మీ పేరు చిరునామా మరియు పిన్ కోడ్ మాకు సరిగ్గా చేరవలసి ఉంటుంది, మరియు మీ పేరిట "సిద్ధి మరియు పూజ" సరిగ్గా జరుపగలము మరియు ఉంగరం మీ చిరునామాపై సక్రమంగా చేరగలదు.

వాట్సాప్ చేయండి 9828310000, 9358033102 ఫోన్ 9166021237, 9672708648

హోం డెలివరీ ఉచితం
రాశి రత్నాల్లో దేశపు నెంబర్-1 సంస్థానం
గృహ నక్షత్ర డైమండ్ జ్యువెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)
11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్
గమనిక:- మీ వద్దకు ఉంగరం చేరినపుడే మీరు 1490/-లు చెల్లించాల్సి ఉంటుంది.
ఆర్డరు చేయండి:- సమయం ఉ.8 నుండి సా.8 గం.ల వరకు




ఆదివారం ముంబయిలో యశ్‌రాజ్ భారతి సమ్మాన్ అవార్డులు ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

# టైగర్ రిజర్వులో ప్రధాని

**చెన్నై, ఏప్రిల్ 9:** కర్నాటకలోని బందీపూర్ టైగర్ రిజర్వ్‌ఫారెస్టును సందర్శించిన ప్రధానిమోదీ అక్కడినుంచి తమిళనాడులోని తెప్పకాడు ఏనుగుల శిబిరాన్ని కూడా సందర్శించారు. ఆస్కార్ అవార్డు పొందిన డాక్యుమెంటరీ ది ఎలిఫెంట్ విస్పరర్స్ తారలు బొమ్మన్ బెల్లి జంటను ప్రధాని నరేంద్రమోదీ కలిశారు. ముదుమలై టైగర్ రిజర్వ్‌వద్ద గంభీరమైన ఏనుగులతోపాటు బొమ్మి, రఘుతోకలిసి ఫోటోలు దిగారు. అక్కడ ఏనుగులకు చెరుకు గడలను అందించారు. బొమ్మన్, బెల్లిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని మోడీ ట్వీట్‌చేశారు. వారితో దిగినఫోటోలను తన ట్విట్టర్ హ్యాండిల్‌లో షేర్‌చేశారు. తెప్పకాడు ఎలిఫెంట్ శిబిరంవద్ద ఏనుగులు తమ తొండాలను వూపి ప్రధానిమోడీతో కరచాలనంచేసాయి. అత్యంత హృద్యంగా వీరి జీవనశైలిని డాక్యుమెంటరీగా మలిచి ఆచిత్రానికి ఆస్కార్ అవార్డు రప్పించడంతో ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతోపాటు వన్యప్రాణుల సంరక్షణశైలిని విశ్వవ్యాప్తంచేసారని ప్రధానిమోదీ మావటీలను అభినందించారు.



# గోదావరిని తోడేస్తున్నారు

## గిరిజన సొసైటీ పేరుతో దోపిడీ

### అడ్డుకుంటే బెదిరింపులే...

### ఆంధ్రా టూ తెలంగాణకు తరలింపు

**కుకునూరు - ప్రభాతవార్త:** గోదావరి తీరంలో ఇసుక తోడేళ్లరాజ్యం నడుస్తోంది. అందిన కాడికి సహజ సంపదను కొల్లగొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నాయి. కళ్ల ముందే దందా కనిపిస్తున్నప్పటికీ అధికారులు తమకేం పట్టిందిలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఆయా శాఖల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండటంతో ఇసుక అక్రమ రవాణా మూడు లారీలు... ఆరు అదనపు బకెట్లుగా విరాజిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు జిల్లా కుకునూరు మండలం ఇబ్రహీంపేట వద్ద నడి గోదావరిలో బాటలు వేసి ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. దీనికి తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇసుక మాఫియా డాన్ కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఈయనకు సహాయకుడిగా ఓ పవిత్ర వృత్తిలో ఉన్న ఆంధ్రాకి చెందిన వ్యక్తి సహాయ, సహకారాలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఇసుక రీచ్‌లను జెపి సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. కాగా, ఏజెన్సీ ప్రాంతంలో ఆసంస్థ పేరుతో సంస్థకు సంబంధించిన ఓ వ్యక్తిని అడ్డంగా పెట్టుకుని అక్రమ ఇసుక రవాణాకు ఆ మాఫియా కింగ్ శ్రీకారం చుట్టారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజన సొసైటీ పేరుతో ఇసుక దోపిడీచేస్తున్నారు. తమకు అనుమతులు ఉన్నాయని, స్థానికులను, అక్కడ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ, అనధికార ఇసుక ర్యాంపు స్థానికులకు ఉపయోగం లేకపోగా ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు ర్యాంపును అడ్డుకున్న వారిని బెదిరింపులకు గురి చేస్తూ యధేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. తెలంగాణాలో ఇసుకకు డిమాండ్ ఉండటంతో లారీలతో అక్కడి నుంచి ఇసుక తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఇందులోనూ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక మాఫియా డాన్‌కు ఆంధ్రా టూ తెలంగాణా ఇసుకను తేలికగా తరలిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాలో సంబంధిత అధికారుల అండదండలు లేకుండానే ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపు నుంచి రాత్రనక, పగలనక తేడా లేకుండా ఇసుక తెలంగాణాకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖలు మాత్రం అక్కడి నుంచి ఇసుక తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేవని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించి అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాపై కుకునూరు తహసీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌ను వార్త విలేఖరి వివరణ కోరగా వారు అందుబాటులో లేరు.

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

≫నిలిచిపోతున్నాయన్నారు.దీంతో గ్రామీణాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఏపి ప్రభుత్వ విధానాలు ఏమీ బాగోలేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి సరిగ్గా లేవన్నారు. ఏపి ప్రభుత్వం ప్రజల ప్రయోజనం కన్నా ప్రచారానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ఢిల్లీ పర్యటనల విషయాలను సోము వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ అసమర్థ విధానాలను తమ పార్టీ నేతలు,కేంద్రమంత్రులకు వివరిస్తున్నా మన్నారు.రాష్ట్రంలో కీలకంగా వున్న సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.సోమవారం తాను కేంద్ర జలశక్తిమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలుస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు, ఎత్తు, దయాఫ్రంవాల్ నిర్మాణానికి నిధులుఅనుమతుల తదితరాలపై ఆయన దగ్గర ప్రస్తావిస్తామన్నారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి కావడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. షెకావత్ వద్ద తాము ప్రధానంగా జలజీవన్ మిషన్ పథకం గురించి ప్రస్తావిస్తామన్నారు.ఈ ప్రాజెక్టు కేంద్రం రూ.8000కోట్లు కేటాయించినట్లు సమాచారం తెలియవచ్చిందన్నారు.జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేయాల్సివుందన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తున్న పరిస్థితులున్నట్లు లేవన్నారు.ఈ పథకానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం వాటాకింద అవసరమైన నిధులను పొద్దోనుంచి రుణంగా తీసుకుం దన్నారు.ఆ నిధులను వేరే వాటికి బదలాయించినట్లు సమాచారం ఉందన్నారు.ఈ సమాచారాన్ని కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. కేంద్రంలోతమ పార్టీ అధికారంలో ఉంది, రాష్ట్రంలో అనేక పథకాలు కేంద్రానివేన్నారు.ఈ పథకాల అమలుపై కేంద్రంతో సంప్రదింపులు జరపడం.వాస్తవాలు ప్రజల ముందు ఉంచడం తమ బాధ్యతన్నారు. తమ పార్టీ కుటుంబ పార్టీలకు వ్యతిరేకమన్నారు.ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ నిన్న హైదరాబాద్‌లో స్పష్టంచేసారన్నారు.జనసేనతో తమ పార్టీపొత్తు కొనసాగుతుందన్నారు. టిడిపితో తమకు పొత్తు ఉండదన్నారు.జనసేన పవన్ మాత్రం సిఎం జగన్ వ్యతిరేక ఓటు చెదరకుండ దంటున్నారన్నారు.ఈ అంశాలన్ని కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు,కిరణ్‌కుమార్‌రెడ్డి తమ పార్టీలోకి రావడం సంతోషదాయమన్నారు.పార్టీ బలపడుతుందన్నారు. ఏపిలో తాము బలీయంగా ఉన్నామన్నారు.

# దేశంలో 24 గంటల్లో 5357 కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాలతోపాటు భారత్‌లోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 5357 కొత్తకేసులునమోదయ్యాయి. అలాగే 11మంది చనిపోయారు.గుజరాత్‌లో ముగ్గురు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇద్దరు, బీహార్, ఛత్తీస్‌ఘర్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పునచనిపోయారు. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతుండటంతో హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ,పుదుచ్చేరి కేరళ రాష్ట్రాల్లో మరిన్ని కఠిన చర్యలుచేపట్టాలని ఫేస్‌మాస్కులు ధరించడం తప్పనిసరిచేయాలని కేంద్రంసూచించడంతో ఆరాష్ట్రాలు తక్షణమే కార్యాచరణను అమలుకు తెచ్చాయి. జిల్లా, పంచాయతీల్లో కూడా ఫేస్‌మాస్క్ ధరించేటట్లు చర్యలుచేపట్టాలని కోరింది.

# సంక్షేమం, అభివృద్ధి కీలకం

≫విడత), వైఎస్సార్‌సున్నావడ్డీ, వైఎస్సార్ షాదీతోఫా (రెండవ త్రైమాసికం) అందజేస్తారు. ఆగస్టులో జగనన్న విద్యాదీవెన(రెండో విడత), వైఎస్సార్ కాపు నేస్తం,వైఎస్సార్ వాహనమిత్ర, సెప్టెంబరులో వైఎస్సార్ చేయూత.అక్టోబరులో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(రెండవ విడత),జగనన్న వసతిదీవెన(మొదటి విడత),నవంబరులో వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు,కల్యాణమస్తు - షాదీతోఫా (మూడవ త్రైమాసికం),జగనన్న విద్యాదీవెన అందజేస్తారు.డిసెంబరులో జగనన్న విదేశీ దీవెన (రెండవ విడత),జగనన్న చేదోడు,ఆయా సంక్షేమ పథకాల్లో మిగిలి పోయిన లబ్దిదారులకు ఆయా మొత్తాలు డిబిటీ ద్వారా చెల్లింపు చేస్తారు.వచ్చే ఏడాది జనవరిలోవైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(మూడవ విడత),వైఎస్సార్ ఆసరా,జగనన్నతోడు(రెండో విడత),లానేస్తం(రెండవ విడత),రూ.3000కు పెంచిన పెన్షనులపంపిణీ (ప్రారంభం కార్యక్రమాలుంటాయి.ఫిబ్రవరిలో జగనన్న విద్యాదీవెన (నాల్గవ విడత),కళ్యాణమస్తు- షాదీతోఫా( నాలుగవ త్రైమాసికం),మార్చిలో జగనన్న వసతి దీవెన(రెండవ విడత),ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సహకాలు అందజేస్తారు. నిర్దేశిత నెలల్లో ఆయా సంక్షేమ కార్యక్రమాల లబ్ది అర్హత కలిగిన వారికి అందుతుందని సిఎం జగన్ తెలిపారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు సంబంధించి తీసుకున్న చర్యలు వలన లక్షల సంఖ్యలో యువతకు ఉపాధి లభించిందన్నారు.ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా ప్రజల ముంగిటకు పరిపాలనను తీసుకుని వచ్చామన్నారు,అన్ని వర్గాల వారి ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తోంద న్నారు,ఏ పథకం వలనైనా ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆపరిధిలోకివచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామసచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.గ్రామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమ.అక్కడ విద్యార్ధులకు ఆత్మీయతతో కూడిన ఇంటివాతావరణం ఉండాలన్నారు.సంక్షేమ హస్టళ్ల విషయంలో అధికారయంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.ఆయా హస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్నిహాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్ధులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మారాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. 60లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగుతున్నామన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు..ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 253741
2nd Prize Rs.7000/- 34561
3rd Prize Rs.3500/-
19350 20355 23978 39867 42336
42547 49494 52665 73194 82892
4th Prize Rs.200/-
1733 1849 3740 5150 5468 6401 7932
8247 8658 9405
5th Prize Rs.100/-
0614 1399 2340 2398 2699 3168 7398
7484 7885 8838
6th Prize Rs.50/-
0147 1643 3571 4901 6145 7563 9251
0309 2251 3716 4905 6168 7804 9295
0522 2459 3968 4999 6204 7810 9377
0550 2597 3994 5075 6411 7913 9437
0647 2683 4004 5148 6619 7917 9699
0735 2685 4083 5172 6745 7935 9826
0748 2737 4153 5371 6899 7992 9883
0800 2794 4423 5474 7030 8105 9909
0844 2984 4508 5622 7212 8207 9927
0939 3042 4564 5640 7236 8455 9929
1142 3055 4571 5671 7349 8825
1227 3114 4697 5893 7454 8856
1291 3197 4765 5980 7466 8908
1388 3367 4808 6074 7491 8933
1401 3483 4810 6135 7518 9229

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 123693
2nd Prize Rs.7000/- 90214
3rd Prize Rs.3500/-
01853 05038 06004 19531 28077
40014 45894 56221 79970 80383
4th Prize Rs.200/-
0300 2065 3294 4010 4041 4104 5170
5494 7641 9026
5th Prize Rs.100/-
1060 2564 4290 5309 5555 8426 8607
9265 9546 9586
6th Prize Rs.50/-
0066 1934 3323 4276 6060 7633 9383
0205 2029 3343 4319 6082 7658 9442
0473 2608 3413 4384 6201 7670 9447
0820 2676 3483 4453 6228 7893 9464
0877 2769 3544 4640 6306 7987 9562
0896 2782 3618 4675 6318 8225 9576
0919 2791 3627 4787 6492 8232 9617
1188 2854 3689 5132 6519 8390 9722
1199 2959 3724 5491 6549 8403 9808
1223 2972 3831 5552 6569 8678 9811
1288 3033 4035 5570 6817 9111
1347 3042 4072 5593 6910 9182
1436 3077 4105 5612 7059 9237
1504 3209 4204 5667 7228 9252
1770 3259 4221 5817 7538 9364

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 651734
2nd Prize Rs.7000/- 45746
3rd Prize Rs.3500/-
06158 10485 18172 29020 34747
60575 65143 71099 75101 95139
4th Prize Rs.200/-
0833 2015 2679 3303 4182 5504 6134
7178 8870 9919
5th Prize Rs.100/-
4837 5078 5304 5618 5800 6920 7336
7364 8109 8178
6th Prize Rs.50/-
0011 1891 3238 4539 5990 7666 9443
0164 1904 3366 4597 6024 7701 9448
0315 1925 3410 4693 6120 7887 9542
0344 2138 3438 4788 6392 8291 9584
0444 2399 3441 4992 6656 8292 9623
0510 2461 3554 5028 6766 8327 9633
0626 2517 3796 5046 7007 8331 9647
0837 2621 3798 5155 7013 8524 9916
0851 2705 3832 5172 7109 8685 9934
0874 2840 3975 5198 7246 8688 9969
0986 2894 4095 5210 7308 8702
1062 2910 4121 5265 7415 8710
1168 2993 4143 5547 7593 8997
1850 3170 4379 5553 7595 9232
1852 3208 4512 5578 7609 9334

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 352472
2nd Prize Rs.7000/- 29356
3rd Prize Rs.3500/-
05817 12435 16091 22442 31708
46502 56330 61421 82645 90463
4th Prize Rs.200/-
0030 0235 0769 1948 2353 4208 5283
5799 9339 9953
5th Prize Rs.100/-
0564 1082 2279 3005 3203 3626 3694
5692 7357 7767
6th Prize Rs.50/-
0055 1386 2960 4240 5870 7345 9381
0094 1520 3024 4243 5900 7362 9454
0183 1714 3277 4435 5914 7370 9456
0258 1748 3312 4619 6056 7713 9522
0274 1892 3345 4724 6165 7954 9549
0450 1900 3411 4953 6305 8068 9589
0460 2093 3419 5091 6447 8316 9662
0691 2164 3571 5140 6470 8515 9758
0713 2304 3630 5170 6702 8628 9825
0844 2407 3740 5247 7000 8707 9911
0917 2462 3773 5280 7053 8789
1258 2717 3833 5453 7067 8876
1285 2740 3954 5564 7146 9011
1292 2788 4105 5620 7263 9299
1383 2942 4116 5683 7332 9351

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 949645
2nd Prize Rs.7000/- 25529
3rd Prize Rs.3500/-
09702 20041 23889 48682 50743
61321 68805 88594 97720 98739
4th Prize Rs.200/-
1647 2116 2833 2971 5053 5364 6525
7084 7768 9764
5th Prize Rs.100/-
0151 0820 1417 2107 4583 5548 5654
5697 7757 8930
6th Prize Rs.50/-
0067 1431 2731 3753 5058 7280 9331
0068 1758 2734 3886 5079 7813 9436
0179 1868 2907 3898 5234 7980 9552
0188 1873 3084 3903 5579 7999 9591
0276 1920 3097 3969 5843 8356 9601
0477 1958 3150 4102 6131 8459 9621
0563 2119 3182 4331 6400 8665 9634
0699 2372 3191 4337 6462 8772 9789
0786 2461 3291 4358 6506 8825 9821
0954 2464 3452 4393 6618 8874 9891
1157 2497 3535 4570 6657 8925
1244 2501 3652 4625 6744 8974
1260 2517 3705 4668 6848 9127
1298 2565 3727 4789 7080 9223
1311 2585 3736 4913 7223 9239

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 313687
2nd Prize Rs.7000/- 96040
3rd Prize Rs.3500/-
13101 14654 22225 22260 22988
24861 45221 50100 66381 90701
4th Prize Rs.200/-
0008 0414 2442 4534 5071 6114 7146
9337 9414 9627
5th Prize Rs.100/-
0504 0601 0769 3292 5062 6971 8259
8561 9085 9519
6th Prize Rs.50/-
0026 1556 2632 3763 5594 7310 9227
0057 1565 2645 4069 5606 7510 9544
0192 1759 2775 4138 5750 7519 9630
0523 1794 2785 4470 5759 7614 9657
0664 1837 2885 4515 6219 7811 9788
0680 1941 2897 4593 6232 7832 9813
0785 2019 2947 4686 6409 7968 9949
0787 2049 2949 4772 6466 8056 9955
0855 2094 3067 4866 6693 8223 9962
0882 2115 3096 4964 6771 8282 9975
1076 2172 3191 4971 6813 8302
1127 2192 3233 5184 6866 8393
1323 2500 3443 5317 6997 8644
1399 2546 3602 5363 7087 8696
1493 2547 3613 5534 7252 8899

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 452715
2nd Prize Rs.7000/- 91135
3rd Prize Rs.3500/-
00306 05617 36658 43047 61872
64177 80638 89366 91891 92032
4th Prize Rs.200/-
0840 1478 3633 4390 4524 4812 4826
4860 6219 8969
5th Prize Rs.100/-
1019 1394 4908 5893 6015 6043 6964
7164 9421 9532
6th Prize Rs.50/-
0000 1653 3336 5046 6322 7664 8718
0080 1739 3600 5051 6413 7669 8793
0118 1772 3608 5365 6415 7670 8807
0273 2142 3714 5381 6419 7730 9222
0278 2154 3778 5530 6517 7738 9374
0298 2162 3893 5552 6744 7794 9498
0386 2496 4122 5737 6817 7835 9731
0433 2510 4126 5763 6867 8108 9735
0534 2548 4405 5911 6936 8128 9755
0590 2748 4496 5934 6985 8260 9973
1265 2912 4584 5944 7530 8319
1358 2981 4649 6000 7539 8357
1374 3014 4652 6041 7577 8512
1416 3226 4855 6165 7623 8698
1471 3326 4920 6234 7650 8716

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 249627
2nd Prize Rs.7000/- 93331
3rd Prize Rs.3500/-
23029 32057 35074 44406 44569
65581 71712 75272 75372 76674
4th Prize Rs.200/-
1077 2077 5625 7690 7915 9109 9595
9665 9740 9918
5th Prize Rs.100/-
0398 0571 0639 1366 2817 2927 5758
5838 7639 7698
6th Prize Rs.50/-
0040 1607 2713 4012 5764 7718 9244
0123 1704 2739 4054 5832 8142 9255
0357 1834 2882 4225 5887 8206 9445
0460 1879 2964 4292 5906 8251 9549
0752 2306 3137 4869 6001 8537 9688
0882 2378 3302 4895 6105 8612 9692
0967 2392 3335 4898 6198 8775 9762
1021 2430 3385 4962 6307 8812 9809
1111 2447 3398 5093 6385 8842 9862
1162 2490 3534 5241 6483 9079 9942
1199 2578 3535 5339 6530 9081
1207 2581 3583 5471 6614 9155
1308 2615 3775 5530 6827 9171
1443 2624 3903 5709 7122 9190
1565 2627 3961 5751 7705 9196

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 862497
2nd Prize Rs.7000/- 63945
3rd Prize Rs.3500/-
06162 08577 08993 18992 38905
48995 65639 71433 93252 97862
4th Prize Rs.200/-
0915 1720 2645 3988 6458 6972 7171
7496 8258 9363
5th Prize Rs.100/-
1613 2945 5102 5421 6222 7518 8501
8548 9103 9533
6th Prize Rs.50/-
0020 1295 2958 4650 5607 7721 9455
0090 1321 2967 4748 5631 7735 9479
0135 1398 2973 4752 5666 7938 9494
0150 1488 3180 4780 5751 8079 9507
0183 1696 3273 4802 6142 8254 9619
0276 1957 3286 4857 6384 8324 9687
0506 2118 3454 4879 6600 8662 9688
0550 2145 3813 4930 6716 8743 9746
0575 2202 3883 5142 6811 8749 9900
0812 2232 3956 5143 6824 8771 9957
1113 2300 4296 5148 6894 9033
1126 2343 4363 5240 6927 9035
1181 2447 4497 5276 7104 9054
1203 2515 4514 5424 7322 9090
1283 2916 4642 5478 7463 9414

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 538838
2nd Prize Rs.7000/- 57928
3rd Prize Rs.3500/-
00951 10189 19485 31550 47466
48272 55705 61462 84188 98271
4th Prize Rs.200/-
0142 1058 1631 1904 3277 4919 5518
6381 6563 7711
5th Prize Rs.100/-
3614 3957 4398 5615 5700 5781 6763
6965 7733 8138
6th Prize Rs.50/-
0012 1272 3256 5059 6874 7947 8918
0080 1350 3903 5211 6910 8026 8934
0383 1477 3968 5311 6987 8128 8941
0537 1480 4054 5563 7088 8213 9240
0540 1682 4143 5633 7242 8311 9309
0549 1733 4151 5940 7267 8397 9582
0584 1754 4207 6012 7366 8399 9589
0619 1843 4334 6097 7423 8458 9636
0624 2170 4522 6146 7543 8485 9719
0696 2661 4529 6336 7720 8610 9986
0866 2905 4536 6459 7724 8624
0924 3073 4579 6485 7768 8637
1065 3090 4712 6638 7863 8662
1110 3168 4934 6641 7918 8831
1135 3207 5023 6658 7922 8886

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 984953
2nd Prize Rs.7000/- 16386
3rd Prize Rs.3500/-
17558 27693 35806 42856 45782
56860 69527 70274 84679 95648
4th Prize Rs.200/-
0326 0423 0553 2344 3046 3428 5120
5210 5352 7669
5th Prize Rs.100/-
0244 0384 0819 3184 6411 6649 6686
7021 7692 8284
6th Prize Rs.50/-
0031 1531 2404 3803 5584 7182 8801
0056 1665 2464 3885 5682 7256 8884
0072 1675 2478 3951 5686 7302 9166
0218 1726 2500 4371 5706 7375 9228
0310 1736 2723 4420 5754 7769 9242
0548 1771 2776 4450 5881 7771 9268
0554 1774 3112 4477 6191 7802 9270
0564 1969 3269 4634 6265 7931 9459
0602 2018 3289 4808 6490 7935 9699
0684 2067 3394 4818 6500 8408 9778
0706 2241 3453 4922 6557 8564
0982 2315 3470 5065 6589 8725
1356 2318 3501 5306 6755 8754
1466 2347 3737 5364 6813 8779
1486 2377 3744 5367 7027 8782

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 795892
2nd Prize Rs.7000/- 49695
3rd Prize Rs.3500/-
15798 24675 39740 42791 55897
57503 65947 74057 89564 94582
4th Prize Rs.200/-
0238 1562 3622 4149 4256 5618 7000
7009 7437 9629
5th Prize Rs.100/-
0218 1034 1978 2107 3398 3481 4184
4913 8097 9053
6th Prize Rs.50/-
0082 1488 2879 4563 5710 7346 8984
0444 1614 2899 4627 5745 7394 9088
0452 1622 3169 4783 5983 7457 9189
0965 1808 3172 4961 6100 7740 9438
0971 1854 3294 5086 6188 7771 9532
1038 1883 3466 5204 6276 7839 9711
1087 2228 3574 5252 6346 7979 9716
1097 2467 3652 5304 6432 8121 9812
1106 2542 3730 5344 6509 8215 9818
1221 2616 3733 5359 6729 8370 9978
1252 2662 3814 5429 6743 8450
1309 2765 3986 5607 6823 8473
1314 2838 3999 5653 6925 8533
1391 2841 4016 5673 7085 8657
1434 2867 4103 5674 7126 8759



జాతీయ బిసి ఐక్య సంఘర్షణ సమితి రౌండ్ టేబుల్ సమావేశం

# బిసిల ఉద్యమం

≫బీసీ కులాలకు శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర, జిల్లా కమిటీలను నామినేడెట్ చేసే అధికారం జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగంకు అప్పగిస్తూ తీర్మానం చేశారు. అలాగే జాతీయ బీసీ ఐక్య సంఘర్షణ సమితి ఉపాధ్యక్షులుగా జిడినెల్లూరుకు చెందిన ప్రసాద్, సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసల రవిని నియమించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# దళారులకు చెక్

≫సరిచూసుకుని కాషన్‌డిపాజిట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విధానం వల్ల గదులు త్వరగా ఖాళీ అవుతుండటమేగాక గతంలో కంటే మరింతమంది భక్తులకు మరిన్ని గదులు కేటాయించే అవకాశం కలుగుతోందని టిటిడి వెల్లడించింది. గత శుక్రవారం జరిగిన “డయల్ యువర్ ఇఒ”కార్యక్రమంలో వసతి కల్పన విభాగంలో ముఖగుర్తింపుసాంకేతికత వినియోగంతో భక్తులకు అందుతున్న సంతృప్తికర సేవలు గురించి గణాంకాలతో వివరించారు. తిరుమలలో దాదాపు 7,400 గదులు ఉన్నాయి. నాలుగు యాత్రికుల వసతి సముదాయాలు ఉన్నాయి. వీటన్నిటిలో 40వేలమందికి వసతి కల్పించే వీలుంది. దాదాపు 85శాతం గదులు సామాన్యభక్తులకే కేటాయిస్తున్నారు. ఇంకా 2వేల గదులు ఆన్‌లైన్‌లో రోజువారీగా కేటాయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకున్న వాళ్లు స్వయంగా వచ్చి ఏఆర్‌పి కౌంటర్‌లో స్కానింగ్ చేసుకోవాలి. వారికి గది కేటాయించినట్లుగా మెసేజ్ వచ్చిన తరువాత సంబంధిత సబ్‌ఆఫీసుకు వెళ్లి గదులు పొందుతారు. నిర్ణీత రెండుగంటలలోపు భక్తులు గదులు తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుంది. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వరు. గతనెలరోజులుగా ఆచరణలోకి తీసుకువచ్చిన ముఖగుర్తింపుసాంకేతికతతో గదులను కేటాయించడం పెరిగిందని, భక్తుల ఆక్యుపెన్సీ ఆశాజనకంగా ఉందని టిటిడి వర్గాలు చెబుతున్నాయి.

ఇదే సమయంలో లక్షమందివరకు భక్తులు వెంకన్న దర్శనానికి రోజు తిరుమలకు వస్తున్నారు. కొండపైకి వచ్చిన భక్తులందరికీ వసతి ఏర్పాటుచేయడం గతంలోనూ, ఇప్పుడు, రానున్న రోజుల్లో కష్టమే.ఉన్నంతలో తమకు కేటాయించిన గదులను భక్తులు దర్శనం తరువాత ఖాళీచేసి వెనుక వచ్చిన భక్తులకు అవకాశం కల్పించేందుకు ఇప్పుడు నూతన విధానం ఉపయోగపడుతోంది. 4,411కోట్లరూపాయలుపైగానే ఉన్న టిటిడి వార్షిక బడ్జెట్‌లో గదుల అద్దె ద్వారా కూడా ఆదాయం ఎక్కువగానే చేకూరుతుంది.

**పారదర్శకతతో ఆక్యుపెన్సీశాతం రెట్టింపు:**

గదుల కేటాయింపులా దళారీవ్యవస్థకు చెక్‌పెడుతూ, అక్రమాలకు తావులేకుండా....గదులు రొటేషన్ కాకుండా చూసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కొరఢా ఝుళిపించారు. తనదైన శైలిలో వసతి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. అమలులోకి తీసుకువచ్చిన నూతన విధానంతో మరింతమంది భక్తులు గదులు పొందే అవకాశం కలుగుతోంది. గత నెలరోజుల్లో టిటిడి వసతి కల్పన విభాగం కరెంట్ బుకింగ్ విధానంలో కేటాయించిన గదులు 82,460వరకు ఉన్నాయి. 2022 మార్చినెలకు సంబంధించి 57,494గదులు పొందారు. ఫేస్‌రికగ్నషన్ విధానంతో 24,966గదులు అదనంగా భక్తులకు కేటాయించారు. గదుల కోసం 2022 మార్చినెలలో రోజుకు 2,906మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2023మార్చినెలలో 3,570మంది కరెంట్ బుకింగ్‌లో రోజుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ శాతం 664మంది అదనంగా పెరిగింది. ఇక నెలవారీగా మార్చి 2022లో 84,274మంది రిజిస్ట్రేషన్‌లుచేసుకున్నారు. 2023 మార్చినెలకు సంబంధించి 01,03,533మంది ఉన్నారు. ఈ సంఖ్య కూడా 19,159మందిఎక్కువే. 2023 మార్చిలో రిజిస్ట్రేషన్ చేసుకుని గదులు పొందిన వారి సంఖ్య 82,460మంది భక్తులుగా నమోదైంది. ఈ సంఖ్య గత ఏడాది కంటే 24,966మంది ఎక్కువే.

నెలరోజుల్లో రోజువారీగా సరాసరి 94శాతం వరకు గదులు పొందడం, ఖాళీచేయడం జరిగింది. ఈ ఏడాది మార్చినెలలో 1,55,308వరకు గదులు కేటాయింపు జరిగింది. వసతి కల్పన విభాగంకు సంబంధించి ఆదాయపరంగా మార్చి 2022లో 19,79లక్షలు రూపాయలు అద్దె గదుల ద్వారా ఆదాయం రాగా, 2023 మార్చినెలలో 22,55,750రూపాయలు ఆదాయం చేకూరింది. పారదర్శకతతో 2,76,750రూపాయలు అదనపు ఆదాయం టిటిడికి చేకూరింది. గదులు పొందిన భక్తులు ఖాళీచేసిన తరువాత కాషన్‌డిపాజిట్ నగదు తిరిగి చెల్లించిన మొత్తం 2022 మార్చిలో 3,42,750రూపాయలుగా నమోదవగా, 2023 మార్చినెలలో 12,16,750 రూపాయలు కాషన్ డిపాజిట్ నగదు తిరిగి భక్తులకు ఖాతాలో చెల్లించారు. గత ఏడాది మార్చికి ఈ ఏడాది మార్చినెలకు అదనంగా 8,74,100రూపాయలు కాషన్ డిపాజిట్‌లు చెల్లించారు. ఈ విధానం పూర్తిస్థాయిలో అమలుచేయడం వల్ల సత్ఫలితాలు లభిస్తూ, సామాన్యభక్తులకు మరింతమంది గదులు పొందే అవకాశం కలుగుతుందనేది టిటిడి అభిప్రాయం.

# కరోనా కేసులు

≫ఇన్‌పేషంట్లుగా చేరిన వారిలో జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు ప్రధానంగా కన్పిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. జ్వరం రెండు రోజుల్లో తగ్గిపోయాక దగ్గు,జలుబు వస్తుంది.చిన్న వయస్సు వారిలో కళ్లల్లో ఎరుపుదనం కన్పిస్తోంది.దీనికి కారణాలపై నిర్ధారణకు రావడానికి సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

**10-4-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె రేవతి
చవితి ఉ.08-02; అనూరాధ మ.01-13
వర్జ్యం సా.06-36 ల 08-08
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ఆర్థికంగా ఆశాజనకం. వ్యాపారులకు యథాతథం.

**వృషభం:** వాహన యోగం. మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ఉద్యోగులకు ప్రతికూలతలు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలకు హాజరు.

**సింహం:** అసంతృప్తిగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఉద్యోగం లభిస్తుంది. ఎదురు చూస్తున్న శుభ వర్తమానం తెలుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**ధనుస్సు:** ఆరోగ్యం బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మకరం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గడప గడపకు వస్తున్నాం, దీవించండి

## తొండ్రంగి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి బొత్స



ఆదివారం గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంతి బొత్స

**విజయనగరం, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :** బాలల భవిష్యత్తు బాగుంటేనే దేశం బాగుంటుందని, విద్యే తరగని ఆస్తి అని భావించిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా రంగానికి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక ద్వారా బాలలకు కార్పొరేట్ విద్య నందించడమే కాకుండా, రక్తహీనత లేకుండా చూడాలని మధ్యాహ్న భోజనంలో రాగి జావను కూడా మెనూగా చేర్చారన్నారు. ఏ పథకానికి లంచాలు లేవు, దళారీలు లేవు, పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇలాంటి ప్రబుత్వం మళ్ళీ వస్తే రాష్ట్రం బాగుంటాదని, మన ఊరుతో పాటు ప్రతి కుటుంబం బాగుంటుందన్నారు. గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ఆదివారం మంత్రి బొత్స ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం వారి తల్లి తండ్రుల కన్నా ముఖ్యమంత్రి ఎక్కువగా ఆలోచిస్తున్నారని తెలిపారు. మన బడి నాడు-నేడు క్రింద 14 లక్షలతో తొండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.

గ్రామంలో ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో గ్రామానికి 7కోట్ల 80 లక్షల రూపాయలను పలు సంక్షేమ పేదల కోసం ఖర్చు చేశామని తెలిపారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడైనా లబ్ది జరిగిందా అని ప్రశ్నించారు. గ్రామంలో 409 పింఛన్లను అందిస్తున్నామని, అర్హత ఉండి అందని వారుంటే వారికీ ఇస్తామన్నారు. ఇంటింటికీ కుళాయిని అందించడం జరిగిందని, ఇంకనూ మిగిలిపోయిన పనులను చేసి చూపిస్తామన్నారు. గడప గడపకు వస్తున్నామని, ఎవరికి ఏమేమి పథకాలు అందించామో తెలియజేస్తామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తెలియజేయాలన్నారు. ప్రతి కుటుంబం తలెత్తుకొని గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం చూస్తుందని, గ్రామస్థలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, దీవెనలు అందించి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, అన్ని వేళలా అందరికి అందుబాటులో ఉంటున్నామన్నారు. గడప గడపకు వస్తున్నామని, అందరితో మాట్లాడుతామని, దీవించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం అన్నారు. విత్తు నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. నాలుగేళ్లలో 13 కోట్ల నిధులతో పంచాయతి అభివృద్ధి జరిగిందన్నారు. ఇకపై ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ. కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఉండి సచివాలయం ద్వారానే సేవలన్నింటిని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.గణపతి రావు, ఆర్‌డిఓ అపారావు, తహశీల్దార్ తాడ్డి గోవింద్, ఎంపిడిఓ భాస్కర రావు, జిల్లా పరిషత్ సిఈఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఆదివారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహార్ రెడ్డి

# అందరిపై దేవదేవుని ఆశీస్సులుండాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శి హోదాలో ఆదివారం ఉదయం డాక్టర్ జవహార్‌రెడ్డి దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కి అనంతరం ఆనందనిలయంలోని శ్రీవారి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు,డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిసెంబరునాటికి పద్మావతి ఆస్పత్రి సేవలు

## హృదయాలయంలో 1300 గుండె శస్త్రచికిత్సలు అభినందనీయం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోనే తొలిసారిగా ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి సేవలను ఏడాది ఆఖరుకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టిటిడి ఇఒగా పనిచేసిన సమయంలో ప్రారంభించిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో ఇప్పటి వరకు 1,300వరకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించి,ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడిన వైద్యులను అభినందించారు. ఇంకా రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో దాతల సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి పనులను ఈ ఏడాది డిసెంబర్ ఆఖరుకు పూర్తిచేసి 2024లో ఆస్పత్రి సేవలను అందుబాటులోకి తేవాలన్నారు. రెండురోజుల తిరుమల,తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతిలోని చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను, ఎస్వీ గోశాల ప్రాంగణంలో దేవునికి వినియోగించిన పూలతో తయారుచేసే అగరబత్తీల రెండవ ప్రాజెక్టు పనితీరును, గోవులకు మిక్స్‌డ్ ఫీడ్ ప్లాంట్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, జెసి బాలాజీ, రైతుసాధికారసంస్థ సిఇఒ విజయకుమార్, టిటిడి సిఇ నాగేశ్వరరావు, స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, పద్మావతి హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి,బర్డ్ ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డిలతో కలసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి ఎంతో సదుద్దేశ్యంతో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని డిసెంబర్‌నాటికి అందుబాటులోకి తేవాలన్నారు. ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణం వల్ల గోశాలలోని గోమాతలు,ఇతర పశువులకు బలవర్ధకమైన సమగ్ర దాణా అందించేఅవకాశం కలిగిందన్నారు. తద్వారా పాల ఉత్పత్తి పెరగడంతోబాటు పాలలో ప్రొటీన్ శాతం గణనీయంగా వృద్ధిచెందుతుందని ఆయన చెప్పారు. టిటిడి ఆలయాల్లో ఉపయోగించే పుష్పాలతో తయారుచేస్తున్న అగరబత్తీలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, రెండవ ప్లాంట్ నిర్మాణం చేయడం, ఉత్పత్తి పెంచడం అభినందనీయమన్నారు. తిరుపతిలోస్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు, సేవలు మెరుగుపరచడంపై సూచనలు చేశారు. టిటిడి విద్యాసంస్థల్లో అన్ని కళాశాల హాస్టళ్లకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# వందే భారత్ రైల్లో సిఎస్ డాక్టర్ జవహార్‌రెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రెండు రోజుల తిరుమల,తిరుపతి పర్యటన ముగించుకుని రాష్ట్రప్రభత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి వందేభారత్ రైల్లో బయలుదేరారు. తిరుపతి నుంచి గుంటూరు వరకు ఆయన ఈ రైల్లో ప్రయాణించారు. తిరుగుప్రయాణమైన డాక్టర్ జవహార్ రెడ్డికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక మేయర్ హరిత, రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ వీడ్కోలు పలికారు. ప్రధానమంత్రి మోడీ నిన్న ఈ వందే భారత్ రైలును ప్రారంభించిన విషయం విదితమే. ఆదివారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్న వందేభారత్ రైల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డి బయలుదేరారు. ఆయనకు ఉదయం 11 గంటలకు విమాన టిక్కెట్టు ఉన్నా రద్దుచేసుకుని వందేభారత్‌లో వెళ్లారు.

# ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

**వేంపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** వేంపల్లె మండలంలోని అలవలపాడు గ్రామ సమీపంలో ఉన్న జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకు వెళ్లిన ముగ్గురు ప్రమాద వశాత్తు మృతిచెందారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. అలవలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తుమ్మలూరు సాయి సుశాంత్ (11), తుమ్మలూరు సాయితేజశ్రీ(12), వేముల మండలం వేల్పుల గ్రామానికి చెందిన జానయ్య(23), శశికుమార్‌లు ఆదివారం మధ్యాహ్నం సరదాగా జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లారు. అయితే ఈతలాడే క్రమంలో చిన్న పిల్లలు ఇద్దరూ లోతుగా ఉన్న కాలువలో మునిగిపోయారు. వీరిద్దరినీ కాపాడేందుకు జానయ్య, శశికుమార్‌లు ఇద్దరూ కాలువలో వెతకసాగారు. ఈ నేపథ్యంలో జానయ్య కూడా లోతులో ఉన్న నీళ్లలోకి వెళ్లాడు. శశికుమార్ మాత్రం కొద్దిసేపు వెతికి భయపడి కాలువపైకి వచ్చి కేకలువేశాడు. చుట్టుపక్కల స్థానికులు గమనించి ఇక్కడికి ఏరుకుని ముగ్గురినీ కాలువ నుండి బయటకు తీశారు. అప్పటికే సాయిసుశాంత్, సాయితేజశ్రీ, జానయ్య ముగ్గురూ ఊపిరాడక మృతి చెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సాయిసుశాంత్, సాయి తేజశ్రీల తల్లిదండ్రులు రూతు, సురేష్‌లు చక్రాయపేట మండలం చిలేకాంపల్లెలో నివాసం ఉండేవారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తల్లిరూతు మృతిచెందింది. తండ్రి సురేష్ బ్రతుకుదెరువు కోసం యర్రగుంట్లలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో చిన్నపిల్లలిద్దరూ అలవల పాడు గ్రామంలో ఉన్న అమ్మమ్మ, శశికళ దగ్గర ఉన్నారు. అలాగే జానపయ్య పులివెందులలో బైకు మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆరు నెలల క్రితం వీరపునాయునిపల్లె మండలం పాలగిరిగ్రామానికి చెందిన శృతితో వివాహమైంది. ఈస్టర్ పండుగ సందర్భంగా అలవలపాడు గ్రామంలోని శశికళ ఇంటికి దంపతులిద్దరూ వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈతకోసమని జానయ్య, శశికుమార్‌లు పిల్లలను వెంటపెట్టుకుని జీఎన్ఎస్ఎస్ కాలువ వద్దకు వెళ్లారు. చిన్నపిల్లలిద్దరూ మృతిచెందడంతో ఆసుపత్రి వద్ద బంధువులు రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది.

**మృతదేహాలను పరిశీలించిన తులసిరెడ్డి**

జీఎన్ఎస్ఎస్ కాలువలో ఈతకోసం వెళ్లి మృతిచెందిన సాయితేజస్వి, సాయి సుశాంత్, జానయ్యల మృతదేహాలను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క రికి నామినేటెడ్ పదవి తలుపు తడుతుంది

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ పార్టీ కోసం పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవి తలుపు తడుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో కొత్తగా నామినేటెడ్ పదవి తీసుకున్న వారి అభినందన సభను భారీఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిజాయితీతో పని చేసే ప్రతి ఒక్కరికి జగనన్న ఆశీర్వచనం ఉంటుందని వారి ఇంటి తలుపు తట్టి పదవి వస్తుందని వివించారు.ఇందుకు నేడు పదవి తీసుకున్న ఇద్దరు సామాన్యులే నిదర్శనం అన్నారు. సేవాదళ్ అధ్యక్షుడుగా కాపిరెడ్డి డిల్లిబాబు రెడ్డి, ఎస్‌టి విభాగం అధ్యక్షుడుగా నియమితులైన దాస సుబ్రమణ్యంలే నిదర్శనం అన్నారు.

జగనన్న నిస్వార్థంగా నిరుపేదలకు సేవలందించుటకు కంకణబద్దులై ఉన్నారు.ఆయన లక్ష్య సాధనకు మనమందరి సుశిక్షితులైన సైనికుల్లా పని చేయాలని వివరించారు.పార్టీ అధికారంలో ఉంటే మనమందరం అన్ని అనుభవించ వచ్చునన్నారు. 30 సంవత్సరాల పాటు తన తండ్రినియోజక వర్గాన్ని అభివృద్ధి చేసారని ఓ నాయకుడు సొంత డబ్బా కొట్టుకుంటున్నారని అయితే అనిత కాలం లోనే జగనన్న సహాయంలో శ్రీకాళహస్తిలో ప్రజలకు కళ్లకు కనబడే అభివృద్ధి జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు సెల్ఫ్ ఛాలెంజ్‌లు అని చెబుతూ ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పి ప్రజల్ని తప్పు దారి పట్టించుటకు ప్రయత్నిస్తు న్నారని అందుకు సోషల్ మీడియాను వేదిక చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. వీడియోలు పెడుతున్న నాయకులు పెట్టాల్సింది జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30 సంవత్స రాల్లో తెలుగుదేశం నాయకుడు చేయలేనిది స్వర్ణముఖి ఆధునీకరణ, ఎత్తిపోతల పథకాలు, నూతనరింగ్‌రోడ్డు, హిందూ శ్మశానం, కొండచుట్టూ సిమెంటు రోడ్డు విమర్శకులు ఇవ్వని అబద్దమని చెబుతారా? అనిఅన్నారు. తాను గాని మీ భాగోతాల్ని సెల్ఫి వీడియో పెట్టానంటే స్థానిక నాయకుడుకాదు చంద్రబాబు నాయుడు కూడా తట్టుకోలేడని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి శివమెత్తారు. నియోజకవర్గానికి ఏమి చేయలేని వారు ఐదుసార్లు గెలిస్తే అనునిత్యం ప్రజల కోసం పాటు పడుతూ, ప్రజల్లో ఉంటూ, ప్రజల కష్ట సుఖాలు మావిగా వ్యవహరిస్తున్న 'ఎన్నిసార్లు గెలుస్తానో' నీ ఊహకే వదలి పెడుతున్నానని దేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డిపై పరోక్ష వ్యాఖ్యలు చేసారు.ఈ కార్యక్ర మాల్లో ముఖ్య అతిధిగా తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, శ్రీకాళహస్తి జడ్‌పి టిసి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో బంగారుచీర బహూకరణ

**తిరుమల,ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి, తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ, తెలంగాణారాష్ట్రం సిరిసిల్లకు చెందిన నల్లవిజయ్ బంగారుచీరలను బహూకరించారు. తిరుమల వెంకన్నకు 45వేల రూపాయలు విలువ చేసే బంగారు చీరను అగ్గిపెట్టెలో పట్టేలా ఆయన తయారుచేయించారు. అలాగే పద్మావతి అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టేలా 5గ్రాముల బంగారంతో జరీ చీర తయారుచేయించారు. ఈ రెండుచీరలను ఆదివారం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి భవనంలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి చేతుల మీదుగా వీటిని అందించారు.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

## కావలి రైల్వే స్టేషన్‌లో 20 నిమిషాలు నిల్చిన రైలు

**కావలి(నెల్లూరు), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** చెన్నై నుంచి నిజాముద్దీన్ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు రావడంతో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్‌లో ఆదివారం 20 నిమిషాల పాటు ఆకస్మికంగా రైలును నిలిపివేశారు. ఉన్నపళంగా పొగలు చోటుచేసుకోవడంతో ప్రయాణికులు భయకంపితులయ్యారు. చెన్నైలో బయలుదేరిన ఈ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడలోనే దీనికి స్టాపింగ్. అలాంటి ఎక్స్‌ప్రెస్ రైలు ఏసి కోచ్‌లో వీల్స్‌బ్రేక్ బైండింగ్‌లో పొగలు వెలువడ్డాయి.

దీంతో రైలును ఆఘమేఘాలపై నిలిపివేశారు. రైల్వే అధికారులు అప్రమత్తమై కావలి రైల్వే స్టేషన్‌కు పరుగులు తీశారు. పెద్ద ప్రమాదం ఏమి లేదని కొద్దిపాటి సాంకేతిక లోపమేనని గుర్తించారు. వీల్స్ బ్రేక్ బైండింగ్ వద్ద లోపాలు సవరించి యధావిధిగా రైలును కొనసాగించారు. ప్రయాణికులందరూ రైలులోనే వున్నారని ఎటువంటి భయం లేదని చెప్పడం జరిగిందని కావలి రైల్వే ఎస్ఐ అరుణ కుమారి తెలిపారు.

# ఆత్మజ్ఞాన సాధనే లక్ష్యంగా గురుసేవలుసాగాలి!

## గురువులు గౌరవించబడ్డ సమాజం సుభిక్షం: సంపూర్ణానందగిరి



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఏ సమాజం అయితే గురువుల్ని గౌరవిస్తుందో గుర్తిస్తుందో ఆ సమాజం ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని స్వామి సంపూర్ణానందగిరి అన్నారు. ఆదివారం ఆయన తిరుపతి జిల్లా శ్రీ కాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతిని కలసిన మీడియాతో మాట్లాడుతూ ఒక నాడు గురుకుల స్థానం అగ్రస్థానం అన్నారు. కానీ నేడు ఎంత దయనీయ స్థితిలో ఉందో మనందరం చూస్తున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ఆ నాటి ఆశ్రమ చదువులు జీవన సన్మార్గంలో నడుపుటకు ఉపయోగపడేదన్నారు. నేడు జీవించటానికి విద్య అనే విధంగా మారిందన్నారు.విద్యారంగం వ్యాపారంగా మారటం దురదృష్టకరమన్నారు.సకల వేదాల సారాంశాన్ని ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యా ప్రకాశానందగిరి స్వామి గీతా మకరందం పేరిట మనకు అందించారన్నారు.అలాంటి మహోన్నతాశాయాలతో ఏర్పడ్డ ఆశ్రమ పీఠాధిపతి కావటం తనపై ఆధ్మాత్మిక బాధ్యతను పెంచిందన్నారు. స్వామి రచనలను సామాన్యజనంలోకి తీసుకువెళ్లటానికి తన శక్తిమేరకు పని చేస్తామన్నారు. సామాన్యుల్లో కూడా ఆధ్మాత్మిక చింతన పట్ల చింత కల్గించే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ప్రచారాలు నిర్వహిస్తామని సంపూర్ణానందగిరి స్వామి వివరించారు.ఆశ్రమాల్లో నిత్య పూజలు ఆధ్మాత్మిక సభలు లోక కళ్యాణం కోసమే అని వివరించారు. జీవులనుసన్మార్గంలో నడపాల్సిన బాధ్యత ఆశ్రమాలపై ఉందని ఆయనవివరించారు. నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నోసమస్యలను ఆధ్యాత్మిక చింతనతోనే తొలగించవచ్చునన్నారు.అందుకే విపత్కర పరిస్థితిని తొలగించుటకు పూజలు జరగాలని పిలుపు నిచ్చారు.

ప్ర.: మీరు ఎలాంటి ప్రణాళికల్ని తీసుకోబోతున్నారు.

జ.: ఈఆశ్రమ వ్యవస్థాపకులు, తాజా మాజీ ఆశ్రమ పీఠాధిపతి సామాన్యులను చైతన్య పరచటానికి వారిలో ధార్మికత పట్ల నమ్మకం పెంపొందించుటకు ఎన్నో సభలు నిర్వహించారు. ముఖ్యంగా నేడు మన సమాజంలో విదేశీ సంప్ర దాయాల మోజులో కొట్టుమిట్టాడుతున్నారు. వారికి మన సంప్రదాయం ఏమిటి? మన సంస్కృతి ఎటువంటిది అనే అంశాన్ని విడమర్చల్సాన అవ సరం ఏంతైనా ఉందన్నారు. అందుకే తాము గ్రామాల్లో వాడల్లో కార్యక్రమాల్ని నిర్వహించుటకు గతంలో పెద్దలు అనుసరించిన విధానాల్ని ఆచరిస్తా మన్నారు.

ప్ర.: నేటి సమాజంలో ఆశ్రమాలపై ప్రజల అభిప్రాయమేమిటి?

జ.: ఆశ్రమాలపై వారి అభిప్రాయాలేలా ఉన్నా వారిని సన్మార్గంలో నడపాలన్నదే తన లక్ష్యం అన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి సమాజాన్ని విజ్ఞానంతోనే మార్చగలమే సూత్రంతో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారని ఆధ్యాత్మికచింతనతో శాంతి సౌభ్రాతృత్వం నెలకొల్పవచ్చునని నమ్మారు. ఆ మార్గాన్ని ఇటీవల విధులను విశ్రయించిన పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి ఆచరించారు.వారి పరంపరను కొనసాగిస్తూ నేటి యువతకు అవసరమైనరీతిలో అందించుటకు ప్రయత్నిస్తాను.

ప్ర.: ఈ రోజుల్లో అది సాధ్యమా?

జ.: ఎందుకు సాధ్యం కాదు? మనకు వ్యవస్థాపకులు అద్భుతమైన'గీతా మకరందాన్ని' అందించారు. దాన్ని బహుళ ప్రాచుర్యంలోకి తెస్తాం. గీతాసారాన్ని మరోసారి ఉద్యమంలో జనాల్లోకి తీసుకెళదాం. మన సమాజంలో ప్రజలు జీవన భృతి కోసం విద్యను అభ్యసిస్తున్నారు.కానీ వారిలో ఆధ్మాత్మికత ఇంకా మిగిలే ఉంది. దాన్ని వెలికి తీయాలంటే వారికి అర్థమయ్యే రీతిలో, భాషలో మనం ప్రచారానికి పూనుకోవాలి గీతను ప్రతి ఇంటిలో ఉండేలా చూడాలి. ప్రతి ఒక్కరు అభ్యసించే విధంగా తీర్చి దిద్దాలి. వారిలో నిగూఢంగా ఉన్న ఆధ్మాత్మికతను పదును పెట్టాల్సిన సమయం అసన్నమైంది.

ప్ర.: ఆశ్రమ అభివృద్ధి ఎలా చేపడతారు?

జ.: ఆశ్రమానికి ఎంతో మంచి పేరు ఉంది, వేలాది మంది భక్తులున్నారు. ఆశ్రమంలో ప్రతి రోజూ కార్యక్రమాలు నిర్వహించేందుకు పరిశీలిస్తాము. సంస్కృత విద్యను అందిస్తూ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కొనసాగిస్తున్న యోగ విద్యను నిర్వహిస్తూ ఆశ్రమానికి సంబందించిన కన్నప్ప కంటి ఆస్పత్రికి సంబంధించి అభివృద్ది చేసి సామాజిక సేవలో గుర్తింపు తీసుకురావాల్సి ఉంది. అందుకే స్వామి వారి ప్రచురణలకు మళ్ళీ జీవం పోస్తాం. ఇలా ఆశ్రమ సేవల్ని విస్తృతంచేస్తూ ముందుకు తీసుకెళదాం అని పేర్కొన్నారు.

# టిడిపి నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్టు దుర్మార్గం

## వైఎస్సార్సీ ఎమ్మెల్యేల అక్రమాలు వెలికితీస్తే అక్రమ అరెస్టు చేస్తారా: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** టిడిపి నేత కొమ్మాలపాటి శ్రీధర్ అరెస్టు దుర్మార్గమని ఏపి టిడిపి అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వైఎస్సార్సీ ఎమ్మెల్యేల అక్రమాలు వెలికితీస్తే అక్రమ అరెస్టు చేస్తారా జగన్‌రెడ్డి? పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఇసుకాసురరావుగామారి నదిలోని ఇసుకంతా బొక్కేస్తున్నారని ఆరోపించారు. అమరావతి మండలం, ముత్తాయపాలెం సమీపంలో నదిలోకి రోడ్డువేసి అక్రమంగా రోజూ వందలాది లారీల ఇసుకను అమ్ము కుంటున్నారన్నారు.జగన్‌రెడ్డి అండతో ఎన్జీటీ ఆదేశాలు సైతం ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేసి కోట్లుకొల్లగొడుతున్నారని విమర్శించారు. ఇసుక దొంగల్ని వదిలి ఇసుక మాఫియాను ప్రశ్నించిన టిడిపి నేతల్ని అరెస్టు చేయడం ఏంటి? పోలీసులను నిలదీశారు.పోలీసులే ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ నేతలు రాష్ట్రాన్ని దోచుకుంటుంటే మేం చేతులు కట్టుకుకూర్చోవాలా? శ్రీధర్‌ను వెంటనే పోలీసులు విడుదల చేయాలని,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎమ్మెల్యే శంకర్రావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**కొవ్వూరు, ఏప్రియల్ 9, ప్రభాతవార్త:** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో ఈ నెల 14వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పర్యటన ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితలు పరిశీలించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సీఎం కార్యక్రమానికి అనువుగా ఉన్న హెలిప్యాడ్ స్థలాన్ని బుద్దుడు జంక్షన్ సభావేదికను సత్యవతి నగర్ హోం మంత్రి క్యాంపు కార్యాలయం దగ్గరలో ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేరోజు వలంటీర్ వందనం కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా జాయింట్‌కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎం.పీ మార్గాని భరత్‌రామ్, ఏలూరు రేంజ్ డీఐజీ పాల్‌రాజు, మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్ 9,ప్రబాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను ఆదివారం నాడు ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సతి సమేతంగా శ్రీశైలంకు చేరుకున్నారు. వారికి రాజ గోపురం వద్ద ఇఒ ఎస్.లవన్న, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భ గణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవా లయాలను దర్శించుకుని పూజలు నిర్వహించు కున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేద పండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అంద జేసారు. తదుపరి ఇఒ లవన్న శేషవస్త్రులతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డు అందుకున్న సరయు లక్ష్మి

**యానం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానం అమెరికాలో చదువుతున్న బత్తిన సరయు లక్ష్మికి గోల్డ్ వాటర్ సర్వీస్ అవార్డును అందుకుంది. యానం కనకాలపేటకు చెందిన బత్తిన సరయు లక్ష్మికి 15 సంవత్సరాల వయసులో గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితుల్లో మెడికల్‌గా ప్రజలకు రాత్రనకా.. పగలనకా వాలంటీరీ సర్వీస్ అందించింది. ఈమె చేసిన సేవలు వైట్ హౌస్ దృష్టికి వెళడంతో అమెరికా ప్రెసిడెంట్ జోబైడన్ సంతకంతో గోల్డ్ వాలంటరీ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేశారు.

వార్త


అహంకారాన్ని నిర్మూలించడంలో ప్రార్థన ఎంతగానో ఉపకరిస్తుంది.

-వినోబాభావే

# నైతిక స్థైర్యం దెబ్బతీస్తున్న లీకేజి!


రష్యా కూటమి నుంచి వేరుపడిన తర్వాత స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై రష్యా తనప్రతాపాన్ని కొనసాగిస్తూనే ఉంది. పాశ్చాత్య దేశాలన్నీ ఒకవైపు రష్యా ఒక్కటే ఒకవైపు అన్న చందంగా వ్యవహరిస్తున్న రష్యాకు చైనా,పాకిస్థాన్ వంటి దేశాలు మినహా మరే ఇతర దేశాలు పెద్దగా కలిసిరాకపోయినా మాటవినని పక్షంలో ఉక్రెయిన్ విధ్వంసంతోపాటు అణుయుద్ధం తప్పదన్న సంకేతాలను కూడా పంపిస్తున్న రష్యా అధ్యక్షుడు ఇపుడు కీలకసమాచారాన్ని రాబట్టడంతో పాశ్చాత్య దేశాలన్నీ ఆందోళనకు గురవుతున్నాయి. దాదాపు ఏడాదికి పైబడి యుద్ధాన్ని కొనసాగిస్తున్న పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం కాదని తమ ప్రాంతాల్లో సైనికరక్షణకోసం ప్రతిఘటిస్తున్న సైనిక చర్యఅని చెపుతున్నా ముందు యుద్ధం తక్షణమే విరమించాలన్న ప్రతిపాదనకు మాత్రం ఆయన కలిసి రావడంలేదు. దీనికితోడు రష్యాలో పాక్ అప్పటి ప్రధాని ఇమ్రాన్‌పర్యటన, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పర్యటన వంటివి మరికొంత యుద్ధ సన్నద్ధతను రాజేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వారంలోనే అమెరికా, నాటో దళాలు అనుసరించ బోయే వ్యూహాలు, కీవ్‌కు చేయాల్సిన సాయం గురించి క్షుణ్ణంగా సమగ్రంగా సిద్ధంచేసిన ప్లాన్ లీక్ కావడంపై ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఒక వేళ లీక్ అయినా ప్రణాళికలను అప్పటికప్పుడు మార్చుకో గలిగే సత్తా ఈ దేశాలకు ఉంది. యుద్ధతంత్రాన్ని మార్చుకోగల సామర్థ్యం కూడా నాటోదేశాలకు ఉంది. అందువల్లనే పెద్దగా ఆందోళన చెందకపోయినా రష్యామాత్రం ఈ లీకేజి తమకు ఎంతో బలాన్నిచ్చిందని సంబరపడుతోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇది భద్రతా వైఫల్యమేనని అమెరికా రక్షణ రంగ విభాగం పెంటాగన్ వెల్లడించింది. ఈ వేసవిలో రష్యాపై దాడులుచేసే వ్యూహా లు, ఆయుధసామగ్రి సరఫరా, ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వంటి ప్రణాళికలున్నాయి. వీటిలో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా నాటో దేశాలు శిక్షణ ఇచ్చాయి. వీటికితోడు ఉక్రెయిన్‌కు 250యుద్ధట్యాంకులు, 350 మోటార్లు బిగించినబ్రిగేడ్లు కూడా అవసరమని గుర్తించారు. అత్యాధునికమైన హీమార్స్ ర్యాకెట్ వ్యవస్థల ప్రస్తావన కూడా ఉంది. ప్రస్తుతం ఉక్రెయిన్, నాటో దేశాల్లో ఈ లేకేజి కొంత నైతికస్థైర్యం దెబ్బతీస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అయితే ఈపత్రాల్లో ఉక్రెయిన్ బలగాలకు ఎక్కువ నష్టం,రష్యా బలగాలకు తక్కువనష్టం జరుగుతుందని చూపిస్తున్నట్లు గుర్తించిన కొన్ని నాటోదేశాలు ఈపత్రాల వ్యవహారం అంతా భూటకమని కొట్టిపారేస్తున్నాయి. మాస్కో తప్పుడు సమాచార వ్యాప్తిప్రయత్నాన్ని సూచిస్తున్నట్లుగా కూడా యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ఎటొచ్చీ ఆయుధ పంపిణీ, దళాలకు శిక్షణ,బెటాలియన్ బలాబలాలు ఇతర ప్రణాళికల పత్రాలను బట్టిచూస్తే ఉక్రెయిన్‌కు సాయం చేసే ప్రయత్నంలో అమెరికా నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రానున్న కాలంలో యుద్ధం ప్లాన్‌పత్రాల ప్రభావం బహిర్గతమైతే ఆ ప్రభావం అంచనాకు కూడా అందని విధంగా ఉంటుందని బైడెన్ యంత్రాంగాన్ని నాటోదేశాలు హెచ్చరిస్తున్నాయి. ఇటీవలికాలంలో తూర్పు ఉక్రెయిన్‌ప్రాంతంలో పట్టుసాధించేందుకు చేస్తున్న రష్యా ఆక్రమణల పర్వంలో పెద్దసంఖ్యలో సైనికనష్టం జరిగిందని ఆపత్రాల్లో ఉంది. సోషల్‌మీడియాలో వైరల్ అయిన ఈపత్రాల ప్రకారం చూస్తే ఇప్పటివరకూ ఈతూర్పు ఉక్రెయిన్‌లో 16వేలనుంచి 17500 మంది రష్యా సైనికులు చనిపోతే ఉక్రెయిన్ పరంగా 72వేలమందిసైనికులు చనిపోయినట్లు సూచించాయి. పెంటగాన్ అంచనాలుమాత్రం రష్యాపరంగానే ఎక్కువప్రాణనష్టం జరిగిందని తెలిపింది. ఉక్రెయిన్‌కంటే ఎక్కువ సంఖ్యలో సుమారు రెండులక్షల మందికిపైగా సైనికులు మృతిచెందారని అంచనావేసింది. అయితే ఈపత్రాలన్నీ భూటకమని, ఉక్రెయిన్,నాటోదేశాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు రష్యా అనుసరిస్తున్న కల్పిత సమాచార వ్యాప్తి కుట్రలో భాగమని యుద్ధనిపుణులు చెపుతున్నారు.అయినా కూడా పత్రాలు నిజమైనవా కావా?అయితే ఎలా లీక్‌అయ్యాయి? రష్యా చేతుల్లోకి ఎలా చేరాయి?ఎవరిహస్తం వీటిలోఉంది? ఎంతమేర నష్టం ఎదుర్కొనేప్రమాదం ఉంది?అన్న అంశాలపైఇపుడు పెంటగాన్ రక్షణ వ్యవహారాల పరిశోధన విభాగం దర్యాప్తును ప్రారంభించింది. అయితే రష్యా ఇలాంటి సోషల్ మీడియా పోస్టులతో గందరగోళం సృష్టిస్తుందని తమకు ముందునుంచీ తెలుసునని ప్రస్తుతం సమగ్రపరిశీలన జరుగుతోందని అమెరికా రక్షణశాఖ అధికారులు చెపుతున్నారు. ట్విట్టర్, టెలిగ్రామ్‌లలో మాత్రమే ఈ పత్రాలు పదేపదే వైరల్ అయ్యాయి. అయితే ఉక్రెయిన్ ఈపత్రాల ఆధారంగా రష్యాదళాలపై ఎప్పటినుంచి దాడులకు దిగుతుందన్నది కూడా నిర్దిష్టంగా ఈ పత్రాల్లో వివరించలేదని పెంటగాన్ చెపుతోంది. ఈకుట్ర, విషప్రచారం అంతా కూడా రష్యా అనుకూల ఛానళ్లు, మీడియాలోనే ప్రసారం అవుతోందని అందువల్ల ఆందోళన చెందాల్సిన పనిలేదని చెపుతోంది. తూర్పు ఉక్రెయిన్‌లోని భాఖుమట్ ప్రాంతంలోకి వచ్చిన రష్యాసైనికులను అడ్డుకునే క్రమంలోనే ఇరువైపులా అపార సైనికనష్టం జరిగిందని రష్యాకు తక్కువ నష్టం జరిగిందని చెప్పడంచూస్తే కావాలనే రష్యా ఇలాంటి పత్రాలతో నైతిక స్థైర్యం దెబ్బతీసే ప్రచారానికి దిగుతున్నదని నాటోకూటమి దేశాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని లేదా దండయాత్రను యుద్ధంగానే పరిగణించని పుతిన్‌నాజీల నిర్మూలనతోపాటు పాశ్చాత్యదేశాల ఉక్కుపిడికిలిలో ఉన్న ఉక్రెయిన్‌ను రక్షించడమే మా ప్రధాన కర్తవ్యం అని పేర్కొంటుండటంచూస్తే ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకు నేంతవరకూ పుతిన్‌కంటికి నిద్రపోయే పరిస్థితికూడా రాదనిస్పష్టం అవుతోంది.

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

పొరపాటును సమర్థించుకోవడాని కంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### విరబూసిన కాశ్మీరం

జమ్మూకాశ్మీర్‌లో 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసిన తర్వాత జమ్మూకాశ్మీర్ ముఖచిత్రమే మారిపోయింది. ఇప్పుడువేగంగా అభివృద్ధివైపు సాగుతోంది. భూతల స్వర్గంగా పేరున్న జమ్మూకాశ్మీర్ ఒకప్పుడు నిత్యం ఉగ్రవాదులు దాడులు, హింసాత్మక సంఘటనలతోఅట్టుడుకేది. కేంద్రప్రభుత్వం చొరవతో ప్రస్తుతం పారిశ్రామిక పెట్టుబడులు ఎక్కువగా వస్తుండడంతో క్రమేపీ ఉగ్రవాదం తగ్గి యువత అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఆప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల అమలు అవుతున్నాయి. విదేశీ పర్యాటకులు ఎక్కువగా వస్తుండడంతో పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందింది. ఇటీవలే కర్నాహ్‌సెక్టార్‌లో వాస్తవాధీన రేఖకు సమీపంలో శారదాదేవి ఆలయాన్ని కేంద్ర హోంమంత్రిఅమిత్ షా వర్చువల్‌గా ప్రారంభించారు. పాతసంస్కృతులు, సంప్రదాయాలు పునరుద్ధరణకు కృషి జరుగుతుంది.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### రైతుల ఉసురు తగులుతుంది!

రాష్ట్ర రాజధాని కోసం అమరావతి రైతులు అన్నీ రాజకీయ పార్టీలు అమరావతి రాజధానిగా ఆమోదించిన తర్వాతనే తమ భూములు ప్రభుత్వానికి దఖలుపరిచారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైకాపా ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, తాము అధికారంలోకి వస్తే అమరావతితోపాటు గుంటూరు, విజయవాడలను మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. అధికారంలోకివచ్చాక, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు చేయడం కోర్టు ఆదేశాలనుపట్టించుకోకుండా ఆధారరహిత ఆరోపణలతో కాలం వెళ్లబుచ్చటంతగదు. ఇప్పుడు వారిభూములను గత ప్రభుత్వం రూపొందించిన బృహత్తర ప్రణాళికకు విరుద్ధంగా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎక్కడో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలంటూ దుర్బుద్ధి నిర్ణయాలు చేయడం చట్ట విరుద్ధం.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కుక్కల దాడులపై చర్య

ఈమధ్యకాలంలో వీధికుక్కలు మనుషులపై క్రూరంగా దాడులు చేస్తున్నాయి. ప్రధానంగా చిన్నపిల్లల్ని ఎట్టి పరిస్థితుల్లో ఒంటరిగా బయటకు పంపకూడదు. అలాగే ప్రభుత్వం ఈ కుక్కలను మనుషులకు దూరంగా తీసుకెళ్లి వదిలేయడం మంచిది. అలాగని వాటికి సూదిలిచ్చి చంపేయడం సరైంది కాదు.

-ముక్కుపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

### రైతులను ఆదుకోండి

రాష్ట్రంలో వ్యవసాయరంగం ఉత్పత్తిసామర్థ్యం తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఖరీఫ్,రబీ కలుపుకొని 166.53 లక్షల టన్నులుమాత్రమే వస్తాయని రాష్ట్ర వ్యవసాయశాఖ అంచనాలు దురదృష్టకరం. ఆహార పంటల్లో ప్రధానమైన వరి ధాన్యం దిగుబడి కూడా తగ్గిపోతోంది. వాతావరణ పరిస్థితులతోపాటు తెగుళ్ల వలన మిర్చి,పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ ఉత్పాదకత తగ్గింది. ఆ మేరకు రైతులు నష్టాలు చవి చూస్తుండడం వలన వ్యవసాయరంగం క్షీణత ప్రారంభమయింది. ఈసారి ఖరీఫ్ నార్మల్‌లో నాలుగున్నర లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగు కాలేదు. రబీలో పది లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. బ్యాంకుల గణాంకాల ప్రకారం దాదాపుగా 40వేల మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. కొందరు అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎప్పటిలాగే టొమాటో సాగు చేసిన అప్పులకు తీవ్ర అప్పులే మిగిలాయి. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటామన్న ప్రభుత్వాల హామీలు నీటి మీద రాతలే అయ్యాయి.

-సి.హెచ్ ప్రతాప్, శ్రీకాకుళం

### గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి!

రాష్ట్ర ప్రభుత్వం వివిధపద్దుల కింద చెల్లించవలసిన బకాయిలు లక్ష కోట్ల రూపాయలు దాటిపోయాయి. బిల్లుల చెల్లింపులు జరగక అధికారపార్టీ కార్యకర్తలు, నేతలు గగ్గోలుపెడుతున్నారు. ఈ ప్రభుత్వం ఉండేది ఇంకా పది నెలలు మాత్రమే. ఎన్నికల ముందు ఆపద్ధర్మ ప్రభుత్వంలో ప్రభుత్వనిర్వహణ ఖర్చు తప్ప బిల్లుల చెల్లింపులు జరగవు. ఈ నేపథ్యంలో గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి. ముందుగా చెల్లింపులు లేని పక్షంలో చిక్కుల్లో పడతారు. ప్రభుత్వం తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో గుత్తేదార్లుకోర్టులచుట్టూతిరిగేదుస్థితినెలకొన్నవైనం మరువరాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రెపో రేటు పెంచడం సరికాదు

రిజర్వుబ్యాంకు వృద్ధిరేటు గాడిలో పెట్టేందుకు రెపోరేటులను ఇబ్బడిముబ్బడిగా పెంచుతూపోవడం సరికాదు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఏది కొనే స్థితి లేదు. అలాగే రేపోరేటు పెంచడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు వివిధ రకాల రుణాలు పొందేందుకు ఇబ్బందిపడుతున్నారు. కావున ప్రభుత్వం రెపోరేటు పెంచడం మానుకోవాలి. అలాగే బ్యాంకులలో ప్రజలు దాచుకున్న ధనానికి వడ్డీ శాతం పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆరోగ్య హక్కు బిల్లు సాహసోపేతం!

ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రం అద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ధి తెచ్చుకొని ఆదిశగా అడుగులు వేస్తాయనడంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకత ఉంది.



మన్నారం నాగరాజు

ఆరోగ్య హక్కు చట్టానికి సంబంధించిన అంశాలు ప్రస్తుతం రాజస్థాన్‌ను కుదిపేస్తున్నాయి. రాజస్థాన్‌లోని ప్రతి ఒక్కరికి ఆరోగ్యహక్కులను కల్పించేందుకు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఈబిల్లు తీసుకొచ్చింది. సామాన్యుడికి సకాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యం అందించాలన్నదే ఈబిల్లు ప్రాథమిక ఉద్దేశంగా అశోక్ గెహ్లాత్ సర్కారు వెల్లడిస్తున్నది. ఇటీవల కాలంలో ఆరోగ్య రంగానికి సంబంధించి వచ్చిన చట్టాల్లో అద్భుతమైనది ఇదొకటి. దీనిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. కరోనా తర్వాత ప్రతి ఒక్కరికి ఆరోగ్యం విలువ తెలుస్తున్నది. కానీ కేంద్రప్రభుత్వం పెద్దగా చేసిందేమి లేదు. అదే సందర్భంలో కాంగ్రెస్ నేతృత్వంలోని గెహ్లాత్ ప్రభుత్వం ఈ విప్లవాత్మకమైన అడుగు వేయడం సాహసోపేతం. అయితే ఈ బిల్లు చెబుతున్న కీలక అంశాలు ఏమిటంటే రాజస్థాన్ ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ప్రజలకు ఎమర్జెన్సీ వైద్యసేవలు ఉచితం. అంటే ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరంలేదు. పోలీసుల క్లియరెన్సులు అవసరం లేదు. వైద్యానికయ్యే ఖర్చులు, వైద్యపరీక్షల ఖర్చులూ ఏమీ ఉండవు. ఆస్పత్రులకు వెళ్లేందుకు వచ్చేందుకు కూడా ఉచితంగానే ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించాలి. ఇలాంటి ఉచిత వైద్యసేవలను ప్రజల హక్కుగా మారుస్తూ ఆరోగ్య హక్కు బిల్లుని మార్చి21న రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదించింది. లాంఛన ప్రాయరాజ్యాంగ ప్రక్రియ మరికొంత సాగనుంది. ఉచిత వైద్యసేవలను పౌరుల హక్కుగా అందిస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలతోపాటు మందులు, దయాగ్నస్టిక్ సేవలు, వైద్య పరీక్షలు, ఉచితం. గతేడాది సెప్టెంబరులో ఆరోగ్యహక్కు చట్టానికి సంబంధించిన బిల్లుని రాజస్థాన్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. దీనిపై అభ్యంతరాలు రావడంతో బిల్లుని సెలక్ట్ కమిటీకి పంపించారు. తర్వాత ఎన్నో సవరణలు జరిగాయి. చివరగా2023 మార్చి 21న రాజస్థాన్ అసెంబ్లీ బిల్లుని ఆమోదించింది. అయితే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ప్రైవేట్ వైద్యులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తున్నారు. ఆరోగ్యహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీళ్లకు దేశవ్యాప్తంగా వైద్యులు మద్దతు తెలుపుతున్నారు. భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్‌అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లో సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టంచేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు. గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు. ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి దీని పరిధిని విస్తరించారు. అయితే ఇప్పటికే విద్యాహక్కు చట్టం ఆహార భద్రత చట్టం అమలులో ఉన్నాయి. కానీ ఏరాష్ట్రం కూడా ఆరోగ్యహక్కు చట్టాన్ని ప్రవేశ పెట్టలేదు. ఆ ప్రయత్నం మొదటిసారి రాజస్థాన్ ప్రభుత్వంచేసింది. అయితే ఇది రానున్న ఎన్నికల కోసం హడా విడిగా ఆమోదించిన బిల్లు అనిప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం తొందరపాటుతనంతో బిల్లుని చాలా బలహీనంగా మార్చారని కొందరు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, దాని అనుబంధ సంఘాలు, సంస్థలన్నీకూడా ఈ బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళనచేస్తున్నాయి. ఐఎంఏ పిలుపు మేరకు మార్చి 27న రాజస్థాన్ అంతటా ప్రైవేట్ వైద్యులు బ్లాక్ డే పాటించారు. వైద్యసేవలను నిలిపివేస్తూ ప్రైవేట్ వైద్యులంతా బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఇదొక క్రూరమైన చట్టం. ఈ బిల్లుని మేము సమర్థించలేం. ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి. మా డిమాండ్లను పట్టించుకోవాలి. ఈ బిల్లులో ఎమర్జెన్సీ సేవలంటే



ఏమిటో వివరించలేదు. రీయింబర్స్‌మెంట్ మాత్రమే కాదు ఇంకా అనేక సమస్యలను ప్రస్తావించలేదు. అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్‌కుమార్ అగర్వాల్ అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వైద్యుల నిరసనలతో రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. లక్షల మంది ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడ్డారు. వైద్యసేవలకు అంతరాయం కలిగించాలనేది మా ఉద్దేశంకాదు. రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేయడం మాకు ఇష్టంలేదు. కానీ వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను బతకనివ్వాలికదా. మా మనుగడే కష్టమైతే ఇంక సేవలు ఎలా అందిస్తాం? ప్రజలను ఇబ్బంది పెట్టే ఆలోచన మాకు లేదు అని ఆయన స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యసేవలు అందించే బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆభారాన్ని తమపైన పెట్టే ప్రయ త్నం చేస్తోందని, ప్రైవేట్ వైద్యులు విమర్శిస్తున్నారు. ప్రజలకు ఆరోగ్యాన్ని హక్కుగా అందించడం మంచిదేకానీ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలను,ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపర్చకుండా, ఉచిత వైద్యసేవల భారాన్ని తమపైన వేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రైవేట్ వైద్యులు స్పష్టంచేస్తున్నారు. అయితే ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ మంత్రి ప్రసాది లాల్ మీనా స్పష్టంచేశారు. ఈ బిల్లులోని అనేక అంశాలువాస్తవంగా అమలుచేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం వెనుక్కు తగ్గని పరిస్థి తుల్లో ప్రైవేట్ వైద్యులు రాజస్థాన్ నుంచి వలసవెళ్లే పరిస్థితి ఎదురవుతుందని డాక్టర్ శరద్ అగర్వాల్ హెచ్చరించడం దారుణం. లాభాలు తగ్గిపోతాయనే ప్రైవేట్ వైద్యులు ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారా? కార్పొరేట్ ఆస్పత్రుల లాభాలు తగ్గిపోతాయనే భయంతోనే ప్రైవేట్ వైద్యులు, ప్రైవేట్ ఆస్పత్రుల జమాన్యాలు ఇటువంటి చట్టాలను,పథకాలనూ, వ్యతిరేకిస్తారని సామాజిక కార్యకర్తలు సైతం తీవ్రంగా విమర్శించారు. గడిచిన పది పదిహేనేళ్ల నుంచి గమనిస్తే ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్‌వైద్యుల లాభాలు గణనీయంగా పెరుగుతూనేఉన్నాయి. హెల్త్‌కేర్‌ని హెల్త్‌కేర్ బిజి నెస్‌గా మార్చేశారు. కాబట్టి ఇలాంటి నిర్ణయాలు ఎప్పుడు తీసుకున్నా వాటిని వీళ్లంతా వ్యతిరేకిస్తూనే ఉంటారని సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానించారు. ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యసేవల విషయంలో ధరల నియంత్రణ కూడా ఈ బిల్లు పరిధిలోకి తేవాలి. ప్రస్తుతం ఈ బిల్లు చాలా బలహీనంగా ఉంది. దీనిని ప్రభావవంతమైన బిల్లుగా మార్చాల్సిన అవసరం ఉంది. దానికోసం నేషనల్ అలయన్స్ ఫర్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరపున ఇప్పటికే మేముకొన్ని సవరణలను సూచించామని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లులో ప్రైవేట్ ఆస్పత్రులు అందించాల్సిన ఉచితవైద్య సేవలకు డబ్బుచెల్లించే రీయింబర్స్‌మెంట్ విషయంలో క్లారిటీ లేదు. ఆ డబ్బు ఎవరు, ఎప్పుడు ఎలా చెల్లిస్తారనే అంశాలను బిల్లులో ప్రస్తావించలేదు. దీనికి అవసరమైన బడ్జెట్ ప్రస్తావన కూడా జరగలేదు. దీనిపైనా ప్రైవేట్ వైద్యులు ఆందోళనచేస్తున్నారు. ఈ చట్టాన్ని కొన్ని ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసి చూడాలంటూకొందరు డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చిరంజీవియోజన, ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాల కింద ఉచిత వైద్యసేవ లకుగాను ప్రభుత్వాలు వైద్యులకు డబ్బుచెల్లింపులు చేస్తున్నాయని, కాబట్టి రీయింబర్స్‌మెంట్ అనేది సమస్యకాదని సామాజిక కార్యకర్తల అభిప్రాయం. ఉచిత వైద్య సేవలను అమలు చేసే ప్రక్రియను మానిటర్ చేసేందుకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో అధికా రులను నియమించాలి. ఎవరైనా ఉచితంగా వైద్యం చేయడానికి నిరాకరిస్తే ఫిర్యాదు చేయవచ్చు. ఆ ఫిర్యాదులని సదరు జిల్లా అధికారి నెలరోజుల్లోగా పరిష్కరించాలి. ఎలాంటి చర్యలు తీసు కున్నారో నెలరోజుల్లోపు వెల్లడించాలి. అలా చేయకపోతే ఆ ఫిర్యాదు రాష్ట్రస్థాయి అధికారికి చేరుతుంది. అయితే ఈ ప్రక్రియవలన ప్రైవేట్ వైద్యులపై ఒత్తిడి పెరుగుతుందని భయపడే పరిస్థి తుల్లో వాళ్లు పనిచేయాల్సి వస్తుందని దీనిని వ్యతిరేకిస్తున్నారు. వైద్యులపైన రాజకీయ నాయకుల ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని ప్రైవేట్ వైద్యులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నమోదైన ఫిర్యాదులను ఎవరు పరిశీలిస్తారు? వాటిని చూసేందుకు ఎవరెవరికి అనుమతి ఉంటుందనే దానిపైనా స్పష్టత లేదు. ఇది వ్యక్తి గత గోప్యత హక్కును ఉల్లఘించడమేనని మరికొందరు అంటున్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రంఅద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ధి తెచ్చుకొని ఆదిశగా అడుగులువేస్తాయనడంలో ఎటువంటిసందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకతఉంది. ●

# వ్యవసాయానికి దిక్సూచి తెలంగాణ!

మోటె చిరంజీవి

ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో బీడు వాడిన భూములు, సాగు చేయబడని భూములు ఉండేవి. నీళ్ల లేక, విద్యుత్తు లేకపంటలు పండక రైతులు అరిగోశ పడేటోల్లు. స్వరాష్ట్రం సాధించుకున్నాక తెలంగాణ రాష్ట్రంలో రైతుల రూపు రేఖలు మారిపోయాయి. సాగు విస్తీర్ణం పెరిగింది. భూగర్భజలాల కోసం, వాటి పెరుగుదల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. చెరువులను మరమ్మత్తులు చేసి, పూడికలు తీసి, నీటి నిల్వను పెంచడం జరిగింది. బీడుపడ్డ భూములన్నీ సస్యశ్యామలమయ్యాయి. పచ్చటి తివాచీ పరిచినట్టుగా, యేడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. రైతులు, వ్యవసాయం చేసే వాళ్లకు సహాయం చేయడం కోసం, సాగు విస్తీర్ణం పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు, ప్రణాళికతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాలు రైతును రాజుచేశాయి. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గడచిన యేడేళ్లలో ఏకంగా 117శాతం సాగు వృద్ధిజరిగింది. తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగుకాగా 2020-21 అది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే గడిచిన ఏడేళ్లలో 72.52లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగు ప్రాజెక్టులు, చెరువుల పూడికకు మిషన్ కాకతీయ, నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి. సాగు నీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18.25లక్షల ఎకరాలు,




సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టు ద్వారా 5.58లక్షల ఎకరాలు, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షలఎకరాలు, జవహార్ నెట్టెంపాడు ద్వారా రెండులక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఇవేకాకుండా పాలమూరు రంగారెడ్డి దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 16లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. 5,349 కోట్లతో రాష్ట్రంలోని అనేక చెరువులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన కాలంలో 8.93 టిఎంసిల నీటిని నిల్వచేసి 15.05లక్షల ఆయకట్టుకు నిరంధించింది. రూ.3,850 కోట్లతో 1200 చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్‌డ్యామ్‌లో నిర్మాణం పూర్తయింది. 562పనులు చివరి దశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద20.35 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రాజెక్టులు విస్తారమైన వర్షాలతో పాటు హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం హరితవనంగా మారింది. తద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమై భూభాగంజలమట్టం 4.14 మీటర్లుపైకి పెరిగింది. తెలంగాణ రాష్ట్రం రైతులకు ఒక ఎకరానికి 5000చొప్పున వానాకాలం ఎండాకాలం కలిపి రూ. పది వేలు, రైతుబంధు, రైతులు అనివార్య కారణాల వల్ల చనిపోతే రూ.ఐదు లక్షలతో రైతుబీమా ఇస్తుంది. ఇదేకాకుండా 24 గంటల కరెంటు ఇస్తూ రైతుల కష్టాలను తీర్చుతుంది. రైతులకు కావలసిన పనిముట్లు పరికరాలు,ఎరువులను, విత్తనాలను,పామాయిల్ వంటి పలురకాలమొక్కలను సబ్సిడీలో రాయితీలుకల్పిస్తూ రైతుకు అన్నివిధాలుగా ప్రభుత్వం నుండి సహాయసహకారాలు అందిస్తుంది. అందుకే దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ రాష్ట్రం. ●

# రెండు పార్టీల కొట్లాటలో కాంగ్రెస్‌కు లాభమెంత?

శ్రీనివాస్ గుండోజు

తెలంగాణ భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతాపార్టీ మధ్య రాజకీయం రోజురోజుకూ వికృత రూపం సంతరించుకుంటూ వారి చేష్టలతో వారి పార్టీలకున్న జనాదరణ రోజురోజుకూ వారంతట వారే తగ్గించుకున్నట్లవుతోంది. రాజకీయాలు చేసే వ్యక్తులకు మాత్రమే వారి వ్యూహాలు తెలిస్తే పెద్దనష్టం ఉండదు. కానీ ఆ వ్యూహాలు పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్టుగా ఉంటే మొదటికే మోసం కావచ్చు. ఇందుకు ఉదాహరణలుగా ఇరు పార్టీలు ఒక ఒప్పందం ప్రకారమే ఢిల్లీ లిక్కర్ స్కామ్ అప్డేట్స్ కనుమరుగయ్యేలా చేశాయని, ఆ తరువాత టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం మీడియాలో కనుమరుగయ్యేలా, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం అందుకు కారకులుగా నువ్వంటే నువ్వు అని ఇరు పార్టీల వారు కొట్లాటలకు దిగుతూ అరెస్టుల దాకా వివాదాలను ఈడ్చడం లాంటి వ్యూహాత్మక అడుగులు ప్రజలు పసిగడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత వ్యవహారాన్ని కనుమరుగు చేయడానికి మరో వివాదాన్ని తీసుకొస్తారా? అంటూ ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతుండడం ఇందుకు నిదర్శనం. ప్రజల వాదనకు ఉదాహరణలుగా చెప్పుకోవాల్సిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు ఈడి నిందితురాలిగా పేర్కొని, కేటిఆర్, హరీష్‌రావుల ఢిల్లీ టూర్ అనంతరం కవిత పేరును తమ జాబితాలో నిందితురాలు నుండి అనుమానితురాలిగా సవరించింది ఈడి. కవిత విచారణను నీరుగార్చే విధంగా వ్యూహాత్మకంగా రోజురోజుకూ లిక్కర్ స్కామ్ అప్డేట్స్‌ను ప్రజల ముందు కనుమరుగు అయ్యేలా మీడియాలో స్కామ్‌కు సంబంధించిన న్యూస్ ప్రాముఖ్యత తగ్గించుకుంటూ కవిత లిక్కర్ స్కామ్ విషయాన్ని అంతర్థానం అయిపోయాయి. ఇందుకు కారణం ఇరు పార్టీలు రాజకీయ ఎత్తుగడలా? లేక యాధృచ్ఛికంగానే అలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నాయా? అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం ఇది ఇరు పార్టీల వ్యూహాత్మక ఎత్తుగడల్లో భాగమే అనే చర్చ కొనసాగుతోంది. ఇక టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారానికి వస్తే ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా సెన్సషనల్ న్యూస్‌గా మొదట దీని చుట్టే పత్రికా కథనాలు, విశ్లేషణలు జరిగాయి. ఇరు పార్టీల నడుమ విమర్శలు, ప్రతివిమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి కేసు విచారణను బిఆర్ఎస్ ప్రభుత్వం సిట్‌కు అప్పచెప్పేయడం, కాదు సిట్టింగ్ జడ్జితో సిబిఐ విచారణకు ఆదేశించాలని బిజెపి పట్టుబడటం జరిగింది. తరువాత బిజెపి ఆ విషయం గురించి అంతగా పట్టించుకోకపోవడం మనం గమనించవచ్చు. ఫలితంగా ఆ వివాదం మీడియాలో కనుమరుగైంది. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి




కేసు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా బయటపడకముందే పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయం ప్రస్తుతం తెరమీదకి వచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వ డొల్లతనాన్ని మరోమారు బయటపెట్టింది. అయితే ఈ వరుస ప్రశ్నపత్రాల లీకేజి విషయంలో కుట్ర రాజకీయాలు జరిగాయని బిజెపి నేతలను బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనం అంటూ బిజెపి నాయకులు ఇరువురూ తీవ్రస్థాయిలో విమర్శలకు దిగడం,పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన వ్యక్తి అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి నేతలతో దిగిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారడం, అనంతరం పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి కేసుల్లో సూత్రధారిగా భావించి బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం చకచకా జరిగిపోయాయి. అయితే ప్రశ్నపత్రాల లీకేజి ప్రధాన నిందితుడు ఇరుపార్టీల నేతలతో దిగిన ఫొటోలు వైరల్‌గా మారడంతో మరోమరు ప్రజలు ఈ లీకేజీ వ్యవహారం ఇరుపార్టీల వ్యూహంలో భాగమే అనే అభిప్రాయాలు వ్యక్తపరిచేలా పరిస్థితులు తయారయ్యాయి. అయితే ఈ వరుస వివాదాలు ఇరు పార్టీల వ్యూహాలలో భాగమా? లేదా యాధృచ్ఛికంగా చోటు చేసుకున్నవేనా? అనే ప్రశ్నలకు జవాబు లేకపోయినప్పటికీ కవిత లిక్కర్ స్కామ్, టిఎస్పిఎస్సీ, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయాలు బిఆర్ఎస్‌కు ఖచ్చితంగా తలవంపులు తెచ్చే అంశాలైనప్పటికీ కిందపడ్డా తమదే పైచేయి అనే రీతిలో బిజెపి విమర్శలపై ఎదురుదాడికి దిగుతూ ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ తన ఉనికిని నిలుపుకుంటూ యుద్ధంచేస్తోంది. అయితే సామాన్య ప్రజలుమాత్రం ఈ విషయాలలో బిఆర్ఎస్ పాత్ర ఎంత విశ్వసనీయమైనదో ఒక స్పష్టతతోనే ఉంటున్నట్లు కనిపిస్తోంది. ఇక బిఆర్ఎస్‌ను ప్రజాక్షేత్రంలో దోషిగా నిలపాలని చేసే ప్రయత్నాల్లో బిజెపి బోల్తాపడుతూ తాము సైతం ప్రజాక్షేత్రంలో దోషిగా నిలవాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇందుకు ఉదాహరణగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టనే భావించవచ్చు. ఇలా ఒకరిపై ఒకరు బురదజల్లుకునే రాజకీయ క్రీడలో బిఆర్ఎస్, బిజెపి రెండూ పోటీపడుతూ ప్రజాక్షేత్రంలో దొందూదొందే అన్నట్టుగా అభాసుపాలు అవుతున్నాయని చెప్పవచ్చు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ క్రీడ మూలంగా ప్రజలు ఆ రెండు పార్టీలకు దూరమై మూడో ప్రత్యామ్నాయంవైపు తమదృష్టి సారించే అవకాశాలున్నందున రాష్ట్రంలో ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోగలిగితే ఓటుబ్యాంకు కలిగిన కాంగ్రెస్‌కు ఈ పరిణామాలు మంచి మైలేజి ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్ శక్తివంచన లేకుండా సద్వినియోగం చేసుకోగలిగితే తద్వారా రాబోయే ఎన్నికల్లో అధికస్థానాలు కైవసం చేసుకోవచ్చు. కానీ వర్గపోరుతో సతమతమవుతూ, కొందరు నాయకుల ఊకదంపుడువివాదాల వ్యాఖ్యాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ ఇలాంటి కలిసొచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందని భావించగలమా? ఏదిఏమైనా బిఆర్ఎస్, బిజెపిల మధ్యచోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు సామాన్య ప్రజలను విసుగెత్తిస్తున్నాయనడంలో సందేహమే లేదు. మరి ఈ రెండు పార్టీలపై సామాన్య ప్రజల విసుగును కాంగ్రెస్ ఎంతమేర తమకు అనుకూలంగా మలచుకుంటుందో సమీప భవిష్యత్తులో తేలిపోతుంది. ●

## ఫేక్ న్యూస్ కట్టడికి నిబంధనల సవరణకు యత్నం


కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** తప్పుడు వార్తలను కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వంప్రయత్నిస్తోందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఫేక్ న్యూస్‌ను గుర్తించేలా ప్రస్తుతమున్న నిబంధనలను సవరించేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. నిబంధనలను అమలు చేయడానికి ముందు అనేక చర్చలు జరగాల్సి ఉన్నప్పటికీ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రిజిజు..తప్పుడు వార్తల కట్టడికి కేంద్రం పని చేస్తోందన్నారు. నకిలీ లేదా తప్పుడు వార్తలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని నిర్మూలించాలంటే సుదీర్ఘ ప్రక్రియ అవసరం. ప్రస్తుతం ఆ పనిమీదే ఉన్నామని రిజిజు తెలిపారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల సవరణకు సంబంధించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ప్రకారం నకిలీ లేదా తప్పుదోవ పట్టించే ఆన్‌లైన్ కంటెంట్‌ను గుర్తించేందుకు ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికుంటుంది. ఆ యూనిట్ ద్వారా ఫేక్ న్యూస్‌గా తేలిన వార్తలను ఆయా సోషల్ మీడియా సంస్థలు తొలగించాలి. లేదంటే వాటిపై చర్యలు తీసుకుంటారు. ఎన్నిక ల్లో బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాల మధ్య ఐక్యత అవసర మని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పిలుపు నివ్వడంపై రిజిజు స్పందించారు. తమ ప్రభుత్వం బలంగా ఉన్నదనే విషయాన్ని ఆయన ప్రకటన రుజువు చేస్తోందని రిజిజు అన్నారు. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రశ్నించగా నిర్ణీత సమయంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.

## సిఆర్‌పిఎఫ్ పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలి

### అమిత్‌షాకు తమిళనాడు సిఎం స్టాలిన్ లేఖ



**చెన్నై, ఏప్రిల్ 9:** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగ నియామకపరీక్ష కేవలం ఇంగ్లీష్, హిందీలో నిర్వహించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం లేకపోవడం వివక్షాపూరితమని విమర్శించారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు కేవలం ఇంగ్లీష్, హిందీల్లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. దాంతో, మా రాష్ట్రానికి చెందిన అభ్యర్థులకు మాతృభాషలో పరీక్ష రాసే అవకాశం లేకుండా పోతోంది. ఇది ఏకపక్షంగా ఉండటమే కాకుండా వివక్ష చూపించడమే అని అమిత్‌షాకు రాసిన లేఖలో స్టాలిన్ పేర్కొన్నారు. ఈ రకమైన పరీక్ష నిర్వహణతో అభ్యర్థులు ప్రభుత్వఉద్యోగాలకు దూరం అవుతారని, ఇది రాజ్యాంగం హక్కును వ్యతిరేకమని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకుని, తమిళంతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ పరిధిలోని సిఆర్‌పిఎఫ్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలో మొత్తం 9212 కానిస్టేబుల్(టెక్నికల్, ట్రేడ్స్‌మ్యాన్) ఖాళీలున్నాయి. పదోతరగతి, ఐటిఐ ఉత్తీర్ణులైన పురుష, మహిళాఅభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 25. ఎంపికైన అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.



## అయోధ్య రామాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

**అయోధ్య, ఏప్రిల్9:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీసులు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయాన్ని సందర్శించారు. ఆదివారం వారు రామ్‌లల్లా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, వందలాదిమంది శివసేన కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించాలన్న శివసేన వ్యవస్థాపకుడు బాల్‌థాక్రే కలను ప్రధాని మోడీ పూర్తి చేస్తున్నారన్నారు. అనంతరం సరయూనదివద్ద మహా హారతిలో పాల్గొన్నారు. మహారాష్ట్ర తరఫున మందిరానికి టేకును విరాళంగా ఇవ్వనున్నారు. ఏక్‌నాథ్‌షిండే అయోధ్యను గతంలోనూ సందర్శించారు. 2020 మార్చిలో మరోసారి అయోధ్యకి వెళ్లారు. గతేడాది జూన్‌లో కూడా షిండే అయోధ్యను సందర్శించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5356, మృతులు 10

### దేశంలో బాధితులు 4,47,56,616

**ప్రభవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 5356 కేసులు నమోదయ్యాయి.మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,56,616కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,92,837మంది కోలుకోగా 32,814 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,49,141కి చేరగా,79,96,323 మంది వరకు కోలుకున్నారు.1,48,458మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,48,060కి చేరింది.అందులో 67,64,839మంది కోలుకున్నారు.71,647మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,79,579కి చేరింది. అందులో 40,37,506 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,98,649కి చేరింది.అందులో 35,58,896 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

### అవినీతిపై ఆందోళనకు పైలట్ ప్రకటన
### ఎన్నికలకు ముందే రాజస్థాన్‌లో మళ్లీ అంతర్యుద్ధం



**జైపూర్, ఏప్రిల్ 9:** ఎన్నికలు సమీపిస్తున్న రాజస్థాన్‌లో మరోసారి అధికార పార్టీలో కాంగ్రెస్ లుకలుకలు పెరిగిపోయాయి. అసమ్మతినేతగా ముద్రపడిన సచిన్ పైలట్ తన ప్రత్యర్థి ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై బహిరంగంగానే విమర్శల దాడిని ప్రారంభించారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై తాను ఒకరోజు నిరసన దీక్ష నిర్వహిస్తానని మంగళవారం ఈ దీక్షకు ఉపక్రమిస్తున్నట్లు ప్రకటించారు. 45యేళ్ల సచిన్‌పైలట్ గెహ్లోత్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపించాలని, ప్రత్యేకించి గతంలో వసుంధరరాజే బిజెపి ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ప్రజల్లో నమ్మకం పెంచాలని, 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎక్స్‌జ్ మాఫియా, అక్రమమైనింగ్, భూఆక్రమణలు, లలిత్‌మోడీ అఫిడవిట్‌కేసుల్లో విచారణకు ఆదేశించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఎన్నికలకు కేవలం ఏడునెలలు మాత్రమే ఉన్న తరుణంలో ప్రత్యర్థులు గత ప్రభుత్వంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయిందన్న విషప్రచారంచేసే అవకాశం కూడా ఉందని అందువల్లనే వెనువెంటనే చర్యలు ప్రారంభించాలని తద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో నైతికస్థైర్యం నింపినట్లవుతుందని మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని నిరూపించినట్లవుతుందని పైలట్ పేర్కొన్నారు. గతంలో అశోక్‌గెహ్లోత్ వసుంధర రాజేను అవినీతిపై విమర్శిస్తూ, ఆమె చేసిన పరిపాలన వైఫల్యాలపై చేసిన వీడియోలను కూడా ప్రదర్శించారు. ఎందుకు ఈ విషయంలో విచారణకు ఆదేశించలేదని ఆయన పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద గత బిజెపి ప్రభుత్వంలో అవినీతి భారీ ఎత్తున కొనసాగిందనడానికి ఆధారాలున్నా ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ వాగ్దానాలను అమలుచేయకుండా ఎన్నికల్లోకి వెళ్లలేమని, మన వద్ద సాక్ష్యాలున్నాయని, అందుకు అనుగుణంగా ముందుకువెళ్లాలని విచారణ జరిపించాలని, ఎన్నికలకు వెళుతున్న మనం ఎన్నికల నియమావళి విడుదల కాకముందే విచారణకు ఆదేశించి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పైలట్ పేర్కొన్నారు. రాజస్థాన్ పార్టీ వ్యవహారాలపై పార్టీ నాయకత్వానికి ఎన్నో సూచనలు ఇచ్చానని, వాటిలో ఒకటి అవినీతిపై విచారణకు ఆదేశించడమేనని, ఇపుడు మన ప్రభుత్వం అని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని, దీని వల్లప్రజలకు మనపై నమ్మకంపెరుగుతుందని కూడా చెప్పానన్నారు. పైలట్ గెహ్లోత్‌లమధ్య సుదీర్ఘకాలంగా నడుస్తున్న అంతర్గత కుమ్ములాటలకు పరాకాష్టగా ఇపుడు పైలట్ దీక్షా నిరసనలు నిలుస్తున్నాయి. 2018 ఎన్నికల తర్వాత పైలట్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రి పదవిని చెరి సమం కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మొదటి అర్ధభాగం గెహ్లోత్‌కు ఇచ్చిన తర్వాత మిగిలిన సంవత్సరం పైలట్‌కు ఇవ్వకపోవడంతోనే అంతర్యుద్ధం మొదలయింది. రెండేళ్ల తర్వాత 2020లో పైలట్ డిప్యూటీ సిఎం పదవి నుంచి ముఖ్యమంత్రిగా పదోన్నతి ఇవ్వాలని పట్టుబట్టారు. ఢిల్లీకి సమీపంలోని ఒక రిసార్టులో 20 మంది ఎమ్మెల్యేలతో శిబిరం కూడా నిర్వహించారు. గెహ్లోత్ నుంచి సిఎం పదవి తనకు ఇవ్వని పక్షంలో తాను పార్టీనిసైతం ఉల్లంఘిస్తానని హైకమాండ్‌కు హెచ్చరికలు జారీచేసారు. అయితే పైలట్ తిరుగుబాటు విఫలం కావడంతో ఆయన్ను డిప్యూటీ సిఎంగాను రాజస్థాన్ పిసిసి అధ్యక్షుడిగా కూడా హైకమాండ్ తొలగించింది. గత యేడాది మరోసారి ఇదే అస్త్రం తెరపైకి రాగా గెహ్లోత్ ఈసారి తన పట్టును నిరూపించుకుని పైలట్‌కు ఇచ్చే ప్రశ్నే లేదని స్పష్టంచేసారు. అయితే తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, ముఖ్యమంత్రిగా రెండూ కొనసాగుతానని చెప్పడంతో కేవలం ఎఐసిసికి మాత్రం ఉండలేనని చెప్పడంతో సోనియా వెనక్కు తగ్గారు.

# దేశంలో పెరిగిన పులులు

### ప్రస్తుతం 3167 ఉన్నట్లు ప్రధాని మోడీ వెల్లడి
### ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవంలో ప్రధాని



**మైసూరు, ఏప్రిల్ 9:** భారత్‌లో పులుల సంఖ్య గడచిన నాలుగేళ్లలో 200 పెరిగాయి. మొత్తంగా గత ఏడాది చివరినాటికి 3167 ఉన్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ప్రధాని వెల్లడించిన గణాంకాలప్రకారం 2006లో చిరుతలు 1411 మాత్రమే ఉన్నాయి. 2010లో ఆ సంఖ్య 1706కి పెరిగింది. ఆ తర్వాత 2014 లో 2226, తర్వాత 2018లో 2967, ఆపై 2022లో 3167కి పెరిగినట్లు తెలిపారు. ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రారంభ సదస్సులో ప్రధాని ఈ గణాంకాలను విడుదలచేసారు. ఈసందర్భంగా అమృత్‌కాల్‌కా టైగర్ విజన్ బుక్‌లెట్ ఆవిష్కరించారు. రానున్న 25 ఏళ్లలో పులుల సంరక్షణకు తీసుకునే చర్యలు, ప్రణాళికలను వీటిలో వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ అనేది ఇపుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యతల్లో ఒకటి అని ఇంటర్నేషనల్ బిగ్‌క్యాట్ అలయన్స్ ఇందుకు మరింత సహకారం ఇస్తున్నదన్నారు. పెద్దపులల సంరక్షణకు ఈ అలయన్స్ మరింత కృషిచేస్తున్నదన్నారు. దశాబ్దకాలంక్రితంవరకూ చిరుతపులులు అంటే ఎంతో ఆసక్తిగా ఉండేదని, వీటిని ఇపుడు నమీబియా, దక్షిణాఫ్రికాలనుంచి భారత్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. భారత్‌లో వన్యప్రాణుల సంరక్షణ అనేది మన సంస్కృతిలో భాగమని పర్యావరణం, ఆర్థికవ్యవస్థలమధ్య సమస్యలు లేకుండా సమన్వయం జరుగుతున్నదన్నారు. 2019లో ప్రధానిమోడీ అం తర్జాతీయంగా ప్రపంచ నాయకులకు పిలుపునిస్తూ ఆసియాలో వన్యప్రాణులను చంపడం, వాటిపై వ్యాపారాలు చేయడాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఇందుకోసమే భారత్ ఐబిసిఎను ప్రారంభించింది. ప్రపంచంలోని ఐదు పెద్ద పిల్లులు అంటే పెద్ద పులులు పులి, సింహం, చిరుత, మంచుచిరుత, పూమా, జాగ్వార్, చీతాలు వంటి వాటిని సంరక్షించడానికి ఈ అలయన్స్ కృషిచేస్తోంది. 1973లో ప్రాజెక్టు టైగర్‌ను భారత్‌ప్రారంభించింది. పులుల సంరోణకోసం ఈ కార్యాచరణ అమలుకు వచ్చింది. 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వుల్లో ఈ ప్రాజెక్టు టైగర్ కొనసాగుతోంది. 75వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53 టైగర్ రిజర్వులు కొనసాగుతున్నాయి.

ఇందులో భాగంగానే ప్రధానమంత్రి బండిపూర్ టైగర్‌రిజర్వులో కొంతసేపు గడిపారు. జీపుసఫారీలో వన్యప్రాణుల జీవనశైలిని, జీవన వైవిధ్యం, ప్రకృతి సౌం దర్యాలను ఆస్వాదించారు.

# తమిళనాట చౌకడిపోల్లో ఇకపై ఇ-సేవలు

**చెన్నై, ఏప్రిల్ 9:** రాష్ట్రంలోని రేషన్‌షాపులు ఇపుడు ఇసేవలకు వన్‌స్టాప్ సొల్యూషన్‌గా మారబోతున్నాయి. అధికారులు గ్రామీణ,పట్టణ, నగరప్రాంతా ల్లోని ప్రజాపంపిణీ వ్యవస్థ చౌకడిపోల్లో డిజిటల్ మాధ్యమాల ద్వారా ఇసేవలను అందించేందుకు ప్రణాళికలు రూపకల్పనచేస్తున్నారు. త్వరలోనే ఈ షాపులు పాస్‌పోర్టుల దరఖాస్తులు సమర్పించడం, యుఇటిలిటీ బిల్లుల చెల్లింపులు, ఆధార్ డేటాలో మార్పులు, సవరణలు వంటివికూడా చేపట్టే విధంగా మారుస్తున్నారు. ప్రాథమికంగా గ్రామీణప్రాంతాల్లోని రేషన్‌డిపోలపై ఫోకస్‌పెడుతున్నారు. మాతృకగా సహకార శాఖ, పౌరసరఫరాలశాఖలు వ్యవహారిస్తాయి. అయితే వీటికోసం భూమి సేకరణ కొంత సమస్యగా మారుతోంది. చౌకబియ్యం ఇతర నిత్యావసర వస్తువులతోపాటు ఇతరత్రా ఈసేవలను అందించేందుకు విశాలప్రాంగణం అవసరం అవుతుంది. పైలట్‌ప్రాతిపదికన కాంచీపురం, తిరువల్లూరుజిల్లాల్లో ఈవీటిని ప్రారంభించారు. రానున్న ఆరునెలల్లో మొత్తం రాష్ట్రం వీటిని అమలుచేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఇతర ప్రైవేటు సేవల కల్పనదారులను కూడా ప్రభుత్వ శాఖలు సంప్రదిస్తున్నాయి. పోస్టల్‌వ్యవస్థతో సమిష్టికృషితో ముందుకువెళ్లే సాధ్యాసాధ్యాలనుపరిశీలిస్తోంది. పోస్టల్‌శాఖ వార్షిక నివేదికనుపరిశీలిస్తే తమిళనాడులో 11,867 పోస్టాఫీసులు ఉన్నాయి. వాటిలో 10,259 గ్రామీణప్రాంతాల్లోనే ఉన్నాయి. వీటితోపాటు సుమారు 26వేలకుపైగా రేషన్‌షాపులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. మొత్తం గ్రామాలు 12,525 వరకూ ఉన్నాయి. ఈరెండింటి సమిష్టికృషితో అన్ని గ్రామాలను కవర్‌చేయడం కష్టమేమీ కాదని అధికారులు భావిస్తున్నారు. వీటితోపాటే కామన్ సర్వీస్ సెంటర్లను కూడా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపాదిస్తోంది. దీనివల్ల చెల్లింపులకు సులువవుతుంది. తదుపరి దశలో ఎవరికివారు వ్యక్తిగతంగా వెబ్‌సైట్లు లేదా పోర్టళ్ల ఏర్పాటు చేసుకుని చెల్లింపులు స్వీకరించే ప్రతిపాదనలు ఈశాఖలు చేపడతాయి. ఆ తర్వాత కామన్‌లేదా ఏకీకృత పోర్టల్‌ను ఏర్పాటుచేసి మరిన్ని లావాదేవీలు జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తారు. సహకార సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో 4480 కామన్‌సర్వీస్ సెంటర్లను నిర్వహిస్తున్నాయి.



గత ఏడాది 48.15 లక్షల లావాదేవీలు జరిగాయి. 15.9 కోట్ల రాబడులు కూడా వచ్చాయని అధికారులు చెపుతున్నారు. ఎక్కడ అవసరం ఉందో అక్కడ ఈ ఎఫ్‌పిషాపులు ఈసేవలు అందిస్తాయని జాప్యం నివారణకోసం తక్షణసేవలుప్రజలకు చేరువ చేసేందుకు ఈ విధానం అమలుచేయాలని చూస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సహకార శాఖపరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగాలకు కేంద్రం ఎలాంటి రుణపరపతి నిధులు ఇవ్వకపోయినా నాబార్డు వీటికి నాలుగుశాతం వడ్డీపై రుణాలను ఇస్తోంది. వ్యవసాయాధారిత ప్రాజెక్టులకు వడ్డీరాయితీ మూడుశాతంగా కూడా ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న కామన్‌సర్వీస్ సెంటర్లు ఈపరిధిలోనికి రావు. అదేవిధంగా సహకారశాఖ కూడా 40 వరకూ జిల్లా వినియోగ సహకార హోల్‌సేల్ స్టోర్సు ఏర్పాటుకు నిర్ణయించింది. గత ఏడాది ఈస్టోర్లు 1200 కోట్ల టర్నోవర్‌ను సాధించాయి. రానురాను 1800 కోట్లనుంచి రెండువేల కోట్లవరకూ టర్నోవర్ సాధించే అవకాశం ఉన్నందున సహకారశాఖ పరిధిలో ఇపుడు ఈ స్టోర్లను కూడా వృద్ధి చేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది.

# ప్రపంచదేశాల్లో 68.49 కోట్లకు చేరిన వైరస్ కేసులు

### 68.37 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు



**జెనీవా, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కొత్తకేసుల నమోదు చిన్నదేశాల్లోనే ఎక్కువ ఉంటున్నట్లు సమాచారం. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,704 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.77 కోట్లవరకూ ఉంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం24.81 కోట్లమందికి కరోనాసోకి 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగానమోదుకాగా మరో 22.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లవరకూ ఉన్నాయి. మరో 27.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.03 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస‌సమస్యలతో ఇబ్బం దులు పడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,171 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లవరకూ ఉంటే మరో 6.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉంటే మరో 4,73,734 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ఆదేశాలు పేర్కొంటున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో కరోనా కేసులు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26,792 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా క్రియా శీలకేసులు 1,50,279వరకూ ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేది కలు అందించాయి.



## తైవాన్‌ను చుట్టుముట్టే యుద్ధ విన్యాసాలు

### చైనా సైనిక చర్యలతో ఉద్రిక్తత

**తైపీ,ఏప్రిల్ 9:** తైవాన్ సమీపంలో చైనా సైనిక దళాలు యునైటెడ్ షార్ప్ స్వర్డ్ పేరుతో చేపట్టిన యుద్ధ విన్యాసాలు ఆదివారం కూడా కొనసాగాయి. డజన్లకొద్దీ యుద్ధ విమానాలు, నౌకలను చైనా మోహరించింది. తైవాన్ అధ్యక్షురాలు ఇటీవల అమెరికాలో పర్యటించడం పట్ల చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే తైవాన్‌ను చుట్టుముట్టేలా చైనా సైనిక విన్యాసాల్ని ప్రదర్శిస్తోంది. శనివారం ప్రారంభించిన ఈ డ్రిల్స్ సోమవారం కూడా కొనసాగనున్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్‌ఎ) తూర్పు కమాండ్ ఈ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. ఈ యుద్ధ విన్యాసాల్లో చైనా దళాలు, విమానాలు, నౌకలను తైవాన్ జలాల్లోకి పంపుతోంది. దీనిపై చైనాకు చెందిన సిసిటివిలో వచ్చిన ఓ కథనంలో టాస్క్‌ఫోర్స్ ఒకదాని తర్వాత మరొకటి గస్తీలు నిర్వహిస్తున్నాయి. దాంతోపాటు తైవాన్‌ను ముట్టడిస్తున్నాయి. లాంగ్‌రేంజ్ రాకెట్ ఆర్టిలరీ, నేవల్ డెస్ట్రాయర్, మిస్సైల్ బోట్స్, ఎయిర్‌ఫోర్స్ ఫైటర్స్, బాంబర్స్, జామర్స్, రిఫ్యూయెలర్స్‌లాంటి ఆయుధాలను మోహరించార్ను అని పేర్కొంది. సోమవారం జరిగే విన్యాసాల్లో ఫుజియాన్‌లో లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టనున్నారు. తైవాన్‌కు చెందిన మత్సు ద్వీపానికి ఇవి 80 కిలోమీటర్ల దూరంలో జరగనున్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం పేరుతో వేర్పాటువాదులు చేపట్టే కవ్వింపు చర్యలకు ఓ హెచ్చరిక కోసమే ఈ యుద్ధ విన్యాసాలని పిఎల్‌ఎ ప్రతినిధి స్పష్టం చేశారు. చైనా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు ఈ ఆపరేషన్ అవసరమని పేర్కొన్నారు. చైనాయుద్ధ విన్యాసాలను తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ యింగ్‌వెన్ తీవ్రంగా తప్పుపట్టారు. అమెరికాతో కలిసి పని చేస్తామని తేల్చి చెప్పారు. నియంతృత్వ విస్తరణ వాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా సహా భావసారూప్య దేశాలతో కలిసి నడుస్తామన్నారు.

## చాట్ జిపిటి సమాధానాల్లో హేతుబద్ధత తక్కువే

### ఓ పరిశోధనలో వెల్లడి




**లాస్‌ఏంజెల్స్, ఏప్రిల్9:** కృత్రిమ మేధతో పని చేసే చాట్ జిపిటి బిఇఆర్‌టి తదితర అప్లికేషన్లు ఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధమైనవి కావని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో పరిమితులున్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఆమోద యోగ్యమైన అసలైన సమాధానాలను ఇచ్చేలాగే వీటిని రూపొందించినప్పటికీ ఎక్కువ ప్రత్యామ్నాయాలను వాటిముందు ఉంచి ఏ నిర్ణయం తీసుకోవాలని అడిగితే.. అవిఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధంగా ఉండటంలేదని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా ప్రొఫెసర్ మయాంక్ ఆగర్వాల్ జరిపిన అధ్య యనంలో తేలింది. ఆయన పలుప్రశ్నలతో కూడిన సెట్‌లను వాటిముందు ఉం చారు. ప్రతిప్రశ్నకు అక్కడ ఉన్న ప్రత్యామ్నాయాలలో ఏదో ఒకదాన్ని సమాధా నంగా ఎంచుకోవాలి. ఇలా ఒకే ప్రశ్నను పలుమార్లు అడిగినపుడు కృత్రిమ మేధ అప్లికేషన్‌లు ప్రతిసారి వేర్వేరు జవాబులు ఇవ్వడాన్ని పరిశోధకులు గుర్తించారు. ‘‘నువ్వు నాణెం ఎగరేసినపుడు బొమ్మ పడితే డైమండ్ గెలుస్తావు. బొరుసు పడితే నీకారును కోల్పోతావు. దేనిని నువ్వు కోరుకుంటున్నావు? అనే ప్రశ్నకు పలుమార్లు తప్పుడు సమాధానమైన బొరుసునే ఎఐ అప్లికేషన్లు సగంకంటే ఎక్కువసార్లు తమ జవాబుగా చెప్పాయి. దీనినిబట్టి ఈ తరహా అప్లికేషన్లు మరింత హేతుబద్ధతను సంతరించుకునే వరకూ అత్యున్నతస్థాయిలో అదా?ఇదా? అనే ప్రశ్నలకు సమాధానాల కోసం వీటిని ఆశ్రయించకపోవడమే మంచిదని పరిశోధకులు సూచించారు.



## ఆర్జెడి తేజ్‌ప్రతాప్‌కు వారణాసిలో అవమానం

**వారణాసి, ఏప్రిల్ 9:** బీహార్‌మాజీ ముఖ్యమంత్రి ఆర్జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ తనయుడు బీహార్‌మంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్‌కు వారణాసిలో ఘోర పరాభవం ఎదురయింది. శుక్రవారం వారణాసికి వచ్చిన తేజ్‌ప్రతాప్ ఒక హోటల్‌లో బసచేసారు. ఆయన బయటకు వెళ్లిన సమయంలో మంత్రి లగేజితోపాటు సెక్యూరిటీ సిబ్బంది బ్యాగులను హోటల్‌నిర్వాహకులు బయటపడేసారు. రాత్రి హోటల్‌కు తిరిగి వచ్చిన బీహార్‌మంత్రి తమ లగేజి రిసెప్షన్‌వద్ద ఉండటంచూసి షాక్ అయ్యారు. తమకు కేటాయించిన గదిని తాములేనిసమయంలో తెరవడమే కాకుండా వస్తువులను బయటపడేశారని తేజ్‌ప్రతాప్ యాదవ్ పిఎ పోలీసులకు ఫిర్యాదుచేసారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించారు. ఎసిపి సంతోష్‌సింగ్‌మాట్లాడుతూ సిగ్రాపోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఒక హోటల్‌లో బీహార్ మంత్రి తేజ్‌ప్రతాప్ పేరిట ఏప్రిల్ ఆరు గురువారం రాత్రి ఒక్కరోజుకు మాత్రమే గదిని బుక్‌చేసారని హోటల్‌మేనేజ్‌మెంట్ చెప్పిందని,శుక్రవారం ఆగదిని మరొకిరికికేటాయించడంతో బయటకువెళ్లిన మంత్రికోసం చూసి చివరకు లగేజిని రిసెప్షన్‌వద్దకు చేర్చినట్లు తెలిపారు లగేజి తేజ్‌ప్రతాప్ యాదవ్‌దని వారికి తెలియదన్నారు. మరొక పోలీస్ అధికారి మాట్లాడుతూ బీహార్‌మంత్రి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. లగేజి బయటకు తెచ్చినవారిలో హోటల్‌జనరల్‌మేనేజర్‌కూడా ఉన్నట్లు అక్కడ సిసిటివి ఫుటేజి రికార్డయింది. మంత్రి భద్రతకు సంబంధించినది కావడంతో ఎఫ్‌ఐఆర్‌నమోదుచేసామని ఆయన అన్నారు. దర్శనం తర్వాత తిరిగొచ్చిన తేజ్‌ప్రతాప్‌యాదవ్ ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

## గర్భస్రావ మందులపై అమెరికా కోర్టుల్లో భిన్నమైన తీర్పులు

**వాషింగ్టన్,ఏప్రిల్ 9:** అమెరికాలో రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలు మహిళల గర్భస్రావ హక్కుపై వివాదం రాజేస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో టెక్సాస్ రాష్ట్రం అమరిల్లో జిల్లా జడ్జిగా నియమితుడైన మాథ్యూ జె కాక్స్ మారిక్..గర్భస్రావ మాత్ర మైఫిప్రిస్టోన్ వాడకంపై స్టే విధించారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డిఎ)కు ఈమే రకు ఉత్తర్వు జారీ చేశారు. తన తీర్పుపై ఫెడరల్ ప్రభుత్వం 7 రోజుల్లోగా అప్పీల్ చేసుకోవచ్చున్నారు.



దాంతో,మైఫిప్రిస్టోన్‌పై నిషేధం వెంటనే అమలులోకి రాదు. మారిక్ నిషేధం విధించిన కొద్దిసేపటికే వాషింగ్టన్ జిల్లా జడ్జి థామస్ ఓ రైస్ భిన్నమైన తీర్పు ఇచ్చారు. మైఫిప్రిస్టోన్‌ను అందుబాటులో ఉంచాల్సిందే అని తీర్పు చెప్పారు. ఈ జడ్జిని డెమోక్రటిక్ పార్టీకి చెందిన బరాక్ ఒబామా అధ్య క్షుడిగా ఉన్నపుడు నియమించారు. థామస్ ఉత్తర్వులు మైఫిప్రిస్టోన్ కోసం డెమో క్రటిక్ పార్టీ అనుయాయులు దావాలు వేసిన 17 రాష్ట్రాల్లో అమలు కానున్నాయి. అమెరికాలో గర్భస్రావ సౌకర్యాలు, మందుల లభ్యతపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన యేడాదికి ఈ పరస్పర విరుద్ధ తీర్పులు రావడం విశేషం. మైఫిప్రిస్టోన్‌ను 23 యేళ్ల నుంచి అమెరికన్ మహిళలు వాడుతున్నారు. దీనితో పాటు మైసోప్రోస్టోల్‌ను కలిపి గర్భస్రావ మాత్రలుగా వినియోగిస్తున్నారు. మైసోప్రోస్టోల్‌ను గర్భస్రావానికే కాకుండా ఇతర వ్యాధులకూ వినియోగిస్తారు. మైఫిప్రిస్టోన్‌ను ఒవేళ మార్కెట్ నుంచి ఉపసంహరిస్తే వైద్యులు కేవలం మైసోప్రోస్టోల్‌ను సిఫారసు చేయాల్సి ఉంటుంది. రెండు మందులను కలిపి వాడటం వల్ల కలిగే ఫలితాలు కేవ లం మైఫిప్రిస్టోన్‌ను వాడటం వల్ల సిద్ధించవు.

# అవినీతి చిట్టాకు ఆధారాలతో వచ్చా : ఎమ్మెల్యే శంకరరావు


బహిరంగ చర్చకు వచ్చిన పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అమరావతి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** తనపై అవినీతి ఆరోపణలు చేసిన వాళ్ళు అమరావతిలో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్ విసిరిన విషయం తెలిసిందే. చెప్పినట్లుగానే ఆదివారం ఉదయం అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అవినీతి చిట్టా తీసుకువచ్చానని, దమ్ముంటే చర్చకు రావాలని పిలుపునిచ్చారు. కొమ్మాలపాటికి దమ్ముంటే చర్చకు ఒక్కరే రావాలని..తాను కూడా కార్యకర్తలను పంపించి వేస్తానని స్పష్టం చేశారు. ఒక దశలో కార్యకర్తలు ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలని కోరారు. టిడిపి పాలనలో ఉచిత ఇసుక పేరుతో వందల కోట్లు దోచుకున్నారని ఆ కోట్లన్నీ కొమ్మాలపాటి ఖాతాలోకి వెళ్ళాయన్నారు. సదావర్తి భూముల స్కామ్ కూడా టిడిపి పాలనలోనే జరిగిందని గుర్తు చేశారు. పేకాట క్లబ్‌లు, క్రికెట్ బెట్టింగులు వంటి మాఫియా కార్యకలాపాలన్నీ కొమ్మాలపాటి హయాంలోనే జరిగాయని తన వద్ద అన్ని ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. టిడిపి హయాంలో తీసిన అక్రమ ఇసుక గుంతల్లో పడి 28 మంది మరణించారన్నారు. అప్పుడు వారు తీసిన గుంతల్లోనే ఇటీవల ఇద్దరు యువకులు కూడా మరణించారన్నారు. ఇసుకకు తనకు ఎలాంటి సంబంధం లేదని..ఇసుక ద్వారా సొమ్ము నేరుగా ప్రభుత్వానికే వెళ్తోందని దాంట్లో తాను అవినీతి ఎలా చేస్తానని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల రూపంలో పెదకూరపాడు నియోజకవర్గంలో 1370 కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. 650 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎప్పుడో కన్నా లక్ష్మీనారాయణ హయాంలో అనుమతి వచ్చినా కనీసం పాలిటెక్నిక్ కాలేజీ కట్టలేకపోయారని విమర్శించారు. తాను ఏడాదిలోనే కాలేజీ నిర్మించానని మాదిపాడు వద్ద కృష్ణానది వద్ద బ్రిడ్జ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. స్వయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. ఆర్భాటంగా రాజధాని ప్రకటించారని కానీ కనీసం అమరావతి నుంచి తుళ్ళూరు ప్రాంతానికి రోడ్డు కూడా వేయలేకపోయారని విమర్శించారు. తాను పెద్దమద్దూరు వద్ద బ్రిడ్జితో పాటు అమరావతి - తుళ్ళూరు రోడ్డు వేయిస్తున్నానని చెప్పారు. వైకాపా వారు రౌడీయిజం చేస్తున్నారంటున్న కొమ్మాలపాటికి ఆధారాలతో సమాధానం ఇచ్చారు. టిడిపి హయాంలో కేవలం 21 రౌడీషీట్లు వేశామన్నారు. టిడిపి హయాంలో 31 హత్యలు జరిగాయని. అన్ని అక్రమాలు చేసి ఇప్పుడు బహిరంగ చర్చకు రాలేక పారిపోయారని విమర్శించారు.

# మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి అరెస్ట్ అక్రమం: టిడిపి నేతల ధ్వజం


మీడియాతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**క్రోసూరు (పల్నాడుజిల్లా) ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వైకాపా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చేస్తున్న ఇసుక అక్రమ దందాని ప్రశ్నించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు కోట నాగసుధీర్, నరసరావుపేట నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు అడుసుమల్లి అప్పారావు, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలకొండ నరసింహారావులు అన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇసుక అక్రమ దందాను నిర్వహిస్తూ పిల్లల జీవితాలతో శంకరరావు ఆటలాడుతున్నారని ఆరోపించారు. వైకాపా నేతలు చెప్పిందే పోలీసులకు వేదం లా మారిందన్నారు. ఎమ్మెల్యే శంకరరావు అవినీతితో ఆ పార్టీ నేతలే తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. అమరలింగేశ్వరస్వామి సాక్షిగా శంకరరావు అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. స్వామివారి సన్నిధిలో చర్చకు వస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్‌ను, పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని కూడా ఖండిస్తున్నా మన్నారు. శ్రీధర్‌ను వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామ న్నారు.



**శ్రీధర్ అరెస్ట్ దుర్మార్గం:** వైకాపా అక్రమాలను వెలికితీసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి వెన్నా వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని వైకాపా నేతలు దోచుకుంటుంటే అందరూ చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఇసుక దొంగలను వదిలి టిడిపి నేతలను అరెస్ట్ చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి చూస్తే పోలీసులే ఇసుకమాఫియాను ప్రోత్సహిస్తున్నట్లుగా అర్థమవుతుందన్నారు. వెంటనే శ్రీధర్‌ను పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అమరావతిలో అక్రమ తవ్వకాలను నిరూపిస్తాం : మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి'

**క్రోసూరు (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 9. ప్రభాతవార్త :** అమరావతిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అక్రమంగా చేస్తున్న ఇసుక తవ్వకాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నాటి టిడిపి పాలనపై మేము చర్చకు సిద్దంగా ఉన్నామన్నారు. ఇసుక దోపిడి, మట్టి మాఫియా, ఇళ్ళ నిర్మాణంపై కూడా అవినీతిని నిరూపిస్తామన్నారు. నాకు నీతి నిజాయితీ ఉంది..మా నాయకుడికి పారదర్శకత ఉంది. మేం ఎక్కడా అవినీతికి పాల్పడలేదు. అవినీతిపై ఆధారాలతో చర్చకు వస్తున్నా..దమ్ముంటే మాపై ఎమ్మెల్యే శంకరరావు చేస్తున్న ఆరోపణలపై ఆధారాలు చూపించాలని కొమ్మాలపాటి శ్రీధర్ సవాల్ విసిరారు.



# వెలుగొండకు నీరు అందించడమే టిడిపి కర్తవ్యం

## మాజీ ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కరువు కాటకాలలతో అలమటించిపోతున్న పశ్చిమ ప్రకాశానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే కాకుండా మంచినీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు



సాగునీరు అందించి సస్యశ్యామలం చేయడమే టీడీపీ ధ్యేయమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మార్కాపురం మండలం బిరుదుల నరవ, ఎల్‌బీఎస్ నగర్, కొత్తపల్లి, కోలభీములపాడు, జమ్మలపల్లి గ్రామాల మీదుగా సాగింది. ఈ యాత్రలో ప్రజలు పెద్దఎత్తున హారతులు ఇచ్చి స్వాగతం పలి కారు. ప్రజలను ఉద్దేశించి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాముఅధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ద్వారా నీరు అందిస్తామన్న వైకాపా ప్రభుత్వం హామీలకే పరిమితం అయిందని విమర్శించారు. గుక్కెడు మంచి నీటికి నోచుకోలేని పశ్చిమ ప్రాంత ప్రజలను వైకాపాప్రభుత్వం వంచించిందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకుండా పూర్తి చేశామంటూ చెప్పే బూటకపు మాటలను నమ్మవద్దని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ తున్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. కందుల నారాయణరెడ్డి ప్రజా చైతన్య యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

ప్రజలు కందులకు ఎదురేగి హారతులు ఇస్తూ డప్పు వాయిద్యాలతో గ్రామా ల్లోకి స్వాగతిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళినా పూల వర్షంతో స్వాగతిస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజనేయులరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ దూదేకుల మస్తాన్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కుప్పల శ్రీనివాసులు, పట్టణ రైతు సంఘ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివా సులరెడ్డి, మాజీ కౌన్సిలర్‌వలి, మట్టం వెం కటరెడ్డి, గజ్జల కొండ నాసర్‌రెడ్డి, ఆవుల శ్రీను, సాంబయ్య, శ్రీనివాసులు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, పోలిరెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంలో పద్మశాలీలకు అన్యాయం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ జనాభా, ఓటర్లలో గణనీయ సంఖ్యలోవున్న పద్మశాలీలకు (చేనేత కార్మికులు) రాజ్యాధికారం కల్పించటంలో అన్యాయం జరుగుతోందని, పద్మశాలీల హక్కులను కాపాడేందుకు, రాజకీయాల్లో అవకాశాలు విస్తృతం చేసేందుకు మాలను విస్తృతం చేసి అన్ని రంగాల్లో పద్మశాలీలకు భాగస్వామ్యం కల్పించేదిశగా సంఘటితంగా కృషిచెయ్యాలని సమావేశంలో తీర్మానించారు. కాగా సంఘ కార్యదర్శిగా భారత జగన్, కోశాధికారిగా చెరుపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గుడ్ల శిరీష, అల్లి రవిచందు, గాలి శ్రీను,


జగ్గయ్యపేట పద్మశాలీ సంఘ ప్రతినిధులు.

చైతన్యవంతులు కావాల్సివుందని పలువురు సంఘ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన శ్రీరంగనాయకస్వామి వారి దేవస్థానంలోగల సమావేశ మందిరంలో ఆదివారం కార్యనిర్వాహకులు సంగెపు రాజశేఖర్, పొట్టాబత్తిన రఘునాథ్, కుక్కడపు సురేష్‌ల ఆధ్వర్యంలో పాత్రికేయుడు, సంఘ నేత మెటికల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి కార్యవర్గాన్ని విస్తరించారు. ఈసందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో 20, 23 వార్డులు ఉన్నప్పుడు కనీసం నలుగురికి తక్కువ కాకుండా కౌన్సిలర్లుగా పద్మశాలీలకు అవకాశాలు కల్పించారన్నారు. ప్రస్తుతం వార్డుల సంఖ్య 31కి పెరిగినప్పటికీ మున్సిపల్ కౌన్సిల్‌లో ఒకేఒక్క పద్మశాలీ కౌన్సిలర్ ఉండటం విచారకరమన్నారు. అలాగే నిరుపేద పద్మశాలీ కుటుంబాలను ఓటుబ్యాంక్‌గా రాజకీయ పార్టీలు ఉపయోగించుకుంటున్నాయే గాని వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ, సహకారాలు అందించటంలేదని విమర్శించారు. రాబోవు రోజుల్లో సంఘ పరమైన కార్యక్ర గంజి కొండ, సహాయ కార్యదర్శులుగా కర్నాటి రాజేశ్వరి, గోసిక శ్రీనివాసరావు, ముసిని హరి కృష్ణ, యలగందుల రాంకిరణ్, ఇరువై మంది సభ్యులను ఎన్నుకున్నారు. కమిటి గౌరవాధ్యక్షులుగా యేశాల సీతరామమూర్తి, కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, భారత లక్ష్మీనారా యణ, రచ్చా రామారావు, సంగెపు వెంకన్న, గౌరవ సలహాదారులుగా యలదండి శ్రీనివాస రావు, అల్లి లక్ష్మీకిషోర్, వినీల, వల్లకాటి రాంబాబు, మెటికల శ్రీనివాసులను నియామకం చేసినట్లు అధ్యక్షులు చంద్రమౌళి వివరించారు.

# లోకేష్ పాదయాత్రకు టిడిపి నేతల సంఘీభావం

## రానున్న ఎన్నికల్లో ప్రకాశంలో అన్ని స్థానాలు గెలుస్తామని యువనేతకు స్పష్టీకరణ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు ఆదివారం సంఘీభావం తెలిపారు. సింగమల నియోజకవర్గంలో సాగుతున్న పాదయాత్రలో లోకేష్‌ను కలిసి అడుగులో అడుగేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమస్యలను, కార్యక్రమాలను యువనేత దృష్టికి తీసుకెళ్ళారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని, అన్ని జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్దఎత్తున పోరాటం సాగిస్తున్నామని యువనేత దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తి టీడీపీని అధికారంరలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. యువ నేతతో జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు అడుగులో అడుగేసి కొంత దూరం నడిచారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దుశ్శాలువా కప్పి శ్రీవారి ప్రసాదాన్ని అంద జేశారు. పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగాలని ఆ భగవం తుడిని ప్రార్థించానని దామచర్ల యువనేతకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ తాను చేపట్టిన పాదయాత్రకు రాష్ట్రంలో అనూహ్య స్పందన లభిస్తుందని, వేలాది మంది ప్రజలు తరలివచ్చి స్వాగతిస్తున్నారని అనడానికి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతే అర్థమవుతుందని అన్నారు. అన్ని వర్గాలప్రజలను వంచించిన వైకాపా ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయిందని ఎద్దేవ చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి రెండు దశాబ్దాలు వెనక్కి తీసుకెళ్ళారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని యువనేత స్పష్టం చేశారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఇంఛార్జీలు, నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

అధికార పార్టీకి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి పార్టీని మరింత బలోపేతం చేయాలని యువనేత జిల్లా నాయకులను కోరారు. కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయులు, పర్చూరు ఎమ్మె ల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి మాజీ ఎమ్మె ల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు నియో జకవర్గ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూ రు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జ్ బీఎన్ విజయ్‌కుమార్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా కట్టె కాలేంత వరకు నిజాయితీగానే బతుకుతా..

## పేరూరు డ్యాంలో నీళ్లు ఉండడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు : ఆసరా కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో:** అధికారం ఉన్నంతకాలమూ పరిటాల కుటుంబం అభివృద్ధి చెందింది తప్పా నియోజకవర్గం అభివృద్ధి కాలేదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం రామగిరి, కనగానపల్లి మండలాల ఆసరా కార్యక్రమం పేరూరులో జరిగింది. ఎమ్మెల్యేతోపాటు ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పరిటాల కుటుంబం 20 ఎకరాల నుంచి వేల ఎకరాలకు ఎదిగారు. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. వారు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి 26వేల ఓట్లు మెజార్టీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకునేందుకు గత నాలుగేళ్లుగా ప్రతి నిమిషం కష్టపడుతున్నా మీ అందరి ఆశీర్వాదం, భగవంతుడి దయ వల్ల అనేక కార్యక్రమాలు తీసుకొచ్చామన్నారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్న 25 ఏళ్ల రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో అనేక దౌర్జన్యాలు, ఎన్నో హత్యలు, దోపిడీలు, మానభంగాలు జరిగాయి. నేను ఎమ్మెల్యే అయిన నాలుగేళ్లలో



మహిళలకు ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

జగనన్న ఆశీర్వాదంతో ఎక్కడా దౌర్జన్యం, దుర్మార్గం, దోపిడి, అరాచకాలు లేకుండా శాంతి భద్రలను నిర్వహించగలిగామన్నారు. గత ప్రభుత్వంలో అనేక హామీలు ఇచ్చి చంద్రబాబు మోసం చేశారన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను గెలుసుకుని తీసుకొచ్చిన మేనిఫెస్టోలో అన్ని హామీలను జగనన్న అమలు చేశారన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత స్వయంగా అసెంబ్లీలోనే డ్వాక్రా రుణాలు మాఫీ చేయలేదని, చేసే ఆలోచన కూడా లేదని చెప్పారు. ఎన్నికల ముందు మాత్రం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామన్నారు. బంగారు రుణాలు మాఫీ చేస్తామన్నారు. రైతు రుణాలు మాఫీ చేస్తామని చెప్పారన్నారు. దివంగత ఎన్టీఆర్ నుంచి పార్టీని లాక్కున్న చంద్రబాబు వ్యాపార సంస్థగా మార్చేశారన్నారు. గత ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు కానీ, పరిటాల రవీంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కానీ నియోజకవర్గానికి తాగునీటి పథకం తీసుకొద్దామని ఆలోచించలేదన్నారు. ఈ రోజు జగనన్న ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వ నిధులతో జల జీవన్‌మిషన్ ద్వారా రూ.110 కోట్లతో ఆరు మండలాల్లోనూ ప్రతి ఇంటికి తాగునీరు అందించే పథకాన్ని మంజూరు చేయించామన్నారు. పరిటాల సునీత మంత్రిగా ఉండి 1200 ఇళ్లు తీసుకొస్తే నేను 25వేల ఇళ్లు మంజూరు చేయించానన్నారు. లోకీ అదో పిల్లకాకి, పెద్దగా మాట్లాడుకోవాల్సిన పనిలేదు. ఆ రోజు మంత్రిగా ఉండి కూడా చేతకాలేదు. లోకీ నువ్వు మొగోడివైతే ఆ భూములు మీ వద్దే ఉన్నాయి. ఈ రోజైనా ఆ జాకీ కంపెనీ తీసుకురా, ఆ రోజు నువ్వు పరిశ్రమల మంత్రిగా ఉన్నావు, ఇక్కడ మహానటి మంత్రిగా ఉంది, నీ తండ్రిముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు 2015లో అనుమతులు ఇచ్చి జాకీ కంపెనీ ఎందుకు ఏర్పాటు కాలేదు. రూ.150 కోట్ల విలువైన భూములను కేవలం 3 కోట్లకే అప్పగించి, మూడేళ్లలో ఆ భూములు అమ్ముకునేలా జీవో ఇచ్చిన మీరు దొంగలా.. మేము దొంగలా..? లోకేష్.. నువ్వుజిల్లా దాటిపోయేలోపు ఓ ప్రకటన చేయి, జాకీకి కేటాయించిన 25 ఎకరాల భూమిని మాకు అప్పగించమని చెప్పు, 6వేల మంది అక్క చెల్లెమ్మలకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటు చేసి చూపిస్తా.. నువ్వు నిజాయితీ పరుడైతే పరిశ్రమను తీసుకురా.. ఈ కార్యక్రమంలో మహిళలు మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీమాంధ్ర నుంచి బయల్దేరిన తొలి వందేభారత్ రైలు

## రైలును నడిపిన లోకో పైలెట్‌గా మస్తానయ్య సహాయ లోకో పైలెట్‌గా వెంకటేశ్వర్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఆదివారం నుంచి నూతన శకం ప్రారంభమైంది. భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న స్వదేశీ అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ 12 రైలు సర్వీసు ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి సికింద్రాబాద్ పరుగులు తీసింది. రాయలసీమ నుంచి బయల్దేరిన తొలి వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట డిపోకు చెందిన రన్నింగ్ సిబ్బంది మస్తానయ్య, సీనియర్ సహాయలోకో పైలట్ వెంకటేశ్వర్లు, సిఎల్ఐ రాజ్‌కుమార్‌లతోపాటు, ట్రైన్ మేనేజర్ జివిపి రావు, టికెట్టు చెకింగ్ సిబ ంది అని, సెల్వీ, భారతీయ రమణమ్మలు విధులు నిర్వర్తించిన తొలి సిబ్బందిగా రైల్వే రికార్డు పుటల్లోకి ఎక్కారు, ఎనిమిది బోగీలుగల వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 560 సీట్ల సామర్థ్యం గల ఈ రైలులో తొలి రోజు ఇంజిన్ వైపు నుంచి ప్రారంభమైన సి-7, 6బోగీల్లో 78 మంది చొప్పున, ఇ-1 బోగీలో 52 మ ంది, సి-5, 4, 3, 2 బోగీల్లో ఒక్కో బోగీలో 78 మందితోపాటు సి-1 బోగీలో-44 మంది చొప్పున మొత్తం ఎనిమిది బోగీలు గల తిరుపతి-సికింద్రాబాద్ వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం తొలి రోజు తిరుపతి నుంచి వారి వారి గమ్యస్థానాలకు బయల్దేరి మొత్తం ప్రయాణికులు 530 (94, 64) శాతం మంది వారివారి గమ్యస్థానాలకు వెళ్లారని రైల్వే వర్గాలు తెలిపాయి. తొలి రోజే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి సహా వాణిజ్య, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, ఉన్నత శ్రేణికి చెందిన వారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డిని, డిఆర్ఎం రమణారెడ్డి, వందేభారత్ రైలు విశిష్టతలను వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన రైల్వే డివిజనల్ ఉన్నతాధికారులు ప్రశాంత్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈడిగలకు చట్ట సభల్లో అవకాశం కల్పించాలి: బిసి రమేష్‌గౌడ్

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఈడిగ, గౌడలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ కోరారు. నగరంలోని ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో రాయలసీమ ఈడిగ మేధావుల ఫరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాలయసీమ జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటినా ఈడిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈడిగలకు అవకాశం కల్పించిన వారికే తమ మద్దతు ఇస్తామన్నారు. అదే విధంగా 45 ఏళ్లు నిండిన గీత కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, బార్ అండ్ రెస్టారెంట్లలో 30 శాతం వాటా కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో నీరా కేఫ్ ఏర్పాటుకు ప్రభుత్వం చేయూతనందించాలని, ప్రతి జిల్లాలో క మ్యునిటీ భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పలు అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ నాగేంద్ర ప్రసాద్ గౌడ్, నాగభూషణం గౌడ్, ప్రభాకర్ గౌడ్‌లతోపాటు వైసీపీ నేతలు కెజె. కుమార్, బిజెపి నాయకులు కిరణ్ గౌడ్‌తోపాటు పలువురు నేతలు హాజరయ్యారు.


ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిసి రమేష్‌గౌడ్

# లోకేష్ దృష్టికి పలువర్గాల నాయకుల సమస్యల వెల్లువ

## సానుకూలంగా స్పందిస్తూ.. ముందుకు సాగిన పాదయాత్ర: టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం

**శింగనమల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం జమ్మలదిన్నె కొట్టాల నుంచి ప్రారంభించారు. ఉదయం పాదయాత్ర ప్రారంభానికి ముందు లోకేష్ సెల్ఫీ కార్యక్రమం నిర్వహించిన అనంతరం తన పాదయాత్రను నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి తరలి వచ్చిన టీడీపీ శ్రేణులతో కలిసి అడుగులు ముందుకు వేశారు. మొదటగా నాగలగుడ్డం తాండా క్రాస్ వద్ద తాండా వాసులతో ఆయన కాసేపు ముఖాముఃి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.

**యువనేతను కలిసిన విశ్వబ్రాహ్మణులు :** యువనేత నారా లోకేష్‌ను శింగనమల విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గప్రతినిధులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ.. మా సామాజిక వర్గం చాలా వెనుకబడి ఉందని, కార్పొరేషన్ ద్వారా మాకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు చేస్తున్న బ్రాహ్మణులకు నెలకు కొంత డబ్బు ఇప్పించాలని, అనేక మంది విశ్వబ్రాహ్మణులు శింగనమలలో వడ్రంగి పనులు చేస్తున్నారని, వీరికి పనిముట్లు అందించాలన్నారు. యువనేత నారా లోకేష్ స్పందిస్తూ విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలా ఆదుకుంటాం. వడ్రంగి పనులు చేస్తున్న విశ్వబ్రాహ్మణులకు సబ్సిడిలపై పని ముట్లు ఇచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం. వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను కార్పొరేషన్ ద్వారా ఆదుకుంటాం.



నారా లోకేష్‌కు చెక్కెరను ఇస్తున్న ముస్లింలు

**యువ నేతను కలిసిన కురుబ సామాజిక వర్గీయులు :** వెస్ట్ నర్సాపురం గ్రామంలో కురుబ సామాజిక వర్గీయులు యువనేత నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యను విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మందికురుబ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని, వారి ప్రధాన వృత్తి గొర్రెల పెంపకం, కంబళ్లు నేయడం అన్నారు. వారికి కురుబ కార్పొరేషన్ నిధులు కేటాయించాలన్నారు. గొ ర్రెల కొనుగోలుకు సబ్సిడి లోన్లు అందించాలని, పెంపకం దారులకు ప్రమాధ భీమా కల్పించాలి, వంద శాతం సబ్సిడితో గొర్రెల పెంపకానికి షెడ్లను నిర్మించి ఇవ్వాలి, గొర్రెల పెంపకానికి ప్రతి గ్రామంలో 10 ఎకరాల భూమి కేటాయించాలి, యువతను విద్య, వాణ్యి రంగాల్లో సబ్సిడి రుణాలు ఇచ్చి సహకరించాలి, అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కురుబ సంక్షేమం గురించి పలు పథకాలు అమలు చేశాం, గొర్రెల కొనుగోలుకు 4 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు అందజేశాం, కుర్చీలు కూడా లేని కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి కురుబలను కూడా మోసగించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కురుబలను జనాభాదామాష ప్రకారం అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్న యువతను ప్రోత్సహిస్తాం, గొర్రెల కాపర్లకు చంద్రన్న భీమా పథకాన్ని వర్తింప చేస్తామన్నారు.

**నారాలోకేష్‌ను కలిసిన ఫ్రైవేట్ డాక్టర్ల అసోషియేషన్ ప్రతినిధులు :** జంబుల దిన్నె క్యాంపు సైట్‌లో ప్రైవేట్ డాక్టర్ల అసోషియేషన్ ప్రతినిధులు యువనేత నారా లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి గతంలో మాదిరిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు కొనసాగించాలి. 20, 30 బెడ్లు ఆసుపత్రులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తింప జేయాలన్నారు. దంత వైద్య శాలలను కూడా ఆరోగ్య శ్రీ పరిధిలోకి చేర్చాలన్నారు. యువనేత స్పందిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం దూది, గాజుగుడ్డ దొరకని పరిస్థితి ఏర్పడింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వైద్య రంగాన్ని బలోపేతం చేస్తాం. మెరుగైన వైద్య సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాం. ఆరోగ్య శ్రీని విస్తరింపజేసి మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం. హెల్త్ యూనివర్సిటీ పేరును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా మారుస్తాం.

**నారా లోకేష్‌కు వినతిపత్రం అందించిన వాల్మీకులు :** వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్దరించాలని, బోయ వాల్మీకి పిల్లలకు ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందించాలని, జనాభా ప్రాతి పదికన చట్ట సభల్లో అవకాశం కల్పించాలన్నారు. భూమిలేని నిరుపేదబోయ వాల్మీకులకు భూమిని ప్రభుత్వం ద్వారా మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. శింగనమల మండల కేంద్రంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి డేగల కృష్ణమూర్తి భారీ గజమాలతో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, పెనుకొండ టీడీపీ నాయకురాలు సవిత, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల సింగరేణి సమ్మె అట్టర్‌ఫ్లాప్

### సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత కెసిఆర్‌దే

### సిఎంపై నిప్పులు చెరిగిన బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతల సింగరేణి సమ్మె అట్టర్ ఫ్లాప్ అయిందని బిజెపి ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్ వ్యాఖ్యానించారు. సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. కెసిఆర్ పాలనలోనే సింగరేణి విభాగాలన్నింటిని ప్రైవేటీకరించిన మాట వాస్తవం కాదా అన్నారు. తాడిచర్ల బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది నిజం కాదా అన్నారు. 68వేల ఉద్యోగాలను 42 వేలకు కుదించి సింగరేణి ప్రజల పొట్టకొడుతుంది మీరు కాదా అన్నారు. బొగ్గు గనుల వేలంపై పార్లమెంటలో చేసిన చట్టానికి మద్దతుగా ఓటేసింది మీ ఎంపిలే కదా? అన్నారు. ఉద్యోగాల కుదింపు, ప్రైవేటు సంస్థలకు బొగ్గు గనుల అప్పగింతపై ఏనాడైనా కేంద్రాన్ని సంప్రదించారా అంటూ ప్రశ్నించారు.

ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కోశాధికారులు బండారి శాంతికుమార్, డా.ప్రకాశ్‌రెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సింగరేణి విషయంలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ నేతలు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. 2014లో అధికారంలోకి రాగానే కెసిఆర్ మొట్టమొదటి ముంచి సింగరేణి ప్రజలనే ఆరు జిల్లాల్లో విస్తరించిన సింగరేణిని అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. 2006లో ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దత్తాత్రేయ ఒక అధ్యయన కమిటీ వేశారని, తాను చైర్మన్‌గా ఉన్నానన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పర్యటించినప్పుడు భూ నిర్వాసితులు బాధలను, అక్కడి ప్రజల సమస్యలపై వివరిస్తూ నివేదిక ఇచ్చామన్నారు. ఆ నివేదిక ఆ నివేదిక ఆధారంగానే తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడుతూ ఇకపై ఓపెన్ కాస్టులు తవ్వుతానని, వస్తే అడ్డుకుంటా, కుర్చీ వేసుకుని కూర్చుంటానన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత 10 అండర్‌గ్రౌండ్ గనులు ప్రారంభిస్తా, 30వేల మందికి ఉపాధి కల్పిస్తానన్నారు. రూ.27 కోట్ల రూపాయలు సింగరేణిని బకాయిలు ఉందన్నారు.

ఆర్థికంగా సింగరేణి దివాళ తీసి జీతాలు కూడా దక్కించలేని స్థితిలో ఉందన్నారు. రూ.1650కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను విత్ డ్రా చేసి జీతాలకు సర్దుబాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీనికంతటికి సిఎం కెసిఆర్ వైఫల్యం అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడి సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తే ప్రసక్తే లేదని చెప్పి తరువాత కేంద్రంపై విషయం ప్రచారం చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇకనైనా బిఆర్ఎస్ నేతలు బిజెపిపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. తక్షణమే సింగరేణిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, సింగరేణిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందని, చేతనైతే చర్చకు పిలవాలని బిఆర్ఎస్ నేతలను కోరారు.

# ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ తొలివిజయం

### 8 వికెట్ల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శిఖర్‌ధావన్

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయం నమోదుచేసింది. రెండు సార్లు ఓటమి పాలయిన తర్వాత నైతి కస్థైర్యం కోల్పోకుండా జట్టు మొత్తం పట్టుదలతో ఆడి విజయం సాధించింది. తొలిసారి ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ఉప్పల్‌స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. 144 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ 17.1 ఓవర్లలో రెండు వికెట్లుమాత్రమే నష్టపోయి లక్ష్యం ఛేదించింది. రాహుల్‌త్రిపాఠి 48 బంతుల్లో 74 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ 21 బంతుల్లో 37 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన పంజాబ్‌కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 143 పరుగులుచేసింది. శిఖర్‌ధావన్ 99 పరుగులతో ఒంటరిపోరు చేసాడు. శిఖర్‌ధావన్ తన కెరీర్‌లో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. ధావన్ కెప్టెన్‌గా 99 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, ఐదు సిక్స్‌లతో అసాధారణ బ్యాటింగ్‌చేసాడు. మొత్తంగా 143 పరుగుల స్కోరుతో ఇన్నింగ్స్ ముగించాడు. హైదరాబాద్ బౌలర్ల దెబ్బకు 15 ఓవర్లలో 88/9గా నిలిచిన పంజాబ్‌టీమ్ చివరికి 143/9తో నిలిచిందంటే అది కేవలం గబ్బర్ చలవేనని చెప్పాలి. చివరి వికెట్‌కు మోహిత్‌రాథీ ఒకే పరుగుతో నాటౌట్‌గా నిలిచాడు. శిఖర్ ధావన్ 30 బంతుల్లోనే 55పరుగులతో అజేయభాగస్వామ్యం సాధించాడు. టాస్‌గెలిచిన హైదరాబాద్ కెప్టెన్ మార్‌క్రమ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ టీమ్ ఆరంభంలోనే ఓపెనర్ ప్రభ సిమ్రాన్ మాత్యూషార్ట్, జితేశ్‌శర్మ వికెట్లను నష్టపోయింది. ఒక ఎండ్‌లో వికెట్లు పడినా శామ్‌కరన్ 22పరుగులుచేసాడు. కరన్ ఔట్ తర్వాత పంజాబ్‌లో తడబాటు మొదలయింది. ఇంపాక్ట్ ప్లేయర్ సికిందర్‌రజా, ఐదు, షారుక్ ఖాన్‌నాలుగు, హర్‌ప్రీత్‌బరార్ ఒకటి పరుగులతో పెవిలియన్‌కువెళ్లారు. వీరిలో రాహుల్‌చాహర్, నాథన్ ఎలిస్‌లు కూడా పరుగుల్లేకుండానే క్రీజును వీడారు. కానీ చివరి ఐదు ఓవర్లలో శిఖర్‌ధావన్ చెలరేగిపోయాడు. హైదరాబాద్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈక్రమంలో ఉమ్రాన్ మాలిక్, నటరాజన్ భువనేశ్వర్‌కుమార్ బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడాడు. ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో మయాంక్ మార్కండే నాలుగు వికెట్లు తీసాడు. మార్కోజాన్సెన్, ఉమ్రాన్ మాలిక్ రెండేసి వికెట్లు, భువీకి ఒక వికెట్ దక్కాయి.



వరుసగా రెండు విజయాలతో పంజాబ్‌కింగ్స్‌కు ఆరెంజ్ ఆర్మీ రూపంలో తొలి ఓటమి ఎదురయింది. సన్‌రైజర్స్‌లో హ్యారీబ్రూక్ 13పరుగులతోమరోసారి నిరాశపరిచాడు. మయాంక్ అగర్వాల్ 21కు మంచి ఆరంభం వచ్చినా భారీస్కోరు దిశగా వెళ్లలేదు. గత మ్యాచ్‌లో జపిట్టు ఆటతో విమర్శలుపాలయిన త్రిపాఠి ఈ మ్యాచ్‌లో రెచ్చిపోయాడు. 154 స్ట్రైక్‌రేట్‌తో పరుగులుసాధించాడు. ముందు నిదానంగా ఆడిన వీరిద్దరూ తర్వాత క్రమేపీ బ్యాట్లకు పని ఎట్టారు. త్రిపాఠి ఫోర్లతో విరుచుకుపడ్డాడు. కట్ షాట్లతోపాటు స్వీప్‌షాట్లతో బౌండరీలు రాబట్టాడు. కవర్స్ మీదుగా ఆతడు కొట్టిన కొన్ని ఫోర్లు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాయి. మార్‌క్రమ్ కూడా చూడచక్కని షాట్లతో సన్‌రైజర్స్ విజయంలో తనవంతు పాత్రపోషించాడు. కాగా ఈ మ్యాచ్‌లో ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్ నిలిచాడు.

# హెచ్‌సిఎస్‌సి ఆధ్వర్యంలో హెచ్‌ఎసికె వార్షిక సదస్సు

### తెలంగాణ మంత్రులు కెటిఆర్, మహమూద్‌అలీ సహా పలు రంగాల ప్రముఖులు హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో నడుస్తున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) ఈ నెల 12న తాజ్ డెక్కన్‌లో హైదరాబాద్ వార్షిక సెక్యూరిటీ నాలెడ్జ్ (హెచ్‌ఎసికె) సదస్సు జరగనుంది. రాష్ట్ర ఐటి, మున్సిపల్ పరిపాలన మంత్రి కెటిఆర్, హోంమంత్రి మహమూద్‌అలీతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్న ఈ సదస్సు రోజంతా జరగనుంది. మంత్రి కెటిఆర్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ సదస్సు ముఖ్యఉద్దేశం సైబర్ సెక్యూ రిటీపై ప్రజలతోపాటు ఆయా రంగాల ప్రముఖులకు మరింత అవగాహన కలిగించడమని సిటీ పోలీసు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అన్నిరంగాల వారిని సవాల్ చేస్తుండడంతో వీటిని నివారించడం, సైబర్ నేరాలకు పాల్పడే వారి నుంచి రక్షణ కలిగించడంపై సదస్సులో వక్తలు ప్రసంగిస్తారు. సైబర్ నేరాల నివారణలో అనుభవం గడించిన నిపుణు లతోపాటు విశ్రాంత పోలీసు, ఐటి రంగాలకు చెందిన నిపుణులు ఈ సదస్సు లో తమ అనుభవాలను వెల్లడించడంతోపాటు సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సూచనలు సలహాలు ఇస్తారు. ఇదే సమయంలో ఈ సదస్సులో పలు అంశాలపై కూలంకశంగా వక్తలు ప్రసంగిస్తారు. జంట నగరాల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల విషయంలో ప్రజల్లో అవగాహన కలిగించ డంలో హెచ్‌సిఎస్‌సి తనవంతుగా కృషి చేస్తుండడం తెలిసిందే. ఇప్పుడు కొత్తగా సైబర్ నేరాల నివారణకు హెచ్‌ఎసికె వార్షిక సదస్సును వినూత్నంగా నిర్వహించనుంది.

# త్వరగా కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇవ్వాలి

### ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద అధ్యాపకుల నిరసనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరిస్తూ త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాం కన కేంద్రాల దగ్గర గత మూడు రోజులుగా మౌనఆవేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటంతో కాంట్రాక్ట్ లెక్చరర్లు మూల్యాంకన కేంద్రాల దగ్గర మౌన ఆవేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎంఏఎం జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రం దగ్గర మౌన ఆవేదన కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్ట్ లెక్చరర్లు అనంతరం ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వరరావుకు వినపతిపత్రం సమర్పించినట్టు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్య దర్శి శైలజారెడ్డి తెలిపారు. ఏప్రిల్ నుంచి కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ అమలు జరుగుతుందని మంత్రులు సైతం చెప్పారని కాబట్టి ఏప్రిల్ ప్రారంభమై ఇప్పటికే 10 రోజులు కావస్తుందని.. ఇప్పటి వరకు కూడా క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కలగజే సుకుని రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులను త్వరంగా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# హోమియో వైద్యరంగ అభివృద్ధికి పరిశోధనలు జరగాలి

### తెలంగాణ గవర్నర్ తమిళిసైసౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** హోమియో వైద్యరంగ అభివృద్ధి, ప్రాచుర్యం కోసం మరింత పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌంద రాజన్ పేర్కొన్నారు. తార్నాకలోని ఐఐసీటీ ఆడిటోరియంలో ఆదివారం హోమియోపతి విజ్ఞాన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా హాజరై గవర్నర్ సౌందరాజన్ మాట్లాడుతూ వివిధ వైద్య పద్ధతుల్లో మేలైన అంశాలతో కూడిన సమీకృత వైద్య విధానమే రోగాల నివారణ చికిత్సలో అత్యంత కీలకమన్నారు. ఏ ఒక్క వైద్య విధానం కూడా మరో వైద్య విధానానికి తక్కువ కాదని అన్నింటిలోనూ మంచిని తీసుకొని చికిత్స అందించడమే ముఖ్యమన్నారు.




జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఐఐసీటీ మాజీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్

ప్రధాన మంత్రి నరేంద్రమోది నేతృత్వంలో ఆయుష్ విభాగానికి అత్యంత ప్రాధాన్యత దక్కుతుందన్నారు. ఆయుష్ విధానాలకు ఇది ఒక స్వర్ణయుగమని ఆమె పేర్కొన్నారు. హోమియో విజ్ఞాన సమ్మేళనం జాతీయ స్థాయిలో నిర్వహించడానికి హైదార బాద్‌ను వేదికగా ఎన్ను కోవడాన్ని ఆమె అభినందించారు.

ఈ సందర్భంగా హోమిమోపతి రంగంలో విశేషంగా కృషి చేసిన పలువురి ప్రముఖులను గవర్నర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఐసీటీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డా. ఎస్. చంద్రశేఖర్, గ్లోబల్ హోమియో ఫౌండేషన్ ప్రతినిధులు, విజ్ఞాన భారతి ప్రతినిధులులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు పిల్లల్లో 70 శాతం మందికి రక్తహీనత

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న ఐదేళ్ల లోపు పిల్లల్లో ఎక్కువ మందికి రక్తహీనత ఉన్నట్లు వెల్లడైంది. 70 శాతం మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ మేరకు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం గతంలో రక్తహీనత 60.7 శాతం ఉండగా, అది 70 శాతానికి పెరిగింది. అలాగే తెలంగాణలోని మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, 15 నుండి 49 ఏళ్ల లోపు మహిళల్లో 57.6 శాతం ఉందని, అదే 15 నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతుల్లో 64.7 శాతం, గర్భిణీ మహిళల్లో 53,2 శాతం ఉన్నట్లు తేలింది.

కాగా రక్తహీనతతో బాధపడుతున్న రాష్ట్రాల్లో గుజరాత్‌లో 79.7 శాతం, పంజాబ్‌లో 71 శాతం, రాజస్థాన్‌లో 71 శాతం నమోదైంది.

# తెలంగాణలో కొత్తగా 19 పాజిటివ్ కేసులు నమోదు

### 8,42,704కి చేరిన కొవిడ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 19పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,704పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3511 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,86,74,087మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,428 మంది కోలుకోగా (99.49 శాతం) ఆదివారం 17 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 165కు చేరింది. ఆదివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 6 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# తెలంగాణలో ఎస్ఐ పరీక్షలు ప్రశాంతం.. 95.47 శాతం హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీలో భాగంగా ఎస్ఐ తత్సమాన పోస్టులతో పాటు ఏఎస్ఐ పోస్టులకు శని, ఆదివారాల్లో రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లోని ఎంపిక చేసిన కేంద్రాలలో జరిగిన తుది రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలో మొదటి రోజున 95.50, రెండవ రోజున 95.47 మంది అభ్యర్థులు హాజరైనట్లు పోలీసు నియామక మండలి ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్‌లోని 42 కేంద్రాలలో మొదటి రోజు 34,400 అభ్యర్థులకుగానూ 32.945 మంది హాజరుకాగా రెండవ రోజు 33,386 మంది అభ్యర్థులకుగానూ 31,966 మంది హాజ రయ్యారు. కాగా కరీంనగర్‌లోని 18 కేంద్రాలలో మొదటి రోజు 13,555 అభ్యర్థులకుగానూ 12833 మంది హాజరుకాగా రెండవ రోజు 13,310 మంది అభ్యర్థుల కుగానూ 12,597 మంది హాజరయ్యారు. వరంగల్‌లోని 21 కేంద్రాలలో మొదటి రోజు 14,387 మంది అభ్యర్థులకుగానూ 13,786 మంది హాజరుకాగా రెండవ రోజు 14,076 మంది అభ్యర్థులకుగానూ 13,456 మంది హాజరయ్యారు. మొత్తం మీద మొదటి రోజున ఈ పరీక్షలకు అన్ని కేంద్రాలలో 62,342 మంది అభ్యర్థు లకుగానూ 59,534 మంది హాజరుకాగా రెండవ రోజు 60, 772 మంది అభ్యర్థులకుగానూ 58019 మంది హాజరయ్యారు. కాగా ఈ పరీక్షలకు సంబంధించిన కీ నిర్ణీత గడువులోగానే విడుదల చేస్తామని నియామన మండలి తెలిపింది.

# పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలి

### పాత పెన్షన్ విధానాన్నే అమలు పరచాలి

### వెంటనే పే రివిజన్ కమిషన్‌ను నియమించాలి

### టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన నూతన పెన్షన్ విధానానికి కారణమైన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి వంచించే ప్రయత్నంలో భాగంగా కంటితుడుపు చర్యగా కమిటీ వేసే ప్రయత్నాన్ని రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఆదివారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగిందని, సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనగా.. రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ తేది ఆసన్నమవుతున్నందున పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. జూలై 2023 నుంచే కొత్త పిఆర్‌సి అమలుకావల్సి ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులు గత పీఆర్‌సీలాగా నష్టపోతామని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో తక్షణమే పీఆర్‌సీని ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళనను నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పదోన్నతులు, బదలీలకు సంబంధించి కోర్టులో ఉన్న స్టేను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. పదోన్నతులు, బదలీలు వేసవి సెలవుల్లోనే జరపాలని, అన్ని గురుకుల సొసైటీలను ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తెచ్చి ఒకే టైంటేబుల్ అమలుచేయాలని పారిటీ స్కేల్ అమలు చేయా లన్నారు. అలాగే గురుకుల ఉపాధ్యాయులకు 70 నిష్పత్తి 30 ప్రకారం దామాషా పద్ధతిలో పదోన్నతులు, బదలీలను జీవో నంబర్ 317ను అమలు చేపట్టాలని కోరారు.

# పాల ధర పెంచే ఆలోచన లేదు

### అమూల్ సంస్థ

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పాల ధరను ప్రస్తుతం పెంచే ఆలోచన ఏదీ లేదని అమూల్ సంస్థ స్పష్టం చేసింది. ఈ మేరకు అమూల్ బ్రాండ్‌ను మార్కెటింగ్ చేస్తున్న గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఒక ప్రకటనలో ఇన్‌పుట్ ఖర్చులు 15 శాతం పెరిగాయని, అందువల్లే గత ఏడాది కొంత వరకూ రిటైల్ ధరలు పెంచినట్లు కంపెనీ ఎండీ జయేన్ మెహతా వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో పాల సేకరణ పెరిగిందని, ప్రస్తుత ఏప్రిల్ నెలలో మరింత సేకరిస్తామన్నారు. రైతులకు మంచి ధరను అందిస్తున్నామని, అందుల్లే పాల సేకరణ మెరుగుపడుతోందని చెప్పారు. రానున్న నెలల్లో దక్షిణాదిన పాల సేకరణ ఇంకా పెరుగుతుంద పేర్కొన్నారు. కాగా తమ ఉత్పత్తుల్లో ఎక్కువగా ఐస్‌క్రీమ్ అమ్మకాలు 41 శాతం పెరిగిందన్నారు. వెన్న, నెయ్యి, ఐస్‌క్రీమ్, ఫ్లేవర్డ్ పాలు, పనీర్, ఫ్రెష్ క్రీమ్ విభాగాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని వివరించారు. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అమూల్ ఆదాయం 20 శాతం పెరిగి 66 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

ఆట



# గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కతా సూపర్ విక్టరీ

## ఐదు వికెట్ల తేడాతో టైటాన్స్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రింకూసింగ్

**అహ్మదాబాద్:** ఇండియన్‌ప్రీమియర్ లీగ్ 2023లో పెనుసంచలనాలు నమోదవుతున్నాయి. ఎవరూ ఊహించని ఫలితాలు వస్తున్నాయి. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైటర్స్ విజయం సాధించాలంటే చివరి ఓవర్‌లో 29 పరుగులుకావాలి. ఈ క్రమంలో రింకూసింగ్ సంచలన తీరుతో చెలరేగాడు. యశ్‌దయాల్‌వేసిన చివరి ఓవర్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. తొలి బంతికి ఉమేష్‌యాదవ్ సింగిల్ తీసి రింకూ సింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. తర్వాత ఐదు బంతులను వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. అంతేకాకుండా ఓడిపోయే మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయాన్ని అందుకుంది. అప్పటివరకూ విజయంపై ధీమాతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఒక్కసారిగా బిక్కమొహం వేసింది. రింకూసింగ్ 21 బంతుల్లో 48 పరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. కెకెఆర్‌కు సూపర్ విక్టరీని అందించాడు. 205 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ జట్టుకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న గుర్బాజ్ 15, తొలిమ్యాచ్ ఆడుతున్న జగదీశన్ ఆరు పరుగులతో వెంట వెంటనే ఔట్ అయ్యారు. ఈ దవలో ఇంపాక్ట్‌ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లో 83 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు ఐదు సిక్స్‌లతో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ నితీష్‌రాణా 29 బంతుల్లో 45పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతోకలిపి మూడో వికెట్‌కు 100 పరుగులుజోడించాడు. అక్కడినుంచి కెకెఆర్ వరుస వికెట్లు నష్టపోయింది. రస్సెల్ ఒకే ఒక్కపరుగుతో మరోసారి నిరాశపరిచాడు. 17వ ఓవర్‌వేయడానికి వచ్చిన రషీద్‌ఖాన్ ఐపిఎల్ 2023లో తొలి హ్యాట్రిక్‌నమోదుచేసాడు. వరుసబంతుల్లో రస్సెల్, సునీల్‌నరైన్, శార్ధూల్ ఠాకూర్‌లను పరుగులులేకుండానే పెవిలియన్‌కుపంపించాడు. దాంతో కెకెఆర్ ఆశలు ఆవిరయ్యాయి. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్లమోత మోగించి ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు ఐదు సిక్సర్లతో రెచ్చిపోయి ఆడాడు. మరో బ్యాటర్ సాయిసుదర్శన్ కూడా తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. మరోసారి అర్థసెంచరీతోమెరిసాడు. 38 బంతుల్లో 53 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెకెఆర్‌బౌలర్ సునీల్‌నరైన్ మూడు వికెట్లతో రాణించాడు. అనారోగ్యంతో ఉన్న హార్ధిక్ పాండ్యాకు గుజరాత్ టైటాన్స్ రెస్ట్ ఇచ్చింది. తాత్కాలిక కెప్టెన్‌గా టాస్‌కు రషీద్‌ఖాన్ వచ్చాడు. ముందుజాగ్రత్తగానే పాండ్యాకు రెస్ట్ ఇచ్చినట్లు తర్వాత మ్యాచ్‌కు హార్ధిక్ తిరిగిజట్టుతోకలుస్తాడని రషీద్‌ఖాన్ స్పష్టంచేసాడు.

## రింకూసింగ్ విధ్వంసంతో కెకెఆర్‌కు రికార్డ్

**అహ్మదాబాద్:** టి20 మ్యాచ్‌లో ఉండే మజా ఎలా ఉంటుందో కెకెఆర్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రుచిచూపించింది. ఊహకందని మలుపులతో ఎవరి ఊహకందని విధంగా సాగిన మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయం నమోదుచేసింది. అసాధ్యాన్ని సుసాధ్యంచేసి రియల్ హీరోగా నిలిచాడు రింకూసింగ్. ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి ఐపిఎల్ చరిత్రలో కెకెఆర్‌కు మరిచిపోలేని విజయం తెచ్చాడు. 18 ఓవర్లు ముగిసేసరికి కెకెఆర్‌స్కోరు ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులుగా ఉంది. కెకెఆర్



గెలవాలంటే 12 బంతుల్లో 43పరుగులు కావాలి. జోషువా లిటిల్‌వేసిన 19వ ఓవర్‌లో ఒక సిక్స్, ఫోర్‌సాయంతో 12 పరుగులు వచ్చాయి. దీనితో కెకెఆర్‌కు చివరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం అయ్యాయి. యష్‌దయాల్‌వేసిన చివరి ఓవర్ తొలి బంతిని ఉమేస్‌యాదవ్ సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. అక్కడినుంచే రింకూ విధ్వంసం చేసాడు. ఎదుర్కొన్న రెండు బంతులు సిక్సర్లుగా మలిచాడు. అయినా కెకెఆర్‌కు గెలుపు కష్టమే. కానీ చివరి మూడు బంతులను కూడా ఐదు సిక్సర్లుగా మలిచి కెకెఆర్‌కు చరిత్రలో గుర్తుండే విజయం అందించాడు. ఈ క్రమంలో రింకూ సింగ్ 21 బంతుల్లోనే 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయితే 17వ ఓవర్‌లో రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌నమోదుచేసి గుజరాత్‌వైపు మ్యాచ్‌ను టర్న్‌చేసాడు. యశ్‌దయాల్ చివరి ఓవర్‌లో చెత్తగాబౌలింగ్‌చేసి ఓటమికి కారణం అయ్యాడు. అంతకుముందు ఇంపాక్ట్ ప్లేయర్గఆ వచ్చిన వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లోనే 83 పరుగులుచేసి కెకెఆర్ విజయానికి బాటలువేసాడు.



స్టేడియంలో బాక్సర్ నిఖత్ తదితరులు



ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న అభిమానులు

# ఇలా ఐతే ఐపిఎల్‌లో ఆడొద్దు!

## వార్నర్‌కు సెహ్వాగ్ వార్నింగ్



**ముంబయి:** ఐపిఎల్‌లో సన్‌రైజర్స్‌ను ఛాంపియన్లుగా నిలిపిన ఆసీస్ టాప్ బ్యాటర్ డేవిడ్ వార్నర్‌ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కి ఇప్పటివరకూ ఒక్క విజయం కూడా సాధించలేకపోయాడు. రెగ్యులర్ సారథి రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానిక ఇగురై ఈసీజన్‌కు దూరం కావడంతో వర్నార్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. బ్యాటింగ్‌లోనూ మునుపటి దూకుడు కనిపించడంలేదనే విమర్శలువచ్చాయి. తాజాగా రాజస్థాన్‌చేతిలోను 57 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి చవిచూసింది. వార్నర్‌రాజస్థాన్‌మీద 55 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్ ఆటతీరు నాయకత్వంపై టీమిండియా మాజీ వీరేంద్రసెహ్వాగ్ తీవ్ర విమర్శలుచేసాడు. వేగంగాపరుగులు చేయకపోతే మాత్రం ఐపిఎల్‌లో ఆడొద్దని సూచించాడు. డేవిడ్ వార్నర్‌కు చెప్పాల్సిన సమయం ఇదేనని భావిస్తున్నట్లు చెప్పిన సెహ్వాగ్ మరింతగా హెచ్చరిస్తూ ఉత్తమ ఆటతీరు చూపించాలని, 25 బంతుల్లో 50 పరుగులుచేయాలేకానీ మరి నిదానంగా ఆడకూడదన్నాడు. యువబ్యాటర్ యశస్విజైస్వాల్‌ను చూసి నేర్చుకోమని సలహా ఇచ్చాడు. కేవలం పాతికబంతుల్లోనే అర్థసెంచరీచేసాడు. అలా ఆడలేకపోతే వార్నర్ నువ్వు ఇక్కడికి రావొద్దని, ఐపిఎల్‌లో ఆడొద్దని చెపుతానన్నాడు. డేవిడ్ వార్నర్ 55 బొంతుల్లో 65 పరుగులుచేసేకన్నా 30ల్లోనే ఔట్ అయితే జట్టుకు మేలు కలుగుతుందని అన్నాడు. వెనుక ఉన్న రోవ్‌మన్ పావెల్, ఇషాన్‌పోరెల్‌లు కొంతముందొచ్చి ఆడే ఛాన్స్ ఉంటుందని, అపుడు ఫలితాలు మారే ఛాన్స్‌కూడా ఉంటుందని అన్నాడు. భారీ హిట్టింగ్‌చేయల బ్యాటర్లకు తగినన్ని బంతులు వదిలేస్తే జట్టును గెలిపిస్తారని అన్నారు. అనుభవం ఉండి కూడా డేవిడ్ వార్నర్ నిదానంగా ఆడటాన్ని భారత మాజీ ఆటగాడు రోహన్ గవాస్కర్ కూడా అభ్యంతరం తెలిపాడు. ఆరువేలకుపైగా పరుగులుచేసిన సీనియరేనా ఇలా ఆడుతున్నాడని అనిపించేలా ఉందని తీవ్రస్వరంతో హెచ్చరించాడు.

## ధోనీ పాదాలను తాకిన వాంఖడే ఉద్యోగి!

**ముంబయి:** ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో అరుదైన సంఘటనలు చాలా జరిగాయి. ధోనీని చూడగానే ఆనాడు ప్రముఖ బాలివుడ్ సింగర్ ఆరిజిత్‌సింగ్ ఆతని పాదాలు తాకాడు. ధోనీ ఆతడిని లేపి కౌగలించుకున్నాడు. ఇందుకు సంబంధించిన విడియో,ఫో టోలు వైరల్



అయ్యాయి. ధోనీ ఆడుతున్నరోజుల్లో కూడా చాలా మంది ఫ్యాన్స్ మైదానంలోకి దూసుకొచ్చిమరీ ధోనీ పాదాలు తాకిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఐపిఎల్ 16వ సీజన్ ఆటగాడిగా ధోనీకి చివరి ఐపిఎల్ అని వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాదినుంచి ఐపిఎల్ ఆడటంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నై ఏజట్టుతో మ్యాచ్ ఆడుతున్నా ఫ్యాన్స్ ధోనీ ఆటచూసేందుకు ఇష్టపడతారు. ఆతడు మైదానంలోకిరావాలని డిమాండ్‌చేస్తారు. తాజాగా వాంఖడేలో కూడా అదేజరిగింది. ధోనీ మ్యాచ్‌లో ఉన్నపుడే వాంఖడే స్టేడియంలోకి వచ్చి గ్రౌండ్ సిబ్బంది ఒకరు ఆయన కాళ్లపై పడ్డాడు. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పవద్దని, మళ్లీమళ్లీ స్టేడియంలోకిరావాలని పదేపదే కోరాడు. వియ్‌వాంట్ ధోనీ అంటూ గ్రౌండ్ సిబ్బందికూడా ఫ్యాన్స్‌తోకలిసి నినాదాలుచేసారు. దీనితో ఆతని అభిమానానికి ఫిదా అయిన ధోనీ ఆతడిని ఆలింగనంచేసుకున్నాడు.

## సిఎస్కే జట్టుకు గాయాల షాకులు!

**చెన్నై:** నాలుగుసార్లు ఐపిఎల్ ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసీజన్‌లో గాయాల బెడద వెంటాడుతోంది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా హ్యాంస్ట్రింగ్ ఇంజూరీ తిరగబెట్టడంతోరూ.14 కోట్లతో కొనుగోలుచేసిన ఆటగాడు దీపక్ చాహర్ లీగ్‌లో తర్వాత మ్యాచ్‌ల్లో కొనసాగడం అనుమానంగా మారుతోంది. తాజాగా మరో ఆటగాడు రూ.16.25 కోట్ల ప్లేయర్ బెన్‌స్టోక్స్ బొటనవేలి గాయంకారణంగా వారంరోజులు లీగ్‌కు దూరంగా ఉంటాడని తెలుస్తోంది. సిఎస్కే మేనేజ్‌మెంట్ చాహర్ నాలుగైదు మ్యాచ్‌లకే దూరంగాఉంటాడని చెపుతున్నప్పటికీ ఆతని గాయం తీవ్రత అధికంగా ఉందని సమాచారం. చాహర్ ఇదే గాయం కారణంగా గతసీజన్‌మొత్తానికి దూరమైన నేపథ్యంలో ఈసీజన్‌పరిస్థితి ఏమోనని సిఎస్కే యాజమాన్యం ఆందోళన చెందుతోంది. చాహర్ గురించే తలలుపట్టుకుంటున్న సిఎస్కేకు బెన్‌స్టోక్స్ మరో స్ట్రోక్ ఇచ్చాడు. అంతేకాకుండా కోట్లుపోసి కొనుగోలుచేసి నమరో ఆటగాడు మొయిన్ ఆలీకూడా అనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆతడుతదుపరి మ్యాచ్‌లకు దూరమైతే సిఎస్కే విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ టెన్షన్స్‌మధ్య ముంబైతో మ్యాచ్‌లో రహానె రాణించడం ఒక్కటే సిస్కేకు ఊరటనిచ్చింది.

# రూ.1.25 లక్షల కోట్లకు దమానీ టర్నోవర్!

**ముంబై, ఏప్రిల్ 9:** రాధాకిషన్ దమానీ అంటే దేశీయ స్టాక్ మార్కెట్లలో తెలియని వారు ఉండరు. ఎందుకంటే ఆయన దివంగత బిగ్‌బుల్ గురువు. విజయవంతమైన స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్. పైగా ప్రస్తుతం ఆయన స్థాపించిన



డీమార్ట్ సూపర్ మార్కెట్లు దేశంలో విపరీతంగా పాపులర్ అయ్యాయి. వీటిని ఆయన అవెన్యూ సూపర్ మార్కెట్ పేరుతో నిర్వహిస్తున్నారు. తాజాగా ఇండియాకు చెందిన ఫోర్బ్స్ జాబితాలో సంపన్నుడిగా 8వ స్థానంలో నిలిచారు. అతను ఒక గది ఇంటి నుంచి, గ్రాడ్యుయేషన్‌ను సగంలోనే నిలిపేసిన స్థాయి నుంచి రోజు కోట్లు సంపాదించే స్థాయికి ఆయన చేరుకున్నారు. దీనికి కారణం ఆయన సొంత పెట్టుబడి సంస్థ బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా సంపాదిస్తున్న లాభం. ఆయన మొత్తంఆస్తులవిలువ రూ.1.25 లక్షల కోట్లుగా ఉంది. ముంబై విశ్వవిద్యాలయం నుంచి తన బికామ్ చదువు మధ్యలోనే ముగించి, తండ్రికి వ్యాపారంలో సాయం చేయడం ప్రారంభించారు. తండ్రి మరణం తర్వాత స్టాక్‌బ్రోకర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఇన్వెస్టర్‌గా మారారు. ట్రేడింగ్‌లో గొప్ప లాభాలను సంపాదించారు. 1990 చివర్లో మార్కెట్ నుంచి రిటైల్ రంగానికి మారారు. మొదట నవీ ముంబైలోని అప్నా బజార్ ఫ్రాంచైజీని తీసుకోవడం ద్వారా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలోనే విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు. దమానీ సెంచరీ సిల్క్స్, ఇండియన్ సిమెంట్, విఎస్‌టి ఇండస్ట్రీస్, టివి టుడే నెట్‌వర్క్, బ్లూడార్ట్, సుందరం ఫైనాన్స్ 3ఎం ఇండియా వంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టారు. ఇప్పటికీ ఆయన పోర్ట్‌ఫోలియోను చాలా మంది ఇన్వెస్టర్లు గమనిస్తూ అనుకరిస్తూనే ఉంటారు. తొలి డీమార్ట్ స్టోర్ 15 మే 2002న ముంబైలోని పోవైలో ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమైన ఆయన ప్రయాణం ఇప్పుడు ఈ సూపర్ మార్కెట్స్ దేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లకు విస్తరించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 306 స్టోర్లను డీమార్ట్ కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరం రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని నమోదు చేసిన మొత్తంగా రూ.589 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

## ఆర్‌బిఐ నిర్ణయంతో కొన్ని స్టాక్స్‌కు లాభాలే

**ముంబై, ఏప్రిల్ 9:** మే 2022 నుంచి ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ద్రవ్య పరపతి విధానంలో రెపోరేటును పెంచుతూనే వచ్చింది. ఈ క్రమంలో వడ్డీరేట్లను 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ విధానాన్ని ఇప్పటివరకు ఆర్‌బిఐ అవలంబిస్తూ వచ్చింది. అయితే కొత్త ఆర్థిక సంవత్సరంలో జరిగిన తొలి సమావేశంలో మాత్రం రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. వడ్డీరేట్లను మరింతగా పెంచితే ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ సరఫరా ఇబ్బందులు ఏర్పడతాయని అవి పరోక్షంగా డిమాండ్, ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన వేళ శక్తికాంతదాస్ కూడా అందుకు అనుగుణంగా చర్యలుతీసుకున్నారు. ఈ క్రమంలో కొందరు స్వల్పంగా రేట్ల పెంపు చేయడం జరగవచ్చని భావించారు. వడ్డీరేట్ల పెంపుపై రిజర్వ్ బ్యాంకు తాజాగా తీసుకున్న బ్రేక్ కొన్ని కంపెనీలకు మాత్రం భారీగా కలిసొచ్చే అంశంగా ఉంది. ద్రవ్యోల్బణం క్రమంగా చల్లబడుతుందని సెంట్రల్ బ్యాంకు గట్టి సంకేతాలను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇది కొన్ని రంగాలకు సానుకూలంగా మారనుంది. ఆర్‌బిఐ రేట్లను పెంచకూడదని తీసుకున్న నిర్ణయం, ప్రధానంగా పెద్ద డెట్ కంపెనీలు, గ్రోత్ స్టాక్స్, స్మాల్ అండ్ మిడ్ క్యాప్ స్పేస్ కంపెనీలు మధ్యస్థ కాలంలో కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్‌ఎస్టేట్ వంటి రంగాలకు కొంత ఉపశమనం లభించనుంది. ఈ కారణంగా మార్కెట్లోని కొన్ని కంపెనీల షేర్లు స్వల్ప కాలంలో తమ ఇన్వెస్టర్లకు దాదాపు 15 శాతం లాభాన్ని అందించనున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, పిఎఫ్‌సి, ఆదిత్య బిర్లా కేపిటల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ కంపెనీల షేర్లు లాభాలను అందిస్తాయని బ్రోకరేజ్ సంస్థలు అభిప్రాయపడుతున్నాయి.




## రెడ్‌క్రాస్‌లో 1500 మందిపై వేటు!

**ముంబై, ఏప్రిల్ 9:** ఆర్థిక మాంద్యం వస్తుందన్న అంచనాతో చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కొంత మందిని తొలగించాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాల్లో కూడా తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అత్యవసర పరిస్థితుల్లో సాయం చేసే రెడ్‌క్రాస్ సంస్థ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరం నాటికి మొత్తం 1500 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. నిధుల కొరత కారణంగా సంస్థ ఈ చర్య తీసుకున్నట్లు తెలిసింది. గత కొద్ది కాలంగా రెడ్‌క్రాస్ లేఆఫ్స్ నిధులు కొరత ఎదుర్కొంటుంది. అందుకే ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇనిస్టిట్యూట్ తన ఖర్చులో కోట్లను తగ్గించుకోవడానికి వచ్చే యేడాది నాటికి 1500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 30న జరిగిన బోర్డు సమావేశంలోనే ఈ రిట్రెంచ్‌మెంట్ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు రెడ్‌క్రాస్ వివరించింది. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా 20 ప్రదేశాలలో నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ అన్ని నిర్ణయాల ద్వారా రెడ్‌క్రాస్ తన నిధులను ఆదా చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ మాంద్యం కారణంగా రెడ్‌క్రాస్ వంటి సంస్థలకు ఈ సారి తక్కువ నిధులు అందుతున్నాయి. అందుకే ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటున్నారు. రెడ్‌క్రాస్ సంస్థ యుద్ధం లేదా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మానవతా సహాయం అందించే అంతర్జాతీయ సంస్థగా గుర్తింపు పొందింది.




## వేతనాల్లో కోతకు మెక్ డొనాల్డ్స్ సిద్ధం !


**చికాగో, ఏప్రిల్ 9:** ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ కంపెనీ మెక్ డొనాల్డ్స్ ఇటీవల ఉద్యోగుల తొలగింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందే. అయితే ఇప్పుడు అదనంగా కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల వేతనాలను తగ్గించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. ఉద్యోగాల కోతలతో పాటు, జీతాల తగ్గింపు ద్వారా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవచ్చని కంపెనీ భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే అమెరికాలోని అన్ని కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేసింది. ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తారో కంపెనీ ప్రకటించనప్పటికీ, నివేదికల ప్రకారం ఈ తొలగింపుల సంఖ్య వందల్లో ఉంటుందని తెలుస్తోంది. కార్పొరేట్, ఇతర కార్యాలయాలు అలాగే కంపెనీ యాజమాన్యంలో నిర్వహించబడే రెస్టారెంట్లలో 1,50,000 మంది ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. చికాగో ప్రధాన కార్యాలయంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఫీల్డ్ ఆఫీసులలో, మార్కెటింగ్ సహా అన్ని విభాగాలలో ఉద్యోగుల తొలగింపులు ఉండనున్నట్లు సమాచారం.




# వాణిజ్యం

## టెక్ స్టార్టప్‌లకు తగ్గిన నిధులు

**ముంబై, ఏప్రిల్ 9:** భారత టెక్ స్టార్టప్ కంపెనీలు నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నియంత్రణ మార్పులు, నిధుల లభ్యత తగ్గడం, పెరుగుతున్న వడ్డీరేట్లు, పశ్చిమ దేశాల్లో నెలకొన్న మాంద్యం, సరఫరా ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు భారత వ్యాపారాలలో పెట్టుబడులకు దూరంగా ఉన్నారు. మార్కెట్ పరిశోధనా సంస్థ ట్రాక్షన్ తాజా గణాంకాల ప్రకారం, 2023 మొదటి త్రైమాసికంలో టెక్ విభాగంలో మొత్తం రూ.23 వేల కోట్ల విలువైన నిధులు వచ్చి చేరాయి. ఇది 2022 నాటితో పోలిస్తే 75శాతానికిపైగా క్షీణించాయి. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల మధ్య ఖర్చు నియంత్రణ కలిగిన బలమైన వ్యాపారవ్యూహం, లాభదాయకతపై దృష్టిసారించిన కంపెనీలకు మాత్రమే నిధులు వచ్చే వీలుందని ప్రముఖ వెంచర్ కేపిటల్ సంస్థ 35 నార్త్ వెంచర్స్ వ్యవస్థాపకుడు మిలన్ శర్మ తెలిపారు. కంపెనీలు వ్యయాన్ని నియంత్రిస్తూ, సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించే విధంగా వినియోగదారు సంతృప్త వాతావరణాన్ని కలిగి ఉండాలని కూడా పేర్కొన్నారు.




## రికార్డుస్థాయికి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**బెంగళూరు, ఏప్రిల్ 9:** మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో రూ.85 వేల కోట్లకుపైగా విలువైన స్మార్ట్ ఫోన్‌లను ఎగుమతి చేసినట్లు పరిశ్రమ గణాంకాలు శనివారం వెల్లడించాయి. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) నివేదిక ప్రకారం, స్థానికంగా తయారీకి లభిస్తున్న ప్రోత్సాహం, ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ల ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులను అధిగమించినట్లు ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే భారత దేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. ప్రధానంగా భారత్ నుంచి మొబైల్ ఫోన్‌లు ఎగుమతి అవుతున్న దేశాల్లో యుఎఇ, ఎస్, నెదర్లాండ్స్, యుకె, ఇటలీ మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో 97శాతానికిపైగా స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే ఉన్నాయి. ఇప్పుడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ యేడాది దేశీయ మొబైల్‌ఫోన్ ఎగుమతులు రూ.లక్ష కోట్లు దాటుతుందని 2023 సంవత్సరం ఒక మైలురాయిగా ఉంటుందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.



## ఆతిథ్య రంగంలో పెరుగుతున్న కొలువులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** గత కొన్ని నెలలుగా వివిధ రంగాల్లో తొలగింపుల కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో దేశీయ ఆతిథ్య రంగం వేలాది మందిని నియమించుకుంటోంది. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోవడం, వ్యాపార కార్యకలాపాలు మెరుగుపడిన నేపథ్యంలో సంస్థలు కొత్త వారిని తీసుకుంటున్నాయి. ఇటీవల కొత్తహోటళ్ల ప్రారంభం ద్వారా కొవిడ్ సమయంలో తొలగించిన వారి స్థానాలను తిరిగి భర్తీ చేస్తున్నాయి. కొత్త నియామకాల్లో అత్యధికంగా మహిళా ఉద్యోగులను తీసుకుంటున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. ప్రముఖ లెమన్ ట్రీ హోటల్స్ హెచ్‌ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ యేడాది తాము కొత్తగా 2వేల మందిని నియమించనున్నట్లు చెప్పారు. అలాగే 2024 నాటికి మొత్తం ఉద్యోగుల్లో 15శాతం, 2026 సమయానికి 30శాతం మహిళలే ఉండేలా ప్రణాళిక కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. విస్తరణలో భాగంగా 800-900 మంది కొత్త ఉద్యోగులను తీసుకుంటామని లీలా ప్యాలెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at E-29,30,31,Industrial Estate, A.K.Nagar, Nellore-524 004 . Ph: 2348108 Fax: 2348106, Editor :* Damerla Sai Baba,*Responsible for selection of news under the PRB Act,RNI NO: APTEL/2003/10109,Postal Licence no.PLG/RNP/36/12-14.

ఆట



# రింకూసింగ్ విధ్వంసంతో కెకెఆర్‌కు రికార్డ్

**అహ్మదాబాద్:** టి20 మ్యాచ్‌లో ఉండే మజా ఎలా ఉంటుందో కెకెఆర్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రుచిచూపించింది. ఊహకందని మలుపులతో ఎవరి ఊహకందని విధంగా సాగిన మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయం నమోదుచేసింది. అసాధ్యాన్ని సుసాధ్యంచేసి రియల్ హీరోగా నిలిచాడు రింకూసింగ్. ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి ఐపిఎల్ చరిత్రలో కెకెఆర్‌కు మరిచిపోలేని విజయం తెచ్చాడు. 18 ఓవర్లు ముగిసేసరికి కెకెఆర్‌స్కోరు ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులుగా ఉంది. కెకెఆర్



గెలవాలంటే 12 బంతుల్లో 43పరుగులు కావాలి. జోషువా లిటిల్‌వేసిన 19వ ఓవర్‌లో ఒక సిక్స్, ఫోర్‌సాయంతో 12 పరుగులు వచ్చాయి. దీనితో కెకెఆర్‌కు చివరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం అయ్యాయి. యష్‌దయాల్‌వేసిన చివరి ఓవర్ తొలి బంతిని ఉమేష్‌యాదవ్ సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. అక్కడినుంచే రింకూ విధ్వంసం చేసాడు. ఎవర్నెస్ రెండు బంతులు సిక్సర్లుగా మలిచాడు. అయినా కెకెఆర్‌కు గెలుపు కష్టమే. కానీ చివరి మూడు బంతులను కూడా ఐదు సిక్సర్లుగా మలిచి కెకెఆర్‌కు చరిత్రలో గుర్తుండే విజయం అందించాడు. అయితే 17వ ఓవర్‌లో రషీద్ హ్యాట్రిక్‌నమోదుచేసి గుజరాత్‌వైపు మ్యాచ్‌ను టర్న్‌చేసాడు. యశ్‌దయాల్ చివరి ఓవర్‌లో చెత్తబౌలింగ్‌చేసి ఓటమికి కారణం అయ్యాడు. అంతకుముందు ఇంపాక్ట్ ప్లేయర్గ వచ్చిన వెంకటేష్ అయ్యర్ 40 బంతుల్లోనే 83 పరుగులుచేసి కెకెఆర్ విజయానికి బాటలువేసాడు.

## గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కతా
# సూపర్ విక్టరీ
### ఐదు వికెట్ల తేడాతో టైటాన్స్ ఓటమి
### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రింకూసింగ్

**అహ్మదాబాద్:** ఇండియన్‌ప్రీమియర్ లీగ్ 2023లో పెనుసంచలనాలు నమోదవుతున్నాయి.ఎవరూ ఊహించని ఫలితాలు వస్తున్నాయి. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ విజయం సాధించాలంటే చివరి ఓవర్‌లో 29 పరుగులుకావాలి. ఈ క్రమంలో రింకూసింగ్ సంచలన తీరుతో చెలరేగాడు. యశ్‌దయాల్‌వేసిన చివరి ఓవర్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. తొలి బంతికి ఉమేష్‌యాదవ్ సింగిల్ తీసి రింకూ సింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. తర్వాత ఐదు బంతులను వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. అంతేకాకుండా ఓడిపోయే మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయాన్ని అందుకుంది. అప్పటివరకూ విజయంపై ధీమాతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఒక్కసారిగా విస్మయం వేసింది. రింకూసింగ్ 21 బంతుల్లో 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కెకెఆర్‌కు సూపర్ విక్టరీని అందించాడు. 205 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ జట్టుకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది.ఫామ్‌లో ఉన్న గుర్బాజ్ 15, తొలిమ్యాచ్ ఆడుతున్న జగదీశన్ ఆరు పరుగులతో వెంట వెంటనే ఔట్ అయ్యారు. ఈ దవలో ఇంపాక్ట్‌ప్లేయర్ వెంకటేష్ అయ్యర్ 40 బంతుల్లో 83 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు ఐదు సిక్స్‌లతో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ నితీష్‌రాణా 29 బంతుల్లో 45పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతోకలిసి మూడో వికెట్‌కు 100 పరుగులజోడించారు. అక్కడినుంచి కెకెఆర్ వరుస వికెట్లు నష్టపోయింది. రస్సెల్ ఒకే ఒక్కపరుగుతో మరోసారి నిరాశపరిచాడు. 17వ ఓవర్‌వేయడానికి వచ్చిన రషీద్‌ఖాన్ ఐపిఎల్ 2023లో తొలి హ్యాట్రిక్‌నమోదుచేసాడు. వరుసబంతుల్లో రస్సెల్, సునీల్‌నరైన్, శార్దూల్ ఠాకూర్‌లను పరుగులులేకుండానే పెవిలియన్‌కుపంపించాడు. దాంతో కెకెఆర్ ఆశలు ఆవిరయ్యాయి. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్లమోత మోగించి ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కు 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు ఐదు సిక్సర్లతో రెచ్చిపోయి ఆడాడు. మరో బ్యాటర్ సాయిసుదర్శన్ కూడా తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. మరోసారి అర్ధసెంచరీతోమెరిసాడు. 38 బంతుల్లో 53 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెకెఆర్‌బౌలర్ సునీల్‌నరైన్ మూడు వికెట్లతో రాణించాడు. అనారోగ్యంతో ఉన్న హార్ధిక్ పాండ్యాకు గుజరాత్ టైటాన్స్ రెస్ట్ ఇచ్చింది. తాత్కాలిక కెప్టెన్‌గా టాస్‌కు రషీద్‌ఖాన్ వచ్చాడు. ముందుజాగ్రత్తగానే పాండ్యాకు రెస్ట్ ఇచ్చినట్టు తర్వాత మ్యాచ్‌కు హార్ధిక్ తిరిగిజట్టుతోకలుస్తాడని రసీద్‌ఖాన్ స్పష్టంచేసాడు.



స్టేడియంలో బాక్సర్ నిఖత్ తదితరులు



ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న అభిమానులు

# ఇలా ఐతే ఐపిఎల్‌లో ఆడొద్దు!

## వార్నర్‌కు సెహ్వాగ్ వార్నింగ్



**ముంబయి:** ఐపిఎల్‌లో సన్‌రైజర్స్‌ను ఛాంపియన్లుగా నిలిపిన ఆసీస్ టాప్ బ్యాటర్ డేవిడ్ వార్నర్‌ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కి ఇప్పటివరకూ ఒక్క విజయం కూడా సాధించలేకపోయాడు. రెగ్యులర్ సారథి రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానిక ఇగురై ఈసీజన్‌కు దూరం కావడంతో వర్నార్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. బ్యాటింగ్‌లోనూ మునుపటి దూకుడు కనిపించడంలేదనే విమర్శలువచ్చాయి. తాజాగా రాజస్థాన్‌చేతిలోను 57 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి చవిచూసింది. వార్నర్‌రాజస్థాన్‌మీద 55 బంతు ల్లో 65 పరుగులుచేసాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్ ఆటతీరు నాయకత్వంపై టీమిండియా మాజీ వీరేంద్రసెహ్వాగ్ తీవ్ర విమర్శలుచేసాడు. వేగంగాపరుగులు చేయకపోతే మాత్రం ఐపిఎల్‌లో ఆడొద్దని సూచించాడు. డేవిడ్ వార్నర్‌కు చెప్పాల్సిన సమయం ఇదేనని భావిస్తున్నట్లు చెప్పిన సెహ్వాగ్ మరింతగా హెచ్చరిస్తూ ఉత్తమ ఆటతీరు చూపించాలని, 25 బంతుల్లో 50 పరుగులుచేయాలేకానీ మరి నిదానంగా ఆడకూడదన్నాడు. యువబ్యాటర్ యశస్విజైస్వాల్‌ను చూసి నేర్చుకోమని సలహా ఇచ్చాడు. కేవలం పాతికబంతుల్లోనే అర్ధసెంచరీచేసాడు. అలా ఆడలేకపోతే వార్నర్ నువ్వు ఇక్కడికి రావొద్దని,ఐపిఎల్‌లో ఆడొద్దని చెపుతానన్నాడు. డేవిడ్ వార్నర్ 55 బొంతుల్లో 65 పరుగులుచేసేకన్నా 30ల్లోనే ఔట్ అయితే జట్టుకు మేలు కలుగుతుందని అన్నాడు. వెనుక ఉన్న రోవ్‌మన్ పావెల్, ఇషాన్‌పోరెల్‌లు కొంతముందొచ్చి ఆడే ఛాన్స్ ఉంటుందని, అపుడు ఫలితాలు మారే ఛాన్స్‌కూడా ఉంటుందని అన్నాడు. భారీ హిట్టింగ్‌చేయల బ్యాటర్లకు తగినన్ని బంతులు వదిలేస్తే జట్టును గెలిపిస్తారని అన్నారు. అనుభవం ఉండి కూడా డేవిడ్ వార్నర్ నిదానంగా ఆడటాన్ని భారత మాజీ ఆటగాడు రోహన్ గవాస్కర్ కూడా అభ్యంతరం తెలిపాడు. ఆరువేలకుపైగా పరుగులుచేసిన సీనియరేనా ఇలా ఆడుతున్నాడని అనిపించేలా ఉందని తీవ్రస్వరంతో హెచ్చరించాడు.

## ధోనీ పాదాలను తాకిన వాంఖడే ఉద్యోగి!

**ముంబయి:** ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో అరుదైన సంఘటనలు చాలా జరిగాయి. ధోనీని చూడగానే ఆనాడు ప్రముఖ బాలివుడ్ సింగర్ ఆరిజిత్‌సింగ్ ఆతని పాదాలు తాకాడు. ధోనీ ఆతడిని లేపి కౌగలించుకున్నాడు. ఇందుకు సంబంధించిన విడియో,ఫొ టోలు వైరల్



అయ్యాయి. ధోనీ ఆడుతున్నరోజుల్లో కూడా చాలా మంది ఫ్యాన్స్ మైదానంలోకి దూసుకొచ్చిమరీ ధోనీ పాదాలు తాకిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఐపిఎల్ 16వ సీజన్ ఆటగాడిగా ధోనీకి చివరి ఐపిఎల్ అని వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాదినుంచి ఐపిఎల్ ఆడటంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నై ఏజట్టుతో మ్యాచ్ ఆడుతున్నా ఫ్యాన్స్ ధోనీ ఆటచూసేందుకు ఇష్టపడతారు. ఆతడు మైదానంలోకిరావాలని డిమాండ్‌చేస్తారు. తాజాగా వాంఖడేలో కూడా అదేజరిగింది. దోనీ మ్యాచ్‌లో ఉన్నపుడే వాంఖడే స్టేడియంలోకి వచ్చి గ్రౌండ్ సిబ్బంది ఒకరు ఆయన కాళ్లపై పడ్డాడు. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పవద్దని, మళ్లీమళ్లీ స్టేడియంలోకిరావాలని పదేపదే కోరాడు. వియ్‌వాంట్ ధోనీ అంటూ గ్రౌండ్ సిబ్బందికూడా ఫ్యాన్స్‌తోకలిసి నినాదాలుచేసారు. దీనితో ఆతని అభిమానానికి ఫిదా అయిన ధోనీ ఆతడిని ఆలింగనంచేసుకున్నాడు.

## సిఎస్కే జట్టుకు గాయాల షాకులు!

**చెన్నై:** నాలుగుసార్లు ఐపిఎల్ ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసీజన్‌లో గాయాల బెడద వెంటాడుతోంది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా హ్యాంస్ట్రింగ్ ఇంజూరీ తిరగబెట్టడంతోరూ.14 కోట్లతో కొనుగోలుచేసిన ఆటగాడు దీపక్ చాహర్ లీగ్‌లో తర్వాత మ్యాచ్‌ల్లో కొనసాగడం అనుమానంగా మారుతోంది. తాజాగా మరో ఆటగాడు రూ.16.25 కోట్ల ప్లేయర్ బెన్‌స్టోక్స్ బొటనవేలి గాయంకారణంగా వారంరోజులు లీగ్‌కు దూరంగా ఉంటాడని తెలుస్తోంది. సిఎస్కె మేనేజ్‌మెంట్ చాహర్ నాలుగైదు మ్యాచ్‌లకే దూరంగాఉంటాడని చెపుతున్నప్పటికీ ఆతని గాయం తీవ్రత అధికంగా ఉందని సమాచారం. చాహర్ ఇదే గాయం కారణంగా గతసీజన్‌మొత్తానికి దూరమైన నేపథ్యంలో ఈసీజన్‌పరిస్థితి ఏమోనని సిఎస్కె యాజమాన్యం ఆందోళన చెందుతోంది. చాహర్ గురించే తలలుపట్టుకుంటున్న సిఎస్కెకు బెన్‌స్టోక్స్ మరో స్ట్రోక్ ఇచ్చాడు. అంతేకాకుండా కోట్లుపోసి కొనుగోలుచేసి నమరో ఆటగాడు మొయిన్ ఆలీకూడా ఆనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆతడుతదుపరి మ్యాచ్‌లకు దూరమైతే సిఎస్కె విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ టెన్షన్స్‌మధ్య ముంబైతో మ్యాచ్‌లో రహానె రాణించడం ఒక్కటే సిస్కెకు ఊరటనిచ్చింది.

# రూ.1.25 లక్షల కోట్లకు దమానీ టర్నోవర్!

**ముంబై, ఏప్రిల్ 9:** రాధాకిషన్ దమానీ అంటే దేశీయ స్టాక్ మార్కెట్లలో తెలియని వారు ఉండరు. ఎందుకంటే ఆయన దివంగత బిగ్‌బుల్ గురువు. విజయవంతమైన స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్. పైగా ప్రస్తుతం ఆయన స్థాపించిన



డీమార్ట్ సూపర్ మార్కెట్లు దేశంలో విపరీతంగా పాపులర్ అయ్యాయి. వీటిని ఆయన అవెన్యూ సూపర్ మార్కెట్ పేరుతో నిర్వహిస్తున్నారు. తాజాగా ఇండియాకు చెందిన ఫోర్బ్స్ జాబితాలో సంపన్నుడిగా 8వ స్థానంలో నిలిచారు. అతను ఒక గది ఇంటి నుంచి, గ్రాడ్యుయేషన్‌ను సగం లోనే నిలిపేసిన స్థాయి నుంచి రోజు కోట్లు సంపాదించే స్థాయికి ఆయన చేరుకున్నారు. దీనికి కారణం ఆయన సొంత పెట్టుబడి సంస్థ బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా సంపాదిస్తున్న లాభం. ఆయన మొత్తంఆస్తులవిలువ రూ.1.25 లక్షల కోట్లుగా ఉంది. ముంబై విశ్వవిద్యాలయం నుంచి తన బికామ్ చదువు మధ్యలోనే ముగించి, తండ్రికి వ్యాపారంలో సాయం చేయడం ప్రారంభించారు. తండ్రి మరణం తర్వాత స్టాక్‌బ్రోకర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఇన్వెస్టర్‌గా మారారు. ట్రేడింగ్‌లో గొప్ప లాభాలను సంపాదించారు. 1990 చివర్లో మార్కెట్ నుంచి రిటైల్ రంగానికి మారారు. మొదట నవీ ముంబైలోని అప్నా బజార్ ఫ్రాంఛైజీని తీసుకోవడం ద్వారా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలోనే విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు. దమానీ సెంచరీ సిల్క్స్, ఇండియన్ సిమెంట్, విఎస్‌టి ఇండస్ట్రీస్, టివి టుడే నెట్‌వర్క్, బ్లూడార్ట్, సుందరం ఫైనాన్స్ 3ఎం ఇండియా వంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టారు. ఇప్పటికీ ఆయన పోర్ట్‌ఫోలియోను చాలా మంది ఇన్వెస్టర్లు గమనిస్తూ అనుకరిస్తూనే ఉంటారు. తొలి డీమార్ట్ స్టోర్ 15 మే 2002న ముంబైలోని పోవైలో ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమైన ఆయన ప్రయాణం ఇప్పుడు ఈ సూపర్ మార్కెట్స్ దేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లకు విస్తరించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 306 స్టోర్లను డీమార్ట్ కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరం రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని నమోదు చేసిన మొత్తంగా రూ.589 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.


# ఆర్‌బిఐ నిర్ణయంతో కొన్ని స్టాక్స్‌కు లాభాలే

**ముంబై, ఏప్రిల్ 9:** మే 2022 నుంచి ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ద్రవ్య పరపతి విధానంలో రెపోరేటును పెంచుతూనే వచ్చింది. ఈ క్రమంలో వడ్డీరేట్లను 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ విధానాన్ని ఇప్పటివరకు ఆర్‌బిఐ అవలంబిస్తూ వచ్చింది. అయితే కొత్త ఆర్థిక సంవత్సరంలో జరిగిన తొలి సమావేశంలో మాత్రం రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. వడ్డీరేట్లను మరింతగా పెంచితే ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ సరఫరా ఇబ్బందులు ఏర్పడతాయని అవి పరోక్షంగా డిమాండ్, ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన వేళ శక్తికాంతదాస్ కూడా అందుకు అనుగుణంగా చర్యలుతీసుకున్నారు. ఈ క్రమంలో కొందరు స్వల్పంగా రేట్ల పెంపు చేయడం జరగవచ్చని భావించారు. వడ్డీరేట్ల పెంపుపై రిజర్వ్ బ్యాంకు తాజాగా తీసుకున్న బ్రేక్ కొన్ని కంపెనీలకు మాత్రం భారీగా కలిసొచ్చే అంశంగా ఉంది. ద్రవ్యోల్బణం క్రమంగా చల్లబడుతుందని సెంట్రల్ బ్యాంకు గట్టి సంకేతాలను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇది కొన్ని రంగాలకు సానుకూలంగా మారనుంది. ఆర్‌బిఐ రేట్లను పెంచకూడదని తీసుకున్న నిర్ణయం, ప్రధానంగా పెద్ద డెట్ కంపెనీలు, గ్రోత్ స్టాక్స్, స్మాల్ అండ్ మిడ్ క్యాప్ స్పేస్ కంపెనీలు మధ్యస్థ కాలంలో కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్‌ఎస్టేట్ వంటి రంగాలకు కొంత ఉపశమనం లభించనుంది. ఈ కారణంగా మార్కెట్లోని కొన్ని కంపెనీల షేర్లు స్వల్ప కాలంలో తమ ఇన్వెస్టర్లకు దాదాపు 15 శాతం లాభాన్ని అందించనున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, పిఎఫ్‌సి, ఆదిత్య బిర్లా కేపిటల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ కంపెనీల షేర్లు లాభాలను అందిస్తాయని బ్రోకరేజ్ సంస్థలు అభిప్రాయ పడుతున్నాయి.



# రెడ్‌క్రాస్‌లో 1500 మందిపై వేటు!

**ముంబై, ఏప్రిల్ 9:** ఆర్థిక మాంద్యం వస్తుందన్న అంచనాతో చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కొంత మందిని తొలగించాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాల్లో కూడా తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అత్యవసర పరిస్థితుల్లో సాయం చేసే రెడ్‌క్రాస్ సంస్థ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరం నాటికి మొత్తం 1500 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. నిధుల కొరత కారణంగా సంస్థ ఈ చర్య తీసుకున్నట్లు తెలిసింది. గత కొద్ది కాలంగా రెడ్‌క్రాస్ లేఆఫ్స్ నిధులు కొరత ఎదుర్కొంటుంది. అందుకే ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇనిస్టిట్యూట్ తన ఖర్చులో కోట్లను తగ్గించుకోవడానికి వచ్చే యేడాది నాటికి 1500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణ



యం తీసుకోవలసి వచ్చిందని ఒ ప్రకటనలో తెలిపింది. మార్చి 30న జరిగిన బోర్డు సమావేశంలోనే ఈ రిట్రెంచ్‌మెంట్ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు రెడ్‌క్రాస్ వివరించింది. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా 20 ప్రదేశాలలో నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ అన్ని నిర్ణయాల ద్వారా రెడ్‌క్రాస్ తన నిధులను ఆదా చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ మాంద్యం కారణంగా రెడ్‌క్రాస్ వంటి సంస్థలకు ఈ సారి తక్కువ నిధులు అందుతున్నాయి. అందుకే ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటున్నారు. రెడ్‌క్రాస్ సంస్థ యుద్ధం లేదా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మానవతా సహాయం అందించే అంతర్జాతీయ సంస్థగా గుర్తింపు పొందింది.

# వేతనాల్లో కోతకు మెక్ డొనాల్డ్స్ సిద్ధం !

**చికాగో, ఏప్రిల్ 9:** ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ కంపెనీ మెక్ డొనాల్డ్స్ ఇటీవల ఉద్యోగుల తొలగింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందే. అయితే ఇప్పుడు అదనంగా కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల వేతనాలను తగ్గించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. ఉద్యోగాల కోతలతో పాటు, జీతాల తగ్గింపు ద్వారా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవచ్చని కంపెనీ భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే అమెరికాలోని అన్ని కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేసింది. ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తారో కంపెనీ ప్రకటించనప్పటికీ, నివేదికల ప్రకారం ఈ తొలగింపుల సంఖ్య వందల్లో ఉంటుందని తెలుస్తోంది. కార్పొరేట్, ఇతర కార్యాలయాలు అలాగే కంపెనీ యాజమాన్యంలో నిర్వహించబడే రెస్టారెంట్లలో 1,50,000 మంది ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. చికాగో ప్రధాన కార్యాలయంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఫీల్డ్ ఆఫీసులలో, మార్కెటింగ్ సహా అన్ని విభాగాలలో ఉద్యోగుల తొలగింపులు ఉండనున్నట్లు సమాచారం.






## వాణిజ్యం

# టెక్ స్టార్టప్‌లకు తగ్గిన నిధులు

**ముంబై, ఏప్రిల్ 9:** భారత టెక్ స్టార్టప్ కంపెనీలు నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నియంత్రణ మార్పులు, నిధుల లభ్యత తగ్గడం, పెరుగుతున్న వడ్డీరేట్లు, పశ్చిమ దేశాల్లో నెలకొన్న మాంద్యం, సరఫరా ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు భారత వ్యాపారాలలో పెట్టుబడులకు దూరంగా ఉన్నారు. మార్కెట్ పరిశోధనా సంస్థ ట్రాక్షన్ తాజా గణాంకాల ప్రకారం, 2023 మొదటి త్రైమాసికంలో టెక్ విభాగంలో మొత్తం రూ.23 వేల కోట్ల విలువైన నిధులు వచ్చి చేరాయి. ఇది 2022 నాటితో పోలిస్తే 75శాతానికిపైగా క్షీణించాయి. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల మధ్య ఖర్చు నియంత్రణ కలిగిన బలమైన వ్యాపారవ్యూహం,





లాభదాయకతపై దృష్టిసారించిన కంపెనీలకు మాత్రమే నిధులు వచ్చే వీలుందని ప్రముఖ వెంచర్ కేపిటల్ సంస్థ 35 నార్త్ వెంచర్స్ వ్యవస్థాపకుడు మిలన్ శర్మ తెలిపారు. కంపెనీలు వ్యయాన్ని నియంత్రిస్తూ, సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించే విధంగా వినియోగదారు సంతృప్త వాతావరణాన్ని కలిగి ఉండాలని కూడా పేర్కొన్నారు.

# రికార్డుస్థాయికి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**బెంగళూరు, ఏప్రిల్ 9:** మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో రూ.85 వేల కోట్లకుపైగా విలువైన స్మార్ట్ ఫోన్‌లను ఎగుమతి చేసినట్లు పరిశ్రమ గణాంకాలు శనివారం వెల్లడించాయి. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) నివేదిక ప్రకారం, స్థానికంగా తయారీకి లభిస్తున్న ప్రోత్సాహం, ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ల ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులను అధిగమించినట్లు ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే భారత దేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. ప్రధానంగా భారత్ నుంచి మొబైల్ ఫోన్‌లు ఎగుమతి అవుతున్న దేశాల్లో యుఎఇ, ఎస్, నెదర్లాండ్స్, యుకె, ఇటలీ మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో 97శాతానికిపైగా స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే ఉన్నాయి. ఇప్పుడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ యేడాది దేశీయ మొబైల్‌ఫోన్ ఎగుమతులు రూ.లక్ష కోట్లు దాటుతుందని 2023 సంవత్సరం ఒక మైలురాయిగా ఉంటుందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.



# ఆతిథ్య రంగంలో పెరుగుతున్న కొలువులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** గత కొన్ని నెలలుగా వివిధ రంగాల్లో తొలగింపుల కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో దేశీయ ఆతిథ్య రంగం వేలాది మందిని నియమించుకుంటోంది. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోవడం, వ్యాపార కార్యకలాపాలు మెరుగుపడిన నేపథ్యంలో సంస్థలు కొత్త వారిని తీసుకుంటున్నాయి. ఇటీవల కొత్తహోటళ్ల ప్రారంభం ద్వారా కొవిడ్ సమయంలో తొలగించిన వారి స్థానాలను తిరిగి భర్తీ చేస్తున్నాయి. కొత్త నియామకాల్లో అత్యధికంగా మహిళా ఉద్యోగులను తీసుకుంటున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. ప్రముఖ లెమన్ ట్రీ హోటల్స్ హెచ్ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ యేడాది తాము కొత్తగా 2వేల మందిని నియమించనున్నట్లు చెప్పారు. అలాగే 2024 నాటికి మొత్తం ఉద్యోగుల్లో 15శాతం, 2026 సమయానికి 30శాతం మహిళలే ఉండేలా ప్రణాళిక కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. విస్తరణలో భాగంగా 800-900 మంది కొత్త ఉద్యోగులను తీసుకుంటామని లీలా ప్యాలెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 3rd Mile Stone Renigunta Road, Tirupati-517506 Ph No :2238770, Fax:08772238790, RNI NO.64860/96, Editor: *Damerla Sai Baba, * Responsible for Selection of News under the PRB Act, Regd.:No.H/H.T.P/57, Postal Licence/TRP104/2006/2008 Surcharge:Delhi:40 Ps.

సాహితీ సౌరభం
సాహిత్య సంగతులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు fb.com/vaartha
PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 69, పేజీలు : 10+4 వెల : 6.50

రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

సిఆర్‌పిఎఫ్ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో జరపాలి: స్టాలిన్

5లో



2లో

ఆదివారం కర్ణాటకలోని బాండిపూర్, ముదుమలై టెగర్‌రిజర్వులోని ఎలిఫెంట్ క్యాంపును సందర్శించిన ప్రధాని మోడీ. తాజాగా ఆస్కార్ పురస్కారం పొందిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రంలో నటించిన బొమ్మన్, బెల్లి దంపతులు ఈ సందర్భంగా ప్రధాని మోడీని కలుసుకున్న దృశ్యం

## టైగర్ రిజర్వులో ప్రధాని

### ఎలిఫెంట్ క్యాంపులో ప్రధానిని కలసిన 'విస్పరర్స్' విజేతలు

# సంక్షేమం, అభివృద్ధి కీలకం

### ● కేలండర్ మేరకు పథకాల అమలు ● క్షేత్రస్థాయినుంచి పకడ్బందీగా నిర్వహణ ● వివిధ పథకాల కింద లక్షల కోట్లు పంపిణీ: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి తమ ప్రభుత్వానికి కీలకమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ముందుగానే సంక్షేమ క్యాలెండరు ప్రకటించిన నెలల్లోనే వేల్ఫేర్ స్కీములు అమలు చేస్తామన్నారు. గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు వీలు అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథ కాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు మరింత మెరుగ్గాసహకరించాలని కోరారు..రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు.మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డిబిటి,నాన్ డిబిటి) రూ.2,96,148.09 కోట్లు అన్నారు. నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఈ నెలలో జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఇబిసి నేస్తం,మేనెలలో వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడుత), వైఎస్సా ఆర్ కల్యాణమస్తు, షాదీతోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా, జూన్‌లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజనదారులకు లబ్ది అందజేస్తారు. జూలైలో జగనన్న విదేశీ విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్ఎంఇ ప్రోత్సహకాలు, జగనన్న తోడు (మొదటి ≫2

# ఇళ్ల నిర్మాణంలో అన్నీ లోపాలే

### అవకతవకలపై విచారణ జరపండి

### పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రంతో చర్చిస్తా

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణంలో పొరపాట్లు జరుగుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు.గత రెండురోజులుగా సోము వీర్రాజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు.భారతీయ జనతాపార్టీ కీలక నేతలను కలుసుకుని రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపైన.జగన్ ప్రభుత్వ విధానాలపైన వివరిస్తున్నారు.నిన్న ఆయన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంట్లో ఆయనను కలుసుకున్నారు.పార్టీలో కొత్తగా చేరిన మాజీ సిఎం నల్లారి కిరణ "కుమార్‌రెడ్డితో మంతనాలు జరిపారు. ఆదివారం ఆయన కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్‌ను కలుసుకున్నారు.రాష్ట్రంలో సిఎం జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.రాష్ట్రం కేంద్రం పథకాలను తన పథకాలుగా స్టిక్కర్‌లు వేసి మరి ప్రచారం చేసుకుంటుందన్నారు.

అర్బన్ ప్రాంతాల్లో గృహానిర్మాణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు.ఇళ్ల నిర్మాణ చాలా నత్తనడకన సాగుతుందన్నారు.పట్టణ ప్రాంతాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 32లక్షల ఇళ్లు కేటాయిస్తే, కేవలం 32వేల ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారన్నారు. మిగిలిన ఇళ్లు ఎందుకు కట్టడం లేదు. సంబంధిత నిధులు ఏమైయ్యాయి అనే విషయంలో ఎపి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణంలో తప్పులు జరుగుతున్నాయన్నారు.ఇళ్ల నిర్మాణ పథకాన్ని పిఎం ఆవాస్ యోజన పథకంగా ప్రచారం చేయడం లేద న్నారు. కేంద్రం వెంటనే ఈ ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని ఆదేశించారు. కేంద్రం నుంచి పంచాయితీలకు నేరుగా వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం మరో ఖాతాకు మళ్లీస్తుందన్నారు.దీంతో పంచాయతీలకు తగిన నిధులు లేక అభివృద్ధి పనులు ≫2

# రాజ్యాధికారం లక్ష్యంగా బిసిల ఉద్యమం

### బిసి ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని

**చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీలకు అతీతంగా బిసీలందరూ ఐక్యమై ఉద్యమించాలని జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని, జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగంలు పిలుపునిచ్చారు. చిత్తూరు అంబేద్కర్‌భవన్‌లో ఆదివారం బిసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సంచాల కులాల సంఘ అధ్యక్షుడు పూసల రవి అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటికీ కొన్ని కులాలు మాత్రమే తెలుగు రాష్ట్రాలను పాలిస్తున్నాయన్నారు. ఈ కులాలు మిగిలిన కులాలను రాజకీయంగా వాడుకొని వదలివేస్తున్నారన్నారు. 'బిసీ కులాలు రాజకీయ బానిసలు కాము... ఈ రాష్ట్రాన్ని పాలిస్తాం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ఈ నెల 11వ తేదీన విజయవాడలో ప్రారంభిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో అన్ని సీట్లకు పోటీ చేయడానికి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయన్నారు.

జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం మాట్లాడుతూ బిసీల హక్కులు, అధికారం సాధించడానికి బిసీలందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా బిసీలందరు ఐక్యమై రాజ్యాధికార సాధన దిశగా ఉద్యమించాలన్నారు. దేశ వ్యాప్తంగా బిసీ జనాభా లెక్కలను తీయాలని కేంద్ర ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిసీ జనాభా ప్రకారం శాసనసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఒకొక్క బిసీ కార్పొరేషన్‌కు 2000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ప్రాతినిధ్యం లేని ≫2

నగల చరిత్రలో, దేశంలోనే తొలిసారి
గృహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్ & జ్యోతిష్యం తరపున
రాశి రత్నాలు మరియు బంగారు తాపడం చేయబడిన అడ్జస్టబుల్ నవరత్న ఉంగరంపై కేవలం 3 రోజుల కోసం 90% మినహాయింపు ఆఫరు



పంచధాతువుల బంగారు తాపడపు ఉంగరంలో సహజ రత్నములైన పగడము ముత్యము పచ్చ పుష్యరాగము నీలము గోమేధికము మాణిక్యము వైఢూర్యము అమెరికన్ డైమండ్‌లు పొదగబడి ఉన్నవి

మహా బంపర్ డిస్కౌంట్ మీదట పంచధాతువుల బంగారపు తాపడం గల అడ్జస్టబుల్ నవరత్న ఉంగరపు ధర కేవలం 1490/-లుగా నిర్ణయించబడినది. గురుకుల ఆశ్రమ ధామం తరపున మీ పేరు మరియు ప్రదేశం ఆధారంగా నవరత్న ఉంగరపు సిద్ధి మరియు పూజలు పై ఎటువంటి రుసుము ఉండదు.

సమాజంలో ప్రతిష్ఠ | ధనంలో కొరత లేకపోవడం | ఇంటిలో సుఖం | వాస్తు దోష నివారణ
విదేశీ యానం | గృహ శాంతి | నిరంతర ప్రగతి | సఫలీకృత వృత్తి | ఉద్యోగంలో అభివృద్ధి | మానసిక శాంతి
వ్యాపారంలో వృద్ధి | వివాహ యోగం | సంతాన సుఖం | ధన సమృద్ధి | ఆరోగ్య రక్షణ | ఒత్తిడి నివారణ

ఉంగరాన్ని వేలికి ధరించిన మొదటి రోజు నుండే ప్రతీ సమస్యకు సమాధానం మరియు అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. మహిళలు పురుషులు చిన్న పెద్దలు ఎవరైనా ధరించవచ్చును అందరికీ లాభాలు చేకూరుతాయి. నవరత్న ఉంగర ధారణలో ఎవరేని విద్వాంసుణ్ణి లేదా పండితుడిని అడగాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఇందులో అన్ని నవగ్రహ నివారణలు కూడి ఉంటాయి. దీనిని ధరించడం అత్యంత శుభకరం మరియు లాభదాయకమని భావించబడుతోంది.

పంచధాతువులతో కూడిన బంగారు తాపడపు నవరత్న ఉంగరాన్ని విశ్వాసంతో ధరించడంతోనే అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. అయినప్పటికీ ఎవరేని వ్యక్తికి ప్రయోజనాలు తక్కువనిపించినట్లయితే జీవితకాలంలో ఎప్పుడైనా 70% సొమ్ము ఖచ్చితంగా వాపసు లభిస్తుంది.

నవరత్న ఉంగరాన్ని ఆర్డరు చేసేందుకు - దయచేసి వాట్సాప్‌నే ఉపయోగించగలరు.
లేదా SMS-Msg- ద్వారా చేయగలరు ఎందుకనగా మీ పేరు చిరునామా మరియు పిన్ కోడ్ మాకు సరిగ్గా చేరవలసి ఉంటుంది, మరియు మీ పేరిట "సిద్ధి మరియు పూజ" సరిగ్గా జరుపగలము మరియు ఉంగరం మీ చిరునామాపై సక్రమంగా చేరగలదు.

వాట్సాప్ చేయండి 9828310000, 9358033102 ఫోన్ 9166021237, 9672708648


హోం డెలివరీ ఉచితం
రాశి రత్నాల్లో దేశపు నెంబర్-1 సంస్థానం
గృహ నక్షత్ర డైమండ్ జ్యూయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)
11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్
ఆర్డరు చేయండి:- సమయం ఉ.8 నుండి సా.8 గం.ల వరకు
గమనిక:- మీ వద్దకు ఉంగరం చేరినపుడే మీరు 1490/-లు చెల్లించాల్సి ఉంటుంది.

# 14 నుంచి 'వలంటీర్లకు వందనం'

### గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లుకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం

### రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నగదు, పురస్కారం, ప్రశంసాపత్రం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్లనుసత్కరించి, నగదు పురస్కారాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి ఏటా మాదిరిగా వలంటీర్లుకు వందనం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతరంశాల్లో అవినీతి తావులేకుండా పారదర్శకంగా పనిచేసిన వాలంటీర్లుకు ప్రభుత్వం సత్కరిస్తుంది.వారికి రూ.10వేల నుంచి 30వేల వరకు నగదు పురస్కారంతో పాటుగా సేవామిత్ర,సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ఇస్తుంది.ఈ అవార్డు వాలంటీరు పనితీరును అనుసరించి కేటగిరి వారిగా అందజేస్తారు.ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులకు క్షేత్ర (సచివాలయ)స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ప్రభుత్వం అందిస్తోంది.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించనున్నది, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వాలంటీర్లు వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 2.33లక్షల మందిని ఎంపిక చేసింది. వీరిలో 875 మందికి సేవావజ్ర, రూ.30వేల చొప్పున నగదు పురస్కారం అందిస్తారు.వారికి మెడల్‌తో పాటు బ్యాడ్జి, శాలువా,ప్రశంసాపత్రం అందజేసారు.నియోజకవర్గానికి అయిదుగురు చొప్పున వీరిని ఎంపిక చేస్తారు. 4,220 మందిని సేవారత్నకు ఎంపిక చేసారు.వీరికి 20వేలు నగదు పురస్కారం అందజేస్తారు.దాంతో పాటుగా మెడల్, బ్యాడ్జి, శాలువా, ప్రశంసా పత్రాన్నిఅందజేస్తారు.ఈ అవార్డుకు మండలం/మున్సిపాలిటీ పరిధిలో 10 చొప్పున వాలంటీర్లును ఎంపిక చేస్తారు. మరో 2,28,624 మందికి సేవామిత్ర అవార్డులు ఇస్తారు.వీరికి ఒక్కొక్కరికి రూ.10వేలు నగదును అందజేస్తారు.ప్రశంసా పత్రాన్ని ఇస్తారు.వాస్తవానికి ఈ ఏడాది ఉగాదికే ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా ఈ నెలలో నిర్వహిస్తుంది.వలంటీర్లు వందనం కార్యక్రమం ఈ నెల14 నుంచి మే నెల14 వరకు సాగుతుంది.ఈ నెలరోజుల్లో ఎక్కడికక్కడ సచివాలయాల ఆధారంగా వలంటీర్లుకు ఎంఎల్‌ఎలు అవార్డులను అందజేస్తారు.



# పెరుగుతున్న కరోనా కేసులు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్ బీబీ1.16 (అర్క్టురస్) కోవిడ్ కేసులు నమోదవుతున్నట్లు వైద్య, ఆరోగ్య సంస్థ జారీచేసిన జాబితాలో ఈ వేరియంట్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. వైద్య ఆరోగ్య శాఖ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఈ నెల 6వ తేది ఉదయం నుంచి 7వ తేది ఉదయం వరకు 44 కేసులను, 7వ తేది ఉదయం నుంచి 8వ తేది ఉదయం వరకు 14 కొత్తగా కరోనా కేసులను గుర్తించారు.ఈ లెక్కలను అనుసరించి అంతకు ముందు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 144 యాక్టివ్ కేసులున్నాయి.10మంది వరకు బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ≫2

## 'ముఖ గుర్తింపు'తో దళారులకు చెక్



### వసతి కల్పనలో పెరిగిన టిటిడి ఆదాయం

### మరింత పారదర్శకతతో ఆక్యుపెన్సీ శాతం రెట్టింపు

పద్మనాభమ్ / తిరుమల

"ఏడుకొండలవాడ వేంకటేశ్వర...వడ్డీకాసుల వాడా గోవిందా..గోవింద"అంటూ తిరుమలకు చేరుకొంటున్న సామాన్యభక్తులకు మరింతమందికి సులభంగా వసతి కల్పించేందుకు వీలుగా టిటిడి నూతనంగా ప్రవేశపెట్టిన "ముఖ గుర్తింపు సాంకేతికతతో (ఫేస్‌రికగ్నేషన్ సిస్టమ్)"టిటిడి ఆదాయం పెరిగింది.మార్చి 1వతేదీ నుండి ప్రయోగాత్మకంగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో అవకతవకలు, మధ్యవర్తులు, దళారులను కట్టడిచేసి సామాన్యభక్తులకు గదులు అందుబాటులో ఉంచే విధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ చక్కగా ఉపయోగపడుతోంది.వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్,భాస్కర్ పర్యవేక్షణతో మెరుగైన ఫలితాలు అందుతున్నాయి. తిరుమలకొండకు చేరుకున్న భక్తులు గదులు పొందే సమయంలో వారి ఫోటోను పొందుపరచుకుని, తిరిగి గదిని ఖాళీ చేసే సమయంలో ఆ ఫోటోను ≫2